
తెలంగాణ

తెలుగు జాతీయ దినపత్రిక

# తెలుగు-వెలుగు

ప్రతిక్షణం ప్రజల పక్షం








సంపుటి :03, సంచిక :13 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, మంగళవారం జులై 08, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur


## భారత్, పాక్‌ను ఒకే త్రాసులో తూకం వేయలేం

• ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ



**జమ్ము,జులై 07(తెలుగు వెలుగు):** జమ్ము కశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మరోసారి తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు పొరుగుదేశం పాకిస్థాన్ పై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.బ్రెజిల్‌లో జరిగిన బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశంలో ప్రధాని మోదీ పాల్గొని ప్రసంగించారు. పాక్ ఉగ్రవాద మిగతావి 2లో

## ట్రంప్ హెచ్చరిక..

- బ్రిక్స్ దేశాలపై 10శాతం అదనపు సుంకం



**వాషింగ్టన్,జులై 07(తెలుగు వెలుగు):** భారత్, చైనా, రష్యా, బ్రెజిల్ ఇతర దేశాలతో కూడిన బ్రిక్స్ వేదికపై అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ విరుచుకుపడ్డారు. బ్రిక్స్ అమెరికా వ్యతిరేకతను ప్రదర్శించింది. దీనిని పరిగణనలోకి తీసుకుంటున్నాం, ఇక బ్రిక్స్ అనుకూల దేశాలన్నింటిపైనా 10 శాతం అదనపు సుంకాలు విధిస్తామని మిగతావి 2లో





## ప్రతి ఒక్కరూ రెండు మొక్కలు నాటాలి

●వనం పెంచితేనే మనం క్షేమంగా ఉంటాం ●వనమహోత్సవ కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,జులై 07(తెలుగు వెలుగు):** ప్రతి ఒక్కరూ విధిగా రెండు మొక్కలు నాటాలని, తల్లిలా వాటిని కాపాడడం వల్ల రాష్ట్రం పచ్చదనం సంతరించుకుంటుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. వనం పెంచితేనే మనం క్షేమంగా ఉండగలుగుతామని చెప్పారు. రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం బొటానికల్ గార్డెన్స్‌లో రుద్రాక్ష మొక్కనాటి వనమహోత్సవం కార్యక్రమాన్ని సిఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ రెండు మొక్కల చొప్పున నాటి వాటిని సంరక్షించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ప్రధానంగా తల్లులు మొక్కలు నాటితే తమ పిల్లలను చూసుకున్నట్లే జాగ్రత్తగా చూసుకుంటారని చెప్పారు. పిల్లలు కూడా తమ తల్లుల పేరుమీద మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దే కార్యక్రమం చేపట్టామని తెలిపారు. వెనుకబడిన తరగతులకు మహిళలను ఆర్థికంగా ఎదగడమే తమ లక్ష్యమన్నారు. మహిళలు ఆర్థికంగా రాణిస్తేనే వారికి ఇంటితోపాటు రాష్ట్రంలో, దేశంలో ప్రాధాన్యత ఉంటుందని వెల్లడించారు. వారు ఆత్మ గౌరవంతో రాణిస్తే రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఈ క్రమంలో రాష్ట్రంలో ప్రతి తల్లి తమ ఇంట్లో రెండు మొక్కలు పెంచాలని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. వనం పెంచితేనే మనం క్షేమంగా ఉంటామన్నారు. తల్లులు మొక్కలు నాటితే పిల్లలను చూసుకున్నట్లే జాగ్రత్తగా సంరక్షిస్తారని చెప్పారు. పిల్లలు కూడా తమ తల్లుల పేరు మీదుగా మొక్కలు నాటి రక్షించాలని పేర్కొన్నారు. మహిళా సంఘాలతో బస్సులు కొనుగోలు చేయించి.. మిగతావి 2లో



## ఉమ్మడి జిల్లాలకు పార్టీ ఇన్‌చార్జీల నియామకం

పేర్లను ప్రకటించిన పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్

**హైదరాబాద్,జులై 07(తెలుగు వెలుగు):** సంస్థాగత నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేసేందుకు ఉమ్మడి జిల్లాల వారీగా ఇంఛార్జ్‌లను టీ–పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ నియమించారు. సోమవారం జిల్లా ఇంఛార్జ్‌లతో జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో ఏఐసీసీ ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్, టీ–పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, 10 ఉమ్మడి జిల్లాల ఇంఛార్జ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విధి విధానాలను మీనాక్షి వెల్లడించారు. త్వరలో మిగతావి 2లో

## ఢిల్లీ పర్యటనలో బిజీగా సిఎం రేవంత్

●కేంద్రమంత్రి మన్సూఖ్‌తో భేటీ

●క్రీడా యూనివర్సిటీ తదితర అంశాలపై చర్చ



**న్యూఢిల్లీ,జులై 07(తెలుగు వెలుగు):** ఢిల్లీ పర్యటనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిజీబిజీగా ఉన్నారు. కేంద్ర క్రీడలు, కార్మికశాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయతో ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు అభివృద్ధి అంశాలపై చర్చించారు. తెలంగాణలో క్రీడా యూనివర్సిటీ–, ఖేలో ఇండియాపై చర్చించి నట్లు– సమాచారం. తెలంగాణ వేదికగా అనేక క్రీడలు నిర్వహించాలని కేంద్ర క్రీడా శాఖ మం త్రికి వినతి చేశారు. రాష్ట్రంలో క్రీడలకు ఏ విధంగా ప్రాచుర్యం కల్పిస్తున్నామనే విషయాన్ని తెలిపారు. క్రీడలు సంబంధించి అనేక స్టేడియ ంలతో పాటు వివిధ రకాల ఏర్పాట్లు– చేస్తున్న ట్లు– కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. గతంలో కూడా పలు అంశాలపై కేంద్రమంత్రికి ముఖ్య మంత్రి పలు వినతి పత్రాలను అందజేశారు. జాతీయ, అంతర్జాతీయ క్రీడల నిర్వహణకు తెలంగాణలో మౌలికంగా వసతులు ఉన్నాయని.. అలాగే మిగతావి 2లో

## కెసిఆర్... తెలంగాణ జాగీరా..?

☛ఎందుకీ అహంకారం అంటే బండి ప్రశ్న

☛మీడియాపై దాడి చేస్తే సహించమని హెచ్చరిక



**జగిత్యాల,జులై 07(తెలుగు వెలుగు):** తెలంగాణ కేసీఆర్ జాగీరా అంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. కేసీఆర్ కొడుకు కెటిఆర్‌కు అహంకారం తగ్గలేదన్నారు. అధికారం పోయినా నిజాలు గుర్తించకుండా ఇంకా అహంకారం ప్రదర్శిస్తే కుదరదని అన్నారు. వాడు వీడు అని తిడితే కేసీఆర్ కుటు ంబం కార్లను కూడా తిరగనివ్వమన్నారు. రాధాకృష్ణ రాసింది ముమ్మాటికీ వాస్తవమని బండి సంజయ్ స్పష్టం చేశారు. ఆంధ్రజ్యోతి సంస్థలపై బీఆర్ఎస్ శ్రేణులు దాడులు చేసే అవకాశం ఉన్నట్లు వచ్చిన వార్తలపై కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పందించారు. సోమ వారం మీడియాతో మాట్లాడుతూ.. ఆంధ్రజ్యోతి రాసిన కథనం వాస్తవమని.. అన్నారు. తెలంగాణకు ముందు తెలంగాణ తరువాత కేసీఆర్ కుటుంబ ఆస్తులు ఎంత అని ప్రశ్నించారు. కేసీఆర్ కుటుంబానికి వేలకోట్ల ఆస్తులు ఎక్కడి నుంచి వచ్చాయన్నారు. మిగతావి 2లో

## అబద్దాలతో సిఎం కాలక్షేపం

☛ఆరు గ్యారెంటీలను మరచిన ప్రభుత్వం

☛ఇటువంటి సిఎంను గతంలో ఎప్పుడూ చూడలే

☛బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్





**హైదరాబాద్,జులై 07(తెలుగు వెలుగు):** సీఎం రేవంత్ రెడ్డి అన్నీ అబద్ధాలే మాట్లాడుతున్నారని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మరోమారు విమర్శించారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పారని.. అవి చేయ లేదని చెప్పారు. సోమవారం తెలంగాణ భవన్‌లో ఉమ్మడి మెదక్ జిల్లాలకు చెందిన పలు పార్టీల నేతలు.. బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డికి కోతలు సరిపోవని.. కర్రు కాల్చి వాతలు పెట్టాలన్నారు. ఆ విధంగా మీరందరూ ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు.గతంలో మిగతావి 2లో

## పేదల సంక్షేమం లక్ష్యంగా పథకాలు

- పదేళ్లలో పేదలను విస్మరించిన కెసిఆర్
- సొంత ప్రయోజనాలు కాపాడుకున్న నేత
- జుక్కల్ పర్యటనలో మంత్రి కోమటిరెడ్డి



**నిజామాబాద్,జులై 07(తెలుగు వెలుగు):** తెలంగాణ లో అమలు చేస్తున్న పథకాలు దేశానికే ఆదర్శమని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. మిగతావి 2లో

## భారత్, పాక్‌ను ఒకే త్రాసులో తూకం వేయలేం

(మొదటి పేజీ తరువాయి)

మద్దతుదారని, భారత్ ఉగ్రవాద బాధిత దేశమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ రెండింటినీ ఒకే త్రాసులో తూకం వేయలేమన్నారు. 'పాకిస్థాన్ ఉగ్రవాదులకు మద్దతుగా నిలుస్తోంది. భారత్ మాత్రం ఉగ్రవాద బాధితురాలిగా ఉంది. ఈ రెండింటినీ ఒకే త్రాసులో తూకం వేయలేం' అని ప్రధాని పేర్కొన్నారు. ఉగ్రవాదులకు మౌనంగా మద్దతు ఇవ్వడం కూడా ఆమోదయోగ్యం కాదని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా పహల్గాం ఉగ్రదాడిని ఖండించడంలో భారతదేశానికి మద్దతుగా నిలిచిన దేశాలకు ప్రధాని కృతజ్ఞతలు తెలిపారు. **పహల్గాం ఉగ్రదాడిని ఖండించిన బ్రిక్స్..** బ్రెజిల్‌లోని రియో డీ జెనీరలో బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు జరుగుతోంది. ఈ సదస్సుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హాజరయ్యారు. ఈ సందర్భంగా పహల్గాం ఉగ్రదాడిని బ్రిక్స్ దేశాలు తీవ్రంగా ఖండించాయి. ఉగ్రదాడులు ఎక్కడ జరిగినా ముక్త కంఠంతో ఖండిస్తున్నామని, టెర్రరిజం ఏ రూపంలో ఉన్న వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేశాయి. ఐక్యరాజ్య సమితి గుర్తించిన ఉగ్రవాదులు, ఉగ్ర సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాయి. ఈ మేరకు 'రియో డీ జెనీరో డిక్లరేషన్'ను సభ్యదేశాలు విడుదల చేశాయి.'ఏప్రిల్ 22న జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తున్నారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా వ్యతిరేకిస్తున్నాం. క్రాస్ బార్డర్ టెర్రరిజంతోపాటు ఉగ్రమూకలకు నిధులు అందిస్తూ, ఆశ్రయం కల్పించడాన్ని ఖండిస్తున్నారు. ఉగ్రవాదంపై పోరాటంలో కలిసికట్టుగా ముందుకు వెళ్తాం. ఐక్యరాజ్య సమితి గుర్తించిన ఉగ్రవాదులు, ఉగ్ర సంస్థల పట్ల కఠినంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం' అని అందులో పేర్కొన్నాయి. అయితే ఈ తీర్మానంలో ఎక్కడా పాకిస్థాన్ పేరు ప్రస్థావించలేదు.

## ట్రంప్ హెచ్చరిక..

(మొదటి పేజీ తరువాయి)

ట్రంప్ హెచ్చరించారు. అమెరికా వ్యతిరేకతను ప్రదర్శించే ఏ దేశంతో కలిసి తిరిగే ఏ దేశం అయినా అమెరికా వ్యతిరేక దేశంగానే భావించి తాము తగు కఠిన చర్యలు తీసుకుంటామని ట్రంప్ హెచ్చరించారు. తమ ట్రూత్ సోషల్ మీడియా ద్వారా ట్రంప్ స్పందించారు.బ్రిక్స్ సంయుక్త తీర్మానం వెలువడిన తక్షణమే ట్రంప్ తీవ్రస్థాయి స్పందన వెలుగులోకి వచ్చింది. బ్రిక్స్‌లో భారతదేశం కూడా ఉండటం, బ్రెజిల్‌లో జరిగిన సదస్సులో ప్రధాని మోడీ ఆలోచనలకు అనుగుణంగానే సంయుక్త తీర్మానం వెలువడటం, అమెరికా సుంకాల జోరును ఇందులో తప్పుపట్టడం జరిగింది. ఈ దశలో అదనపు పది శాతం టారీఫ్‌ల జాబితాలో భారతదేశం కూడా ఉంటుందా? త్వరలో కుదిరే భారత్ అమెరికా వాణిజ్య ఒప్పందం భవిత ఏమిటనేది ఇప్పుడు కీలకం అయింది.

## ఉమ్మడి జిల్లాలకు పార్టీ ఇన్‌చార్జీల నియామకం

(మొదటి పేజీ తరువాయి)

గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు కమిటీల నిర్మాణం ఉంటుందని చెప్పారు. వెంటనే రంగంలోకి దిగాలని ఏఐసీసీ ఇంఛార్జ్ ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికే పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులను టీ–పీసీసీ చీఫ్ నియమించిన విషయం తెలిసిందే. ఇప్పుడు తాజాగా ఉమ్మడి జిల్లా ఇంఛార్జ్‌లను టీ–పీసీసీ చీఫ్ ప్రకటించారు. ఉమ్మడి జిల్లాల ఇంఛార్జ్‌లుగా వంశీచంద్ రెడ్డి – ఖమ్మం, సంపత్ కుమార్ – నల్లగొండ, అడ్లూరి లక్ష్మణ్ – వరంగల్,పొన్నం ప్రభాకర్ – మెదక్, జగ్గారెడ్డి – హైదరాబాద్, కుసుమ కుమార్ – మహబూబ్‌నగర్, అనీల్ యాదవ్ – ఆదిలాబాద్, అద్దంకి దయాకర్ – కరీంనగర్, అజ్మతుల్లా హుస్సేన్ – నిజామాబాద్‌కు నియమితులయ్యారు.

## నాకు కేటాయించిన శాఖలన్నీ ఆగమైనవే

- గత పదేళ్లలో అవినీతితో దోచుకున్నారు
- మంత్రి వాకిటి శ్రీహరి అసక్తికర వ్యాఖ్యలు

**కరీంనగర్,7(తెలుగు వెలుగు):** తనకు కేటాయించిన శాఖలపై మంత్రి వాకిటి శ్రీహరి ఆశ్చర్యర వ్యాఖ్యలు చేశారు. గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఆగమైన శాఖలను తనకు ఇచ్చారని అన్నారు. ఐదు శాఖలూ ఆగమాగంగానే ఉన్నాయన్నారు. సోమవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ.. 'ఇది అదృష్టమో.. దురదృష్టమో తెలియదు. పశుసంవర్ధక శాఖ గందరగోళంగా ఉంది. యువజన సర్వీసులు ఇస్తే నేనేం చేసుకోవాలి? గొర్రెలు, బర్రెలు ఇస్తే ఏం చేసుకోవాలి?అని అన్నారు. ఈ శాఖల్లో ఎంతగా అవినీతి జరిగిందో ప్రజలకు తెలియంది కాదు. ఇప్పుడీ శాఖలను సంస్కరించాలా లేక..అభివృద్ధి చేయాలా అన్నది కూడా సమస్యగానే ఉందన్నారు. అయితే ఇవి సంస్కరించుకుంటూనే ముందుకు వెళ్లాల్సిఉందన్నారు. ఆయన ఈ వ్యాఖ్యలుచేస్తున్నప్పుడు మంత్రి పొన్నం కూడా వేదికపైనే ఉన్నారు. అంతకు ముందు కరీంనగర్‌లో క్రీడా పాఠశాలలో ఏర్పాటు– చేసిన సభలో మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ.. క్రీడా పాఠశాలల అంతర్గత పోటీలు నిర్వహిస్తామని వెల్లడించారు. కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో సింథటిక్ ట్రాక్ ఏర్పాటు చేస్తామన్నారు. కబడ్డీ, హ్యాండ్ బాల్ కోర్టుల ఏర్పాటు–కు చర్యలు తీసుకుంటామని చెప్పారు. హకీంపేట్, కరీంనగర్, ఆదిలాబాద్‌లో క్రీడా పాఠశాలలు ఏర్పాటు– చేస్తామన్నారు. కరీంనగర్ క్రీడా పాఠశాలను ఇంటర్ వరకు అప్‌గ్రేడ్ చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో మంత్రి పొన్నం తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ రెండు మొక్కలు నాటాలి

(మొదటి పేజీ తరువాయి)

ఆర్టీసీలో అద్దెకు తీసుకున్నాం. స్వయం సహాయక సంఘాల్లో కోటి మందిని చేర్చాలని లక్ష్యం పెట్టుకున్నాం. ఒకప్పుడు సోలార్ పవర్ ప్రాజెక్టులు అంబానీ, అదానీ వంటి వారే ఏర్పాటు చేసేవారు. రాష్ట్రంలో మహిళలు ఈ ప్రాజెక్టులు ఏర్పాటు చేసే అవకాశం కల్పిస్తున్నాం. భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం మహిళలను చిన్నచూపు చూసింది. ఐదేళ్ల పాటు రాష్ట్ర మంత్రివర్గంలో ఒక్క మహిళకు కూడా చోటు– ఇవ్వలేదు. రాజీవ్‌గాంధీ తెచ్చిన మహిళా రిజర్వేషన్ల బిల్లు వల్లే మహిళలు అవకాశాలు అందిపుచ్చుకుంటున్నారని అన్నారు. భవిష్యత్తులో వారికి ఎమ్మెల్యే టికెట్లు ఇచ్చి గెలిపించే బాధ్యత కూడా తీసుకుంటామని రేవంత్‌రెడ్డి తెలిపారు. జీవ వైవిధ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని మంత్రి కొండా సురేఖ అన్నారు. మొక్కలు నాటి వాటిని రక్షిస్తేనే మానవాళికి మనుగడ ఉంటుందని చెప్పారు. దీంతో తర్వాత తరాలకు కూడా ఉపయోగం ఉంటు–దని తెలిపారు. వన మహోత్సవాన్ని ఒక ఉద్యమంలా ముందుకు తీసుకెళ్లాలని కోరారు. కార్యక్రమంలో మంత్రి కొండ సురేఖ, స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, నాగర్ కర్నూల్‌ఎంపీ మల్లు రవి తదితరులు పాల్గొని మొక్కలు నాటారు. యూనివర్సిటీలోని అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని ఇతర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున మహిళలను తరలించారు.

## కెసిఆర్... తెలంగాణ జాగీరా..?

(మొదటి పేజీ తరువాయి)

కేసీఆర్ కుటుంబం తెలంగాణ ఉద్యమంలో ఎన్ని లాఠీ దెబ్బలు తిన్నదంటూ కేంద్రమంత్రి ప్రశ్నల వర్షం కురిపించారు. నా కుమారుడు కాస్ట్లీ బట్టలు వేసుకుంటే కేటీ–ఆర్ ఓర్వలేక పోయారు. నా కుమారుడు స్థాయి కంటే కేటీఆర్‌ది తక్కువ స్థాయి. కేసీఆర్ ఉద్యమం చేయకపోయినా ఆంధ్రజ్యోతి రాసింది. కేసీఆర్ తాగి ఫామ్‌హౌస్‌లో పడుకుంటే ఉద్యమాన్ని మీడియా నడిపింది. అప్పుడు ఆంధ్రజ్యోతి మంచిది అయింది. ఇప్పుడు చెడ్డది అయిందా. తెలంగాణ రావాలని కేసీఆర్‌కు మద్దతు తెలిపిన ఏబీఎన్ మీద దాడి చేసి చూడు నీ బీఆర్ఎస్ భవన్‌ను ఏం చేస్తామో తెలుస్తుంది' అంటూ మాస్ వార్నింగ్ ఇచ్చారు. దాడి చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. బీఆర్ఎస్‌కు ఛానల్ ఉందని.. ఆ ఛానల్‌కు చుక్కలు చూపిస్తామంటూ వార్నింగ్ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేతగాని స్థాయిలో ఉందని కేంద్రమంత్రి బండి విరుచుకుపడ్డారు. కాంగ్రెస్‌కు కేసీఆర్ కుటుంబం మీద ఎందుకు అంత ప్రేమ ఉందని నిలదీశారు. కేసీఆర్ కుటుంబాన్ని ఎందుకు అరెస్టు చేయడం లేదని కేంద్రమంత్రి బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు ఈ వ్యవహారంపై బీజేపీ నూతన అధ్యక్షులు రామచందర్ రావు కూడా స్పందించారు. బీఆర్ఎస్ నేతలు బరితెగించి వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. మీడియా సంస్థలపై దాడి చేశారో ఖబడ్దార్.. టీ– న్యూస్ అంతు చూస్తామంటూ హెచ్చరించారు.

## అబద్ధాలతో సిఎం కాలక్షేపం

(మొదటి పేజీ తరువాయి)

చాలా మంది ముఖ్యమంత్రులను చూశామని.. కానీ ఇలాంటి ముఖ్యమంత్రిని తాను చూడలేదంటూ రేవంత్ రెడ్డిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డిది నోరా లేకుంటే మోరీనా అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల ముందు పీసీసీ అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. రుణ మాఫీ లేదు.. రైతు బంధు లేదంటూ రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డికి పాలన చేతకావడం లేదని ఎద్దేవా చేశారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో 100 సీట్లు– గెలుస్తామని సీఎం రేవంత్ రెడ్డి అంటు–న్నారని.. అందుకే వందనా నీ బొందనా అని తాను స్పందించానని కేటీ–ఆర్ చెప్పారు. ఇది కోతల ప్రభుత్వమంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని అభివర్ణించారు. తెలంగాణ సీఎంగా రేవంత్ రెడ్డి ఆ కుర్చీలో కూర్చున్నారంటేనే.. అందుకు కేసీఆరే కారణమన్నారు. కేసీఆర్, టీఆర్ఎస్ లేకపోతే.. గులాబీ జెండా ఎగరకుంటే.. తెలంగాణ వస్తుండేనా అని కేటీ–ఆర్ ప్రశ్నించారు. ఆ విషయం రేవంత్ రెడ్డికి తెలియదా అంటూ సందేహం వ్యక్తం చేశారు. పదేళ్ల పాటు– తాము సైతం అధికారంలో ఉన్నామన్నారు. కానీ తాము ఈ విధంగా ఎగిరెగిరి పడలేదన్నారు. రేవంత్ రెడ్డి పాలనలో ఆరాచకాలను ఈ సందర్భంగా కేటీఆర్ వివరించారు. ఇదేనా ఇందిరమ్మ రాజ్యం అంటూ సీఎం రేవంత్ రెడ్డిని కేటీ–ఆర్ సూటిగా ప్రశ్నించారు. సిద్దిపేట అంటే పందులు గుర్తుకు వచ్చేవి.. మెదక్ అంటే గాడిదలు గుర్తుకు వస్తాయని హరీష్ రావు చెప్పారు.. సిద్దిపేటలో పందులు మాయం అయ్యాయి కానీ మెదక్‌లో మాత్రం ఇంకా కొన్ని గాడిదలు ఉన్నాయి.. వాటి సంగతిని బీఆర్ఎస్ కార్యకర్తలు చూసుకుంటారు.. రేవంత్ రెడ్డికి కర్రు కాల్చి వాత పెట్టాల్సిన సమయం వచ్చింది. రేవంత్ రెడ్డి లాంటి లేకి ముఖ్యమంత్రిని ఇప్పటివరకు చూడలేదు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని గ్రామాల్లో తిడుతున్న తిట్లు– ఇప్పటిదాకా చరిత్రలో ఏ ముఖ్యమంత్రిని తిట్టలేదు. సిగ్గు శరం ఉన్నోడు అయితే ఈపాటికి బకెట్ నీళ్లలో మునిగి ఆత్మహత్య చేసుకునేవాడు. రేవంత్ రెడ్డికి సిగ్గు,శరం, మానం, ఇజ్జత్ లేదు కాబట్టే పట్టించుకోవడం లేదు.. రెండు లక్షల వరకు రుణాలను మాఫీ చేస్తానని ఎన్నికల ప్రచారంలో చెప్పి అధికారంలోకి రాగానే రేవంత్ రెడ్డి ప్లేటు– ఫిరాయించాడు. రూ. 50 వేల కోట్ల రూపాయల రుణమాఫీని రూ. 12 వేల కోట్లకు మాత్రమే పరిమితం చేసిండు. కానీ మొత్తం రుణమాఫీ చేశానని గప్పాల్ కొట్టు–కుంటు–న్నాడు.. కెసిఆర్ బిచ్చమేసినట్టు– ఒక్క పంటకే ఎకరాకు పదివేలు ఇస్తున్నాడని.. నేను అధికారంలోకి వస్తే రెండు పంటలకు ఎకరాకి 15000 రైతు భరోసా ఇస్తానని చెప్పి అన్నదాతలను రేవంత్ నిలువునా మోసం చేశాడు.. అత్తకు నెలకు 4000, కోడలకు నెలకు 2500 ఇస్తానని మాటతప్పిండు.. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఇప్పుడు 100 సీట్లు– గెలుస్తామని చెప్పుకుంటున్నాడు.. అందుకే వంద కాదు వాని బొంద అన్నా.. ఢిల్లీకి పోతే దొంగల్లాగా చూస్తున్నారు, చెప్పులు ఎత్తుకుపోయే దొంగల్లాగా చూస్తున్నారని ఎవరైనా ముఖ్యమంత్రి చెప్పుకుంటాడా?.. ఎన్టీఆర్ ,చంద్రబాబు, రాజశేఖర్ రెడ్డి ,రోశయ్య, కేసీఆర్ లాంటి ముఖ్యమంత్రులను చూసిన ప్రజలు రేవంత్ రెడ్డిని చూసి ఛీ అనుకుంటున్నారు.. రేవంత్ రెడ్డి నోరు విప్పితే డ్రైనేజీ కంపు, గబ్బు మాటలు, గబ్బు వ్యవహారాలు.. తెలంగాణ తెచ్చిన కేసీఆర్ గురించి ఇష్టం వచ్చినట్టు– మాట్లాడడం న్యాయమా?.. తెలంగాణ సీఎం కుర్చీలో కూర్చునే భాగ్యం రేవంత్ రెడ్డికి రావడానికి కారణం కేసీఆర్ కాదా?అన్నారు. కెసిఆర్, బీఆర్ఎస్ లేకపోతే గులాబీ జెండా ఎగరకపోతే ఇవాళ తెలంగాణ వచ్చేదా?.. హరీష్ రావు దగ్గర రేవంత్ రెడ్డి శిష్యరికం చేసిండు. హరీష్ రావు మంత్రి అయినప్పుడు ఇదే తెలంగాణ భవన్ ముందు రేవంత్ డ్యాన్సులు కూడా చేశాడు. మేము అధికారంలో ఉన్న పదేళ్లు రేవంత్ రెడ్డి లాగా లేకి పనులు చేయలేదు. ప్రతిపక్షాల మీద అడ్డమైన కేసులు పెట్టలేదు. ప్రతిపక్ష పార్టీ కార్యకర్తలను పోలీసులతో కొట్టియ్యలేదు.. నర్సింగ్ అనే బీఆర్ఎస్ కార్యకర్త ప్రభుత్వానికి వ్యతిరేకంగా సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెడితే పోలీసులు అక్రమంగా తీసుకెళ్లి తీవ్రంగా హింసించారు. ఇందిరమ్మ రాజ్యమంటే ఇదేనా ?కేసులు పెట్టు–డు, రోకలిబండ ఎక్కించుడు, ఇష్టం వచ్చినట్టు– కొట్టు–డు, భావ ప్రకటన స్వేచ్ఛ లేకుండా ముఖ్యమంత్రిని పొగడమే పనిగా పెట్టు–కోవాలా? ఇదేనా ఇందిరమ్మ రాజ్యం?.. ఇచ్చిన హామీలను అమలు చేసినప్పుడు ముఖ్యమంత్రిని కచ్చితంగా ప్రజలే పొగుడుతారు.. తెలంగాణ మీద కక్ష చూపించకుండా, ప్రతిరోజు తెలంగాణ జాతిని అవమానించకుండా, కేసీఆర్ గారి కంటే తెలంగాణకు ఎక్కువ మంచి చేస్తే తప్పకుండా రేవంత్ రెడ్డి గురించి నాలుగు మంచి మాటలు ప్రజలు చెబుతారు.. లేకుంటే బరాబర్ రేవంత్ రెడ్డిని నిలదీస్తారు. తెలంగాణ రక్తంలోనే తిరుగుబాటు– స్వభావం ఉంటు–ంది. మూడున్నర సంవత్సరాలు ఇంకా అధికారంలో ఉండే పార్టీని ఛీ కొట్టి ప్రతిపక్ష పార్టీలోకి రావడం అంటే మామూలు విషయం కాదు.పూర్వ మెదక్ జిల్లా నుంచి పెద్ద ఎత్తున బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్న అందరికి హృదయపూర్వక స్వాగతం.. పూర్వ మెదక్ జిల్లాలోని 10 నియోజకవర్గాలు, అన్ని పార్లమెంట్ స్థానాలు, మూడు జిల్లా పరిషత్ లను బీఆర్ఎస్ కచ్చితంగా గెలుస్తుందన్న విశ్వాసం నాకు ఉంది.. బీఆర్ఎస్ కార్యకర్తలకు నేను, హరీష్ రావు గారు అండగా ఉంటాం.. హరీష్ రావు గారి నాయకత్వంలో తిరిగి జిల్లాలో బీఆర్ఎస్ జెండా సగర్వంగా ఎగురుతుంది. మళ్లీ కెసిఆర్ గారు ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టే వరకు మనమందరం కష్టపడదామని' కేటీ–ఆర్ తెలిపారు.


## పేదల సంక్షేమం లక్ష్యంగా పథకాలు

(మొదటి పేజీ తరువాయి)

ఈ పథకాలు పేదలకు చేరడంతో వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని అన్నారు. గతంలో లాగా కాకుండా పేదలకు నేరుగా పథకాలు అందుతున్నాయని అన్నారు. నిజామాబాద్ జిల్లా కామారెడ్డి జుక్కల్ నియోజక వర్గంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన..పక్కనే కేసీఆర్ ఫార్మ్ హౌస్ ఉన్నా ఈ ప్రాంతం అభివృద్ధి జరగలేదని విమర్శించారు. డబుల్ బెడ్ రూంలు..దళితుణ్ణి సీఎం చేస్తానని నమ్మించి కేసీఆర్ పదేళ్లు మోసం చేశారని ఫైర్ అయ్యారు. సొంత కుటుంబం బాగు చూసుకున్న కెసిఆర్,ప్రజల బాగోగులను విస్మరించారని అన్నారు. ఉద్యోగాలు ఇస్తానన్న కేసీఆర్ గత పదేళ్లు.. తన కుటుంబ సభ్యులకు మాత్రమే కొలువులు ఇచ్చుకున్నారని అన్నారు. రేవంత్ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ సంవత్సరంలోపే 60 వేల ఉద్యోగాలు ఇచ్చింది. రానున్న రెండేళ్లలో 2 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మిస్తాం. తెలంగాణ స్కీంలు దేశానికి ఆదర్శం. హరీష్ రావువి తప్పుడు ప్రచారాలు. ఇది పేదల ప్రభుత్వం అన్నారు. వెనుకబడ్డ జుక్కల్ నియోజక వర్గాన్ని అభివృద్ధి చేస్తాం. జుక్కల్ నియోజక వర్గంలో రూ.165 కోట్లతో పూర్తి స్థాయి రోడ్లు నిర్మిస్తాం. వెనుకబడ్డ జుక్కల్ నియోజక వర్గం అభివృద్ధి అయితేనే నిజమైన అభివృద్ధి జరిగినట్లు అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి భాగోలేకపోయినా అభివృద్ధి పనులు చేస్తున్నాం. విద్యా, వైద్యంపై దృష్టిపెట్టాం. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం పని చేస్తుంది. సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్ సహకారంతో లెండి, నాగమడుగు ప్రాజెక్టుల పనులు పూర్తి చేస్తాం. 9 రోజుల్లో 9 వేల కోట్ల రైతు భరోసా ఇచ్చాం. నియోజక వర్గంలో వారం రోజుల్లో రూ. 20 కోట్ల వ్యయంతో 6 సబ్ స్టేషన్లు మంజూరు చేస్తామని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చెప్పారు. బిఆర్ఎస్ నేతలు విమర్శలుమానాలని లేకుంటే ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమని అన్నారు. అదేపనిగా విమర్శలు చేస్తే వారి అరాచకాలు ప్రజలు మరచిపోరని అన్నారు. అందుకే వారు ఎంత తక్కువగా మాట్లాడితే అంత మంచిదన్నారు. వివిధ స్కామ్‌లు చేసి ప్రజలను, తెలంగాణను దగా చేశారని అన్నారు.

## ఢిల్లీ పర్యటనలో బిజీగా సిఎం రేవంత్

(మొదటి పేజీ తరువాయి)



2002– 2003లో జరిగి ఏషియన్ గేమ్స్‌కు సంబంధించి ఆనాడు ఏ విధంగా హైదరాబాద్ వేదికగా మారిందనే విషయాన్ని కేంద్రమంత్రికి తెలియజేశారు. క్రీడా పరంగా రాష్ట్రాన్ని ఏ విధంగా ముందుకు తీసుకెళ్తున్నామనే విషయాన్ని కేంద్రమంత్రి మన్సుఖ్ మాండవీయకు సీఎం వివరించినట్లు– తెలుస్తోంది. ఢిల్లీలోని తెలంగాణ భవన్ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి జితేందర్ రెడ్డి, ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి పలువురు అధికా రులు పాల్గొన్నారు. ఈ సమావేశం అనంతరం మరికొంత మంది కేంద్ర మంత్రులతో కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం అవనున్నట్లు– తెలుస్తోంది. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించనున్నట్లు– సమాచారం.

## ఆస్పత్రుల ఆధునీకరణకు నిర్ణయం

- అధికారులతో సమీక్షలో మంత్రి దామోదర



**హైదరాబాద్, 07(తెలుగు వెలుగు):**తెలంగాణ ప్రభుత్వం ఆరోగ్య రంగాన్ని బలోపేతం చేయడంపై మరింత దృష్టి సారించింది. ముఖ్యంగా కొత్తగా నిర్మితమవుతున్న టిమ్స్ హాస్పిటల్స్‌తో పాటు– వరంగల్ సూపర్ స్పెషాలిటీ– హాస్పిటల్‌కి అత్యాధునిక వైద్య పరికరాలు, డయాగ్నస్టిక్ ఎక్విప్‌మెంట్, ఫర్నీచర్ కొనుగోలుకు సంబంధించి ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ కీలక ఆదేశాలు జారీ చేశారు. సోమవారం సచివాలయంలో వైద్యశాఖ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి, భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టు–కొని కొత్త –టె–క్నాలజీతో కూడిన ఎక్విప్‌మెంట్ కొనుగోలు చేయాలని సూచించారు. పేషెంట్లు– అధిక సంఖ్యలో వచ్చే నేపథ్యంలో, వారి అవసరాలకు తగ్గట్లు–గా ఫర్నీచర్, మెడికల్ పరికరాలు సమృద్ధిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ఎక్కువగా వ్యాపిస్తున్న తరుణంలో, పేషెంట్ల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నందున, మెడిసిన్ నిల్వలు ముందుగానే సిద్ధంగా ఉంచాలని మంత్రి అధికారులకు స్పష్టంగా చెప్పారు. కనీసం మూడు నెలలకు సరిపడా మందులు సెంట్రల్ మెడిసినల్ స్టోర్లలో నిల్వ ఉండేలా చూడాలని టీ–జీఎంఎస్‌ఐడీసీ అధికారులకు సూచించారు.ప్రతి పీహెచ్‌సీలో పేషెంట్ల నుంచి శాంపిల్స్ సేకరించి, 24 గంటల్లోగా రిపోర్టులు అందించే విధంగా –టె–స్టింగ్ వ్యవస్థను బలోపేతం చేయాలని మంత్రి ఆదేశించారు. ఒక్కో పరీక్ష కోసం పేషెంట్లు– బయటికి వెళ్లాల్సిన పరిస్థితి ఉండకూడదన్నారు. డయాగ్నస్టిక్స్ హబ్‌లలో అన్నిరకాల –టె–స్టులు, స్కాన్ల సౌకర్యం అందుబాటులో ఉండాలని మంత్రి స్పష్టం చేశారు. ప్రతి మెడికల్ కాలేజీలో సీటీ– స్కాన్ యంత్రాలు ఇప్పటికే అందుబాటు–లోకి తీసుకురాగలిగామని, ఇప్పుడు ఎంఆర్ఐ యంత్రాల ఏర్పాటు– కోసం ప్రభుత్వం నిధులు కేటాయించిందని మంత్రి గుర్తు చేశారు. వీటి కొనుగోలు, ఇన్‌స్టాలేషన్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఇప్పటికే ప్రతి జిల్లాలో మెడిసినల్ స్టోర్లను ఏర్పాటు– చేశామని, వాటికి శాశ్వత భవనాల నిర్మాణం కోసం నిధులు కేటాయించామని మంత్రి వెల్లడించారు. నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.



మంగంపేట గ్రామంలోని నూతనంగా నిర్మస్తున్న బెస్ట్ వేంచర్ యాజమాని గారు గ్రామానికి చెందిన 36సర్వే నెంబర్ లో అక్రమంగా నిర్మాణాలు చేస్తున్నారు మరియు గ్రామంలో నీ రామాలయ బూమికి అడ్డుగా దారి నీ ఏర్పాటు చేస్తున్న గానీ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు కావున ఇట్టి విషయం పైన వెంచర్ యజమాన్యం వారి మీద తగిన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్వో కార్యాలయంలో ఆర్ఐ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది




నల్లవల్లి గ్రామంలో అనారోగ్యంతో పెద్దంగల సాయిలు ఈ మద్యే చనిపోవడం జరిగింది . వారి కుటుంబానికి 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించిన మాజీ ఎంపీటీసీ కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి గారు . ఈ యొక్క సహాయం పెద్దంగల పోచమ్మ గారికి అందించటం జరిగింది .ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దోమడుగు శంకర్ , *BRS* విలేజ్ ప్రెసిడెంట్ పెద్దంగల మహేష్ , పెద్దంగల యాదగిరి , దానోళ్ల శివరాములు , ఎర్రోళ్ళ సాయిలు , పెద్దంగాల మల్లేష్ పాల్గొన్నారు .


## విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ స్లేట్స్ మరియు వాటర్ బాటిల్ పంపిణీ



రంగారెడ్డి జిల్లా జిల్లెడ్ చౌదరిగూడెం మండలం వీరన్నపేట గ్రామ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, స్లేట్స్ , వాటర్ బాటిల్స్ అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎన్ హెచ్ఆర్సిబి జిల్లా అధ్యక్షుడు లక్కాకుల అనిల్ కుమార్, జనరల్ సెక్రటరీ గడ్డమీది శ్రీహరి, పాఠశాల హెడ్ మాస్టర్ వీరేష్ లీగల్ అడ్వైజర్ ఏ నర్సింగ్, ప్రోగ్రాం ఆర్గనైజర్ చిర్ర సందీప్ , పాఠశాల చైర్మన్ సంతోష, మాజీ సర్పంచ్ సలీం, లక్కాకుల బద్రయ్య గారు , లక్కాకుల ప్రవీణ్ పాఠశాల సిబ్బంది మరియు గ్రామ పెద్దలు తదితరలు పాల్గొన్నారు.

## కొత్తపేట గ్రామంలో వనమహోత్సవం

ఎంపీడీవో కిష్టయ్య గారి ఆధ్వర్యంలో కొత్తపేట గ్రామంలో పసుల నరసింహ యాదవ్ గారి వ్యవసాయ పొలంలో టేక్ మొక్కలను నాటడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ పసుల నరసింహ యాదవ్ మాట్లాడుతూ మానవాళి మనుగడలో వృక్ష సంపద ఎంతో ముఖ్యపాత్ర పోషిస్తుందని తెలిపారు నేటి సమాజంలో కలుషితమైన వాతావరణంలో ప్రజలు రోగాల బారిన పడుతున్నారని వాటిని నిరోధించాలి అంటే స్వచ్ఛమైన గాలిని తీసుకోవాలని అందుగ్గాను ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వృక్ష సంపదలు పెంచినట్లయితే మానవాళిలో ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు ధికారులు మరియు కర్రెడ్ల నరేందర్ రెడ్డి,చోడం శ్రీనివాస్, రవి, కృష్ణయ్య,బాలరాజ్ గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది..



# డంపింగ్ యార్డ్ విషయంలో రాజకీయాలు వద్దు

- పార్టీలకు అతీతంగా మండల ప్రజల ప్రయోజనమే ముఖ్యం
- ప్రాంతం తర్వాతే రాజకీయాలు, పార్టీలు
- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్మల గోవర్ధన్ రెడ్డి



**గుమ్మడిదల :** డంపింగ్ యార్డ్ విషయంలో మేము రాజకీయాలకు అతీతంగా వ్యవహరిస్తున్నామని, ప్రజల ప్రయోజనమే మాకు ముఖ్యమని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్మల గోవర్ధన్ రెడ్డి తెలిపారు.గుమ్మడిదల మున్సిపాలిటీ కేంద్రంలోని సిజిఆర్ ట్రస్ట్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి, నల్లవల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ దోమడుగు శంకర్, జేఏసీ నాయకులు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ,"డంపింగ్ యార్డ్ విషయంలో మేము మొదటి నుంచీ రాజకీయాలకు అతీతంగా వ్యవహరిస్తున్నాం. డంపింగ్ యార్డ్‌ను అడ్డుకునే ప్రయత్నంలోనే ప్రజలకు సమాచారం అందించాం. ప్రస్తుతం నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్జీటీ) మద్రాసులో దాఖలైన పిటిషన్ నేడు విచారణకు వస్తున్నట్లు మా దృష్టికి వచ్చింది," అని తెలిపారు. "డంపింగ్ యార్డ్ విషయంలో మనమందరం కలిసికట్టుగా ఉండాలి. రాజకీయాలకు తావు లేకుండా ప్రజల హక్కులను కాపాడుకునే దిశగా సమష్టిగా పోరాటం కొనసాగించాలి," అని తెలిపారు.వాట్సాప్ గ్రూపుల్లో అనవసరమైన పోస్టులు పెడితే, ప్రజల మధ్య భిన్నాభిప్రాయాలు కలుగవచ్చని హెచ్చరిస్తూ, అందరూ ఐక్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సత్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, ఆంజనేయులు, రవీందర్ రెడ్డి, భాస్కర్, సుధాకర్ రెడ్డి, బుచ్చయ్య, ప్రకాష్, వినోద్, అంజయ్య, శంకర్, పోచయ్య, పాల్గొన్నారు.

# నిందితులపై కఠిన చర్యలు తీసుకోకపోతే వైసీపీ తరపున పోరాటం: మాజీ ఎమ్మెల్యే సత్తి





**తెలుగు - వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి):**కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలోనూ, అంతకు మించి అనపర్తిలో దాడులు, దౌర్జన్యాలు జరుగుతున్నాయని అనపర్తి మాజీ ఎమ్మెల్యే,వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆరోపించారు.సోమవారం దాడిలో గాయపడి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బుంగ వీరబాబు, కొమ్ము బుజ్జి ఇతర బాధితులను మాజీ ఎమ్మెల్యే సత్తి, ఇతర వైసిపి నేతలు పరామర్శించి ధైర్యం చెప్పారు. శాంతయుతమైన అనపర్తిని హింస, దౌర్జన్యాలకు కేంద్రంగా ఎమ్మెల్యే మార్చి వేశారని విమర్శించారు. ఇటీవల పెట్రోల్ బంక్ లో దళిత మహిళపై బూతులతో దాడులు చేసిన ఘటన మరవకముందే ఇప్పుడు మరోసారి దుప్పలపూడిలో దళిత మహిళ, ప్రధాన యువకుల పై అధికార తెలుగుదేశం పార్టీ నాయకుడు తన అనుచరులతో కలిసి దాడి చేయడం దారుణమని మాజీ ఎమ్మెల్యే సత్తి విమర్శించారు. అదేవిధంగా సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉన్న వైసిపి కి చెందిన వారిపై, కార్యకర్తలపై కూడా దాడులు చేయడం జరిగిందని మాజీ ఎమ్మెల్యే ఆరోపించారు. అదేవిధంగా ఒక సెటిల్మెంట్ వ్యవహారంలో అడిగినంత సొమ్ము ఇవ్వలేదని ఇనుప రాడ్లతో దాడి చేయడం వెనుక పోలీసుల నిర్లక్ష్యానికి నిదర్శనమని సత్తి విమర్శించారు. దుప్పలపూడి ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలని, బాధితులకు న్యాయం జరగకపోతే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున ప్రజాపోరాటం చేస్తామని మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి హెచ్చరించారు.ఇంకా మాజీ ఎమ్మెల్యే పలు విషయాలు ప్రస్తావించి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇకనైనా పోలీసులు న్యాయబద్ధంగా వ్యవహరించి దాడులకు పాల్పడిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే సత్తి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సబ్బెళ్ళ కృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ కర్రి ఏసుదాసు, ఎంపీటీసీ కొండేటి భీమేష్, పార్టీ పట్టణ అధ్యక్షులు నల్లమిల్లి మురళీమోహన్ బాల కృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

# చౌలపల్లి ప్రతాప్ రెడ్డి గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు

- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లంకాల భరత సింహారెడ్డి




షాద్ నగర్ నియోజకవర్గ ముద్దుబిడ్డ మాజీ ఎమ్మెల్యే సి. ప్రతాప్ రెడ్డి గారికి జన్మదిన శుభాకాంక్షలు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని నీవు నిండు నూరేళ్ళు, సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో నీవు సంతోషంగా జీవించాలని ఆ భగవంతుడిని మనఃస్పూర్తిగా వేడుకుంటూ జన్మదిన శుభాకాంక్షలు..

# స్వామివారి సన్నిధి.. ఆకలి తీర్చే పెన్నిధి..

- శివ మారుతి ఆలయంలో అన్నదానం
- 14 వారాలు పూర్తి చేసుకున్న అన్నప్రసాద వితరణ




షాద్ నగర్ పట్టణంలోని శ్రీ శివ మారుతి గీతా అయ్యప్ప మందిరంలో ప్రతి సోమవారం నిర్వహించే అన్న ప్రసాద వితరణ కార్యక్రమం విజయవంతంగా జరిగింది. అక్షయ వెజిటేబుల్స్ యజమాని బొబ్బిలిరమేశ్ చెన్నరపు చంద్రుడు ఈ కార్యక్రమానికి దాతలుగా వ్యవహరించారు. కల్పవృక్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి సోమవారం జరుగుతున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని దానాలలో అన్నదానం ఎంతో గొప్పదని, అన్నం పరబ్రహ్మ స్వరూపమని అన్నారు. ప్రతి సోమవారం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటుచేసిన నిర్వాహకులు నాగిళ్ల కుమారస్వామికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ అన్నదాన కార్యక్రమానికి సంబంధించి పుట్టినరోజు కార్యక్రమాలు, ఇతర వేడుకల సందర్భంగా అన్న ప్రసాద వితరణ చేయాలనుకునే దాతలు ఆలయ నిర్వాహకులను సంప్రదించవచ్చు. ఈ కార్యక్రమానికి శ్రీ శివమారుతీ మందిరం అధ్యక్షులు లష్కర్ ఆంజనేలు,రేటికల్ నందీశ్వర్ ,దాస కృష్ణయ్య,నాగిళ్ళ ప్రమీల, నాగిళ్ల కిషోర్,నాగిళ్ళ సుభాషిణి, బొబ్బిలి రమేష్,చెన్నారపు చంద్రుడు, మల్లికార్జున్, మోగి శ్రీధర్,అగ్గనూరు నందు,కజ్జం శ్రీనాథ్,పాండు,దేవదాస్,, ఆలయ మేనేజర్ రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# అలుపెరుగని పోరాటయోధుడు మందకృష్ణ మాదిగ

- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ మాదిగ
- షాద్ నగర్‌లో ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం
- ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పెంటనోళ్ళ నరసింహ మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ



మందకృష్ణమాదిగ ఆలుపెరుగని పోరాట యోధుడని, బహుజన నాయకుడిగా అనేక ఉద్యమాలు చేసి పేదల పక్షాన నిలిచాడనీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ మాదిగ అన్నారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదినంతోపాటు ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాలను రంగారెడ్డి జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు పెంటనోళ్ళ నరసింహ మాదిగ ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ మాదిగ ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. మూడు దశాబ్దాల సుదీర్ఘ ఉద్యమాన్ని ప్రజల హృదయాల్లో సజీవంగా నిలిపి రాజ్యంపై రాజీలేని పోరాటాన్ని నడిపి విజయం తెలవని జాతులకు ఘన విజయాన్ని అందించిన ఉద్యమం అణగారిన వర్గాల గొంతుకగా గెలిచి నిలిచినది ఎమ్మార్పీఎస్ అని కొనియాడారు. రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు నరసింహ మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ నేతృత్వంలో మూడు దశాబ్దాలుగా రాజులేని పోరాటం చేసి విజయం సాధించడం జరిగిందన్నారు. అవగాహన హక్కుల చైతన్యము లేని ఆత్మనున్యతతో బాధపడే జాతుల్ని ఒకటి చేసి లక్షలాది మందిని కదిలించి పోరాటాల ద్వారానే పాలకుల మెడలు వంచి వర్గీకరణ ఫలాలు జాతికి అందించారని అన్నారు. పాలకుల విస్మరించిన సమస్యలను ప్రతిపక్షాలు పార్టీలు పట్టించుకోని అంశాలను మన జెండాగా వేసుకొని ప్రజల కోసం పోరాటం చేసి అనేక సంక్షేమ పథకాలను సమాజానికి ఎమ్మార్పీఎస్ అందించిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి భూషణ్ మాదిగ ,గుడెపు ప్రవీణ్ మాదిగ, సురేష్ మాదిగ, లింగం మాదిగ, రాయికల్ వెంకటేశ్, యాదయ్య మాదిగ, దర్శన్ మాదిగ, జంగయ్య మాదిగ, సుదర్శన్ మాదిగ, వెంకటేష్ మాదిగ, సత్యం మాదిగ, దశరథ్ మాదిగ, శివ మాదిగ, ఇటిక్యాల రాజు మాదిగ, మహేందర్ మాదిగ, కృష్ణ మాదిగ శ్రీశైలం మాదిగ, పాల్గొన్నారు.


# ప్రజల నేస్తం మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి

- షాద్ నగర్ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సయ్యద్ సాదిక్



షాద్ నగర్ నియోజకవర్గంలో నిష్పక్షపాతిగా ఎందరో హృదయాలను గెలుచుకొని సౌమ్యుడుగా పేరుగాంచిన షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి ప్రజా నేస్తం, మైనార్టీల పక్షపాతి అని అని షాద్ నగర్ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సయ్యద్ సాదిక్ తెలిపారు. ప్రతాప్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వము నుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో కార్పొరేషన్ చైర్మన్ పదవి వరించాలని ఆయన కోరారు. ప్రజాసేవలో నిత్యంత లిస్టు ఎందరికో మార్గదర్శక నిలిచిన ప్రతాప్ రెడ్డి రాజకీయాలు కింగ్ మేకర్ అని ఆయన అభివర్ణించారు..

# వైభవంగా పాండురంగడి పల్లకి సేవ



**జహీరాబాద్, తెలుగు వెలుగు ప్రతినిధి జూలై 7:** ఆషాడ ద్వాదశిని పురస్కరించుకొని జహీరాబాద్ ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో సోమవారం నాడు రుక్మిణి సమేత పాండురంగడి పల్లకి సేవ వైభవంగా జరిగింది. స్థానిక పాండురంగ మందిరం నుండి శ్రీ మాణిక్రప్రభు ఆలయం వరకు రుక్మిణి, పాండురంగస్వామి ప్రతిమలను అందంగా అలంకరించి పల్లకిలో ఊరేగించారు. శోభాయాత్ర ఆద్యంతం విట్టలనామ స్మరణతో మారుమ్రోగింది. జహీరాబాద్ హరేకృష్ణ మూమెంట్ బృందం భక్తి రస కీర్తనలతో ఊరేగింపు లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాండురంగస్వామి ఆలయంలో విశేష పూజ కృతులు నిర్వహించారు. జహీరాబాద్ శాసనసభ్యులు కొనింటి మాణికరావుఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు జరిపారు. రుక్మిణి సమేత పాండురంగస్వామికి ప్రత్యేక అభిషేకం జరిపిన అనంతరం ఆర్య వైశ్య సంఘం మహిళలు మ్యాడం సుధా ననేతృత్వంలో భగవద్గీత పారాయణం, విష్ణు సహస్ర పారాయణం, వితళేశ్వరుడి భజనలు చేశారు. ఇప్పేపల్లి సహకారసంఘం మాజీ చైర్మన్ సంజీవ్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ లు మంకాల్ సుభాష్, అల్లాడి నర్సిములు, ప్రముఖ వ్యాపార వేత్త అల్లాడి వీరేశం,ఆలయ కమిటీ అధ్యక్షులు బేజుగం రాజగోపాల్, ఆర్య వైశ్య సంఘం నాయకులు నామ రవికిరణ్, నీల వెంకటేశం, కల్వ చంద్రశేఖర్, కల్వ మోహన్, బండమీది రాములు, పొట్పల్లి శ్రీనివాస్, చొక్కారపు సంగమేశ్వర్, మారం మార్ శ్రీనివాస్, కొబ్బాజీ వీరేశలింగం, కొబ్బాజీ మురళి కృష్ణ హరేకృష్ణ మూమెంట్ బృందం సభ్యులు రతన్ సారడా, వెంకట్, ఎన్నం రఘు, హుగ్గెల్లి లక్ష్మణ్, అప్పం రమేష్, అప్పం శ్రవణ్, సుదర్శన్ రాజు, మంకాల్ రామకృష్ణ, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మధుమాలా, భగవద్గీత ప్రబోధకురాలు మ్యాడం సుధా, ఆర్య వైశ్య సంఘం మహిళలు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు. అనంతరం హరేకృష్ణ బృందం సభ్యులను వేదాశీర్వచనలు అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు.

# బిజెపి బలోపేతానికి కార్యకర్తలు నాయకులు కృషి చేయాలి...

- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు...





**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** భారతీయ జనతా పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నాయకులు కార్యకర్తలు శక్తి వంచనతో కృషి చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు సూచించారు.అల్లాపూర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అలాగే డివిజన్ లోని బిజెపి సంస్థాగత విషయాలపై బిజెపి రాష్ట్ర ఓబీసీ మోర్చా నాయకులు పులిగోళ్ళ శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. డివిజన్ లోని కాలనీ అధ్యక్షులు బస్తీ కమిటీ అధ్యక్షులు రోడ్లు డ్రైనేజీల వ్యవస్థ సరిగ్గ లేదని, నూతన కమిటీ హాల్ నిర్మాణం చేపట్టాలని, కొత్త బోర్వెల్ వేయించి నీటి సమస్య తీర్చాలని, స్మశాన వాటికల అభివృద్ధి చేయాలని ఇలా పలు సమస్యలను వడ్డేపల్లి రాజేశ్వరరావుకి తెలియజేశారు. అనంతరం వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ ఈ రాష్ట్ర ప్రభుత్వం యొక్క వైఫల్యంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వాటిని స్థానిక ఎంపీ ఈటెల రాజేందర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని తెలియజేశారు. తదనంతరం డివిజన్ లోని నాయకులు కార్యకర్తలు అందరూ కలిసి సమిష్టిగా పనిచేసి పార్టీ యొక్క పటిష్టతకు కృషి చేయాలని రాష్ట్ర పార్టీ ఇచ్చేటువంటి కార్యక్రమాలు అన్నిటిని విజయవంతం చేయాలని తెలియజేశారు. డివిజన్ అధ్యక్షుడు విజయ్, డివిజన్ నాయకులు వెంకటరామిరెడ్డి,మోహన్ గౌడ్,శర్మ,శ్రావణ్, అంకిత్ సింగ్ స్థానిక ప్రజలు,బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సుపరిపాలనలో తొలి అడుగు

**తెలుగు – వెలుగు, తూ.గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అనపర్తి నియోజకవర్గం లో జరిగిన అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ అనపర్తి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ నల్లమిల్లి మనోజ్ రెడ్డి ఇంటింటికి కర్ర పత్రాలను అందించారు. సోమవారం అనపర్తి మండలం లక్ష్మీ నర్సాపురంలో మనోజ్ రెడ్డి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు . కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గ్రామంలో రూ.4 కోట్ల 40 లక్షల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జరిగాయని తెలిపారు. మండల టిడిపి పార్టీ అధ్యక్షులు కొవ్వూరి శ్రీనివాసరెడ్డి (దత్తుడు శ్రీను), సర్పంచ్ గొల్లు హేమతులసి(కుతుకులూరు), మాజీ జెడ్పిటిసి కర్రి శేషారత్నంలు పాల్గొన్నారు.



# రాందేవ్ ఆసుపత్రి డాక్టర్లకు అరుదైన గౌరవం, సత్కారం...




**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** ప్రపంచ వైద్యుల దినోత్సవం సందర్భంగా బి సి రాయ్ మెడికల్ ఎక్సెలన్స్, ఏ పి జె అబ్దుల్ కలం మెడికల్ ఎక్సెలెన్స్ అవార్డులను యాక్ట్ నౌ ఫౌండేషన్ ద్వారా రాందేవ్రావు హాస్పిటల్ లో పని చేస్తున్న అత్యంత అనుభవం సేవ నిరుత కలిగిన మహోన్నతమైన 28 మంది డాక్టర్లను సత్కరించి గౌరవించారు. దీనిలో భాగంగా హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ కమలాకర్ కి 57 సంవత్సరాలు దేశ రక్షణ లో వైద్య రంగంలో అపార అనుభవం కలిగినందుకు లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డుతో సత్కరించారు. డాక్టర్ కె ఛాయా దేవికి లివింగ్ లెజెండ్ అవార్డు తో సత్కరించారు.స్త్రీ మరియు ప్రసుతి విభాగం లో 55 సంవత్సరాల అనుభవం ఉన్నందున ఈ అవార్డు ఇచ్చి సత్కరించారు.రాందేవ్రావు ఆసుపత్రి లోని వివిధ భాగలలో పనిచేస్తున్న డాక్టర్లు ధనలక్ష్మి, పి శ్రీనివాసులు, జై సుధారాణి, పి భవాని దివ్య, ఎల్ ప్రమోదిని, ఎం మంజుల, సుప్రియ, పావని, రాజీవ్ వర్మ, లోకేష్ రెడ్డి, కార్తీక్, మౌనిక, స్వాతి రెడ్డి, సుమ, నాగేంద్ర, సైదులు, స్మిత, ధృతి, స్వాతి, రాధా, మంజుల, శ్రీదివ్య, సత్యనారాయణ లను ఏపీజే అబ్దుల్ కలాం అవార్డులతో సత్కరించారు. అలాగే ఆసుపత్రి సీఈవో డాక్టర్ ఎన్. యోబుని ఎక్సలెన్స్ ఇన్ హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ పియోనిర్ అవార్డుతో సత్కరించారు.

# పండుగ వాతావరణంలో వనమహోత్సవ కార్యక్రమం

- మొక్కలు నాటిన ఎమ్మెల్యే జారె
- వనమహోత్సవంలో భాగస్వాములు కావాలని పిలుపు






**తెలుగు వెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట:** నియోజకవర్గ కేంద్రమైన అశ్వారావుపేటలో సోమవారం హరితహారం వనమహోత్సవ కార్యక్రమం ఓ పండుగ వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు కళాశాలల విద్యార్థులు ఉపాధ్యాయులు అటవీశాఖ పోలీస్ శాఖలతో పాటు పలు శాఖల అధికారులు కార్యక్రమంలో భాగమయ్యారు. పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచే లక్ష్యంతో స్థానిక ప్రధాన వీధులలో ర్యాలీ నిర్వహించి మొక్కల పెంపకం ప్రాముఖ్యతను తెలియజేశారు. విద్యార్థులు నినాదాలు చేస్తూ గ్రీన్ ఇండియా కలను నెరవేర్చే దిశగా ముందడుగు వేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటి విద్యార్థులకు ప్రోత్సాహం కలిగించారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన హరితహారం పై నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కనీసం ఒక్క మొక్క నాటి దానికి సంరక్షణ బాధ్యత తీసుకుంటే భవిష్యత్తు తరాలకు ఆక్సిజన్ అందించగలమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల సృజనాత్మక ప్లకార్డులు బాటిల్ గార్డెనింగ్ ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో పాల్వంచ డీఎఫ్ఓ దామోదర్ రెడ్డి, దమ్మపేట,అశ్వారావుపేట ఎఫ్ఆర్ఓలు మురళీ, శ్రీనివాసరావు, రెండు మండలాల క్షేత్రస్థాయి సిబ్బంది, తహశీల్దార్ సిహెచ్వి రామకృష్ణ, మండల పరిషత్ ప్రత్యేక అధికారి పశుసంవర్ధక శాఖ ఏడీ డాక్టర్ ప్రదీప్, ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ నాగరాజు, ఎంఈఓ పొన్నగంటి ప్రసాదరావు, హెచ్ఎం హరిత, ఎన్ కొండలరావు, సిఐ నాగరాజు రెడ్డి, అదనపు ఎస్ఐ రామ్మూర్తి, ప్రభుత్వ జూనియర్ కళాశాల ముస్లిం మైనార్టీ గురుకులం జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ లు అల్లు అనిత, సంగీత, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎంఆర్పిఎస్ ఆవిర్భావ వేడుకలు

**తెలుగు వెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట:** మండల కేంద్రం అశ్వారావుపేటలో ఎంఆర్పిఎస్ ఆవిర్భావ దినోత్సవం,ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు అశ్వారావుపేట ఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక నెహ్రూ నగర్ లో ఉన్న ఎంఆర్పిఎస్ జండాను ఆవిష్కరించి అనంతరం ర్యాలీ గా వెళ్లి రింగ్ రోడ్డు లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. రింగ్ రోడ్డు కూడలిలో బాణాసంచా కాల్చి సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ గొప్పతనాన్ని కొనియాడారు. ఎబిసిడి వకరణకు ఆయన చేసిన కృషి మరువలేనిది అని, అలాగే సామాజిక సేవలో కూడా ఆయన ప్రజలకు ఎంతో మేలు చేశారనీ హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్డు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, గ్రామ పెద్దలు, మాదిగ యువత తదితరులు పాల్గొన్నారు.






# కూకట్పల్లి సిఐ వెంకట సుబ్బారావుకి అభినందనల వెలువ...

**తెలుగు వెలుగు ప్రతినిధి శేర్లింగంపల్లి:** రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి కూకట్పల్లి సీఐ వెంకట సుబ్బారావుని కలిసి శాలువాతో సన్మానం చేసి అభినందించారు. సిఐ మాట్లాడుతూ ప్రజల అవసరాలకు కొరకు శాంతి భద్రత విషయంలో ప్రజల సహకారంతో కలిసి మెలిసి ముందుకు వెళ్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు జి ప్రసాద్ కొండలరావు కిషోర్ శ్రీధర్ సూర్యనారాయణ తదితరులు కలిశారు. అధ్యక్షులు పురంధర్ రెడ్డి సిఐకి వివేకానంద నగర్ డివిజన్ ఎస్సై చంద్రశేఖర్ కి రామకృష్ణ ఎస్సై డీన్ కి శాలువాలతో సన్మానం చేశారు.

# ఆల్విన్ కాలనీలో ఘనంగా పీర్ల పండుగ...



**తెలుగు వెలుగు ప్రతినిధి శేర్లింగంపల్లి:** ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ లోని కమాన్ ఎదురుగా ఉన్న దర్గాలో ఖాజా ఆధ్వర్యంలో నిర్వహించిన పీర్ల పండుగ ఉత్సవానికి ముఖ్యఅతిథిగా డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరై పీర్ల దేవుళ్ల ప్రతిమలను పూజించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఉండే ముస్లింలందరూ రంజాన్, బక్రీద్ తర్వాత జరుపుకునే ముఖ్యమైన పండుగల్లో మొహర్రం(పీర్ల పండుగ) ఒకటి అని అన్నారు. డివిజన్ ప్రజలందరూ కులమతాలకి అతీతంగా అన్ని పండుగలు ఆనందంగా జరుపుకోవాలని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ఖలీమ్, హుస్సేన్, రఫిఖ్లు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న మాజీ ఎమ్మెల్యే "డాక్టర్ సత్తి"



**తెలుగు – వెలుగు, తూ. గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** మోటార్ సైకిల్ ఢీకొన్న ఘటనలో గాయపడ్డ చిన్నారిని ఆ రోడ్డు మీదుగా వెళ్తున్న అనపర్తి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, వైఎస్ఆర్సిపి సమన్వయకర్త సత్తి సూర్యనారాయణ రెడ్డి చూసిన వెంటనే కారు ఆపి స్వతహాగా డా. కావడంతో చిన్నారి పరిస్థితిని పరిశీలించి మానవత్వాన్ని చాటుకున్నారు.చిన్నారి విషయం ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మాజీ ఎమ్మెల్యే సత్తి చిన్నారి బంధువులకు ధైర్యం చెప్పారు. చిన్నారికి ఎటువంటి వైద్యం అందించాలో వారికి మాజీ ఎమ్మెల్యే సత్తి పలు సూచనలు చేశారు.

# అరవై ముగ్గురు నాయనార్ల విగ్రహ ప్రతిష్టలో నల్లమిల్లి దంపతులు

**తెలుగు – వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** అరవైముగ్గురు నాయనార్ల" విగ్రహాల ప్రతిష్ఠ మహోత్సవం సందర్భంగా స్వామి వార్లను అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మహాలక్ష్మి దంపతులు దర్శించుకున్నారు. సోమవారం ప్రత్తిపాడు నియోజకవర్గం రాచపల్లి లో శ్రీ అపీత కుంచాబా సమేత శ్రీ అరుణాచాలేశ్వర స్వామి వారి దేవస్థానంలో "అరవైముగ్గురు నాయనార్ల" విగ్రహాల ప్రతిష్ఠ మహోత్సవం సందర్భంగా స్వామి వార్లను ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మహాలక్ష్మి దంపతులతో పాటు రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పి.వి.ఎన్. మాధవ్,మాజీ ఉపముఖ్యమంత్రి, పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప,జగ్గంపేట ఎమ్మెల్యే, టీటీడీ బోర్డ్ మెంబర్ జ్యోతుల నెహ్రు,ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, ఇంకా పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు.



తెలుగు-వెలుగు
తెలుగు జాతీయ దినపత్రిక
మంగళవారం, 08 జులై 2025



## హ్యాపీ బర్త్ డే ప్రతాప్ అన్నా..

- కొత్తూరు మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్



షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డికి ఆయన జన్మదిన సందర్భంగా కొత్తూరు మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యేగా నియోజకవర్గ అభివృద్ధిలో తనదైన మార్క్ వేసి ప్రజల మన్ననలను చూరగోన్నారని ఆయన పేర్కొన్నారు. ప్రతాప్ రెడ్డి ఎమ్మెల్యేగా పనిచేసిన హయంలో అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని గుర్తు చేశారు. మచ్చలేని నాయకుడిగా ప్రతాప్ రెడ్డి ఎల్లవేళలా ప్రజలకు సుపరిచితుడుగా నిలిచిపోయారని భవిష్యత్తులో ఆయన రాజకీయం మరింత అభివృద్ధి చెందాలని వారు ఈ సందర్భంగా ఆకాంక్షించారు..

## నూతనంగా బాధ్యతలు తీసుకున్న ఎస్సైకి సన్మానం



**తెలుగు వెలుగు ప్రతినిధి(ఏర్గట్ల, మండలం)** నిజామాబాద్ జిల్లా ఏర్గట్ల పోలీస్ స్టేషన్లో నూతనంగా ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన పడాల రాజేశ్వర్ ను మండలంలోని బట్టా పూర్ గ్రామనికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సాలువతో సోమ వారం సన్మానంచారు. కాంగ్రెస్ పార్టీ మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు భూక్య నందు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ కరీం, మల్లేష్, ప్రసాద్,శేక్ష, తదితరులు, పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన తాజామాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

**యాదాద్రి భువనగిరి జూలై 07:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు( ఎం) మండలం బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ సోదరుడు బీసు శంకరయ్య మృతి చెందాడు.ఆత్మకూ రు (ఎం) గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకు లు గట్టు జ్ఞానేశ్వర్ మాతృమూర్తి గట్టు నరసమ్మ మృతి చెందగ, ఈ విషయం తెలుసుకున్న మాజీ ప్రభుత్వ విప్ ఆలేరు తాజామాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి సోమవారం మృతుల కుటుం బాలను పరామర్శించి, నివాళులర్పించి సంతాపాన్ని తెలిపారు. వారి వెంట నాయకులు యాస ఇంద్రారెడ్డి, కోరే బిక్షపతి,మాజీ ఎంపిటిసి యాస కవిత, కోరే వెంకన్న, గడ్డం దశరథ గౌడ్, నాతి రాజు, ఎండి హైమద్, సత్తయ్య, తదితరులు ఉన్నారు.

# మేదరి మహేంద్ర సంగం రాష్ట్రయువజన అధ్యక్షులు కొంటు సుమన్, కార్యవర్గానికి ప్రమాణ స్వీకారం









**మల్కాజిగిరి:** మల్కాజిగిరి మేడ్చల్ పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ గారు ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య గారు మేదరి మహేంద్ర సంఘం రాష్ట్ర అధ్యక్షులు జె శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో వరంగల్ పట్టణంలో శ్రీ కన్వెన్షన్ హంటర్ రోడ్ వేడుక మందిరంలో ప్రమాణ స్వీకారంచేసిన మేదరి మహేంద్ర సంగం రాష్ట్రయువజన అధ్యక్షులు కొంటు సుమన్ మరియు కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేసిన బీ సీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ తెలంగాణ రాష్ట్ర బీసీ నాయకులు ముఖ్య సలహాదారు పట్లూరి కృష్ణమోహన్ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు శ్రీ ఆర్ కృష్ణయ్య గారు మరియు హైందవి విద్యాసంస్థల అధినేత శ్రీ గడ్డం శ్రీనివాస్ యాదవ్ గారు మరియు అంబర్పేట్ శ్రీనివాస్ యాదవ్ గారు మరియు శ్రీ కృష్ణ యాదవ్ గారు చాలామంది ప్రముఖులు పెద్దలు కొంటు సుమన్ గారికి మునుముందు ఉన్నత పదవులు రావాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదించారుతెలంగాణ రాష్ట్ర మేదరి మహేంద్ర సంఘం మరియు అనుబంధ సంఘాల కార్యవర్గాలప్రమాణ స్వీకార మహోత్సవం జూలై ఆరవ తేదీ ఆదివారం రోజున శ్రీ కన్వెన్షన్ వరంగల్ పట్టణంల్లో అంగరంగ వైభవంగా జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డైనమిక్ లీడర్ బిజెపి పార్లమెంట్ సభ్యులుశ్రీ ఈటెల రాజేందర్ గారు హాజరై.. యువజన సంఘం రాష్ట్రఅధ్యక్షులుగా నియమితులైన కొంటు సుమన్ గారిని శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆశీర్వదించారు. అభిమానులు కార్యకర్తలు చాలామంది పెద్దలు పాల్గొనడం జరిగింది వీరందరి సమక్షంలో శ్రీ కొంటు సుమన్ గారు తెలంగాణ రాష్ట్ర మేదరి మహేంద్ర సంఘం యువజన విభాగం అధ్యక్షునిగా ప్రమాణ స్వీకారం చేశారు . కార్యక్రమానికి విచ్చేసిన పెద్దలందరూ శ్రీ కొంటు సుమన్ గారిని ప్రమాణస్వీకారం చేసిన కార్యవర్గ సభ్యులను ఆశీర్వదించారు ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి మేదరి మహేంద్ర సంఘం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు శ్రీ కొంటు ముకుందం గారు మరియు నిజామాబాద్ వాస్తవ్యులు ముఖ్య నాయకులు లాయర్ శ్రీ సుదర్శన్ గారు శ్రీ కొంటు సుమన్ గారిని ప్రత్యేకంగా ఆశీర్వదించి అభినందించారు.ఎంపీ ఈటెల రాజేందర్ గారు మాట్లాడుతూ కార్యవర్గానికి ఆశీర్వదిస్తూ మహేంద్ర మేదరీ సంఘానికి అన్ని విధాల నా సాహయ సహకారాలు ఉంటాయి అని మేదరి సంఘ సొసైటీ వెదురు కర్ర కలెక్షన్లను కూడా ఏ ఇబ్బందులు వచ్చినా మీకు సహాయకారిగా ఉంటానని తెలుపుతూ సంఘాలు గట్టిగా ఉంటేనే అన్ని పనులు సక్రమంగా జరుగుతాయి సంఘాన్ని మంచి దారిలో నడిపించాలని కోరడం జరిగింది. ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్య గారు మాట్లాడుతూ కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేసిన వారిని అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. బీసీ తెలంగాణ రాష్ట్ర ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ మరియు బిసి ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ బీసీ ఐక్యవేదిక నాయకులు ముఖ్య సలహాదారు పట్లూరి కృష్ణమోహన్ గారు గౌరవ అధ్యక్షులు తమ్మా చంద్రమౌళి గారు యువ నాయకులు సిద్ధార్థ ముదిరాజు గారు శీను పటేల్ గారు చైర్మన్ ఇస్మాయిల్ గారు చేతిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి గారు యువజన సంఘ అధ్యక్షులు కార్యవర్గాన్ని ఆశీర్వదిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు

# ఒక్క ఏడాదిలోనే 21వేల కోట్ల రుణ మాఫీ చేసిన ఘనత మాది

- రాజకీయాలకు అతీతంగా నియోజకవర్గ అభివృద్ధి..
- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- డిసిసిబి బ్యాంక్ సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి..
- డీసీసీబీ చైర్మన్ విష్ణు వర్ధన్ రెడ్డి



చేగుర్ ప్రాథమిక వ్యవసాయ సంఘం భవన నిర్మాణానికి గోదాంకు భూమి పూజ చేసిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ఉమ్మడి జిల్లా డీసీసీబీ చైర్మన్ విష్ణు వర్ధన్ రెడ్డి రైతు సంక్షేమమే ధ్యేయంగా ఒక్క ఆర్థిక సంవతంలోనే వ్యవసాయ రంగానికి 21వేల కోట్లు ఖర్చు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే దక్కుతుందని షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గము నందిగామ మండలం చేగుర్ గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భవన నిర్మాణానికి, గోదాంలకు ఉమ్మడి జిల్లా డీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డితో కలిసి భూమి పూజ చేసిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తదితర అధికారులు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ నేతృత్వంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్ది వ్యవధిలోనే రాష్ట్రంలో ఉన్న 25 లక్షల రైతులకు 21వేల కోట్ల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. అంతేకాకుండా కేవలం 9 రోజుల వ్యవధిలోనే 9000 కోట్ల రైతు భరోసానిచ్చి రైతాంగానికి తమ ప్రభుత్వం రైతులపై ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు.రైతు సంక్షేమమే తమ ప్రభుత్వ ధ్యేయమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు జంగా నరసింహ యాదవ్, మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్, షాద్ నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్ చేగూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ అశోక్, నందిగామ మండల పార్టీ అధ్యక్షుడు నర్సింలు, కొందుర్గ్ మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి నేతలు రఘునాయక్ ఇబ్రహీం కుమారస్వామిగౌడ్, మంకాల శ్రీశైలం తుపాకుల శేఖర్ సీతారాం కేకే కృష్ణ,కొమ్ము కృష్ణ, వెంకటాచారి, దామోదర్ రెడ్డి బక్కన యాదవ్,చంద్ర పాల్ రెడ్డి,చంద్ర శేఖర్,రాజశేఖర్ ,వేణు గోపాల్, వీరేందర్,పనుల బుచ్చయ్య,శ్రవణ్, పెబ్బే శ్రీశైలం, ఆవుల శివ శంకర్ బుగ్గ సాలయ్య పాలకవర్గ సభ్యులు, రైతులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# జయహెూ ప్రతాపన్న.. జనం కోసం పుట్టావన్నా..

- ప్రతాప్ అన్న జన్మదిన రోజున తిరుమల దర్శనం..
- తలనీలాలు సమర్పించిన అభిమానం..
- చౌలపల్లి ప్రతాప్ రెడ్డి కార్యదర్శి, సిపిఆర్ యువసేన అధ్యక్షుడు నాగరాజు వీరాభిమానం..
- ప్రతాపన్న ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్ష..
- ప్రతాపన్న పేరిట స్వామి వారి హుండీలో రూ. 51వేలు సమర్పణ

జన్మదినం అంటే శుభాకాంక్షలు చెబుతారు.. కేక్ కట్ చేస్తారు.. దావత్ ఇస్తారు.. కానీ ఈ అభిమాని రూటే వేరు.. నేరుగా తిరుపతి వెళ్లాడు.. ఎవరిని దర్శించుకున్నాడు.. తలనీలాలు ఇచ్చాడు.. అతడు కోరింది ఒక్కటే.. తాను అభిమానించే మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ అన్న చల్లగా ఉండాలి.. ఆయన ఉన్నత పదవులు అలంకరించాలి.. మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి కార్యదర్శిగా, సిపిఆర్ యువసేన అధ్యక్షుడుగా పనిచేస్తున్న నాగరాజు వీరాభిమానమిది. సోమవారం మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి జన్మదినం కావడంతో ఆయన క్షేమాన్ని కోరుకుంటూ నేరుగా తిరుపతి వెళ్లి పూజలు చేసి ప్రతాపన్న పేరిట స్వామి వారి హుండీలో రూ. 51వేలు సమర్పణ చేశారు. తన ప్రత్యేక అభిమానాన్ని చాటాడు. ఈ అభిమానికి ఇది కొత్త కాదు. ప్రతి ఏటా ప్రతాపరెడ్డి జన్మదినం సందర్భంగా తిరుమల కి వెళ్లడం ఆనవాయితీగా వస్తుంది. ఈవిడత కూడా తిరుమల వెళ్లిన ఆయన అధికార పార్టీలో తన అభిమాన నాయకుడికి సముచిత గౌరవం, సముచిత స్థానం కావాలని ఆశిస్తున్నాడు. అదే ఆ తిరుమలేశుడిని కోరినట్లు వెల్లడించారు.

**మా మంచి నాయకుడు..**

ప్రతాప్ అన్న గురించి మాట్లాడితే చాలు మా మంచి నాయకుడు అని చెబుతున్నాడు నాగరాజు. ప్రతాప్ అన్న తాను నమ్మిన ప్రతి ఒక్కరిని ఆదుకున్నాడని, తనలాంటి ఎంతోమంది వీరాభిమానులను సంపాదించుకున్నాడని ఈ సందర్భంగా నాగరాజు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా ఐదేళ్లపాటు అద్భుతమైన పాలన అందించిన ప్రతాప్ అన్న గత అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ విజయానికి ఎంతో కృషి చేశాడని, పార్టీ ఆయనను గుర్తించి ఉన్నత పదవులను ఇవ్వాలని ఈ సందర్భంగా కోరాడు. అభిమానులకు ఆయన జన్మదినం ఒక పండగ లాంటిదని, చాలామంది అభిమానులు ఈ సందర్భంగా వేడుకలు జరుపుకుంటున్నారని నాగరాజు తెలిపారు. మరణించేదాకా ప్రతాప్ అన్న వెన్నంటే ఉంటానని ఈ సందర్భంగా ఆయన భావోద్వేగంతో పేర్కొన్నారు. ప్రతాప్ అన్న పట్ల ఆయనకు ఉన్న అభిమానం తోటి అభిమానులను కూడా ఉద్వేగానికి గురిచేస్తుంది..



మంగళవారం, 08 జూలై 2025
తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం


# అక్షరం నేర్పండి.. అద్భుతాలు ఆవిష్కరించండి

- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- అక్షర నక్షత్రాలకు అభివృద్ధి బహుమతి..
- కొందుర్గు కస్తూర్బా పాఠశాల అభివృద్ధికి విరాళాల వెల్లువ..
- రూ.2.30 కోట్లతో ప్రగతి తలుపు తట్టిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- ప్రతిభ కనబరిచిన పదిమంది విద్యార్థులకు రూ.50 వేల నగదు ప్రోత్సాహక బహుమతి
- ఆయనను అనుసరిస్తూ భారీగా ముందుకు వచ్చిన దాతలు..
- రూ. 10 లక్షలకు పైగా కస్తూర్బా పాఠశాల అభివృద్ధికి వెల్లువెత్తిన విరాళాలు
- దాతలకు ఎమ్మెల్యే శంకర్ అభినందనలు..





అక్షర అక్షర కిరణాలే దేశ ప్రగతికి ఆభరణాలు.. ఆ ఆభరణాలను ఆవిష్కరించి అరుణ కాంతులను నింపే అందమైన నక్షత్రాలు విద్యార్థులు.. అలాంటి విద్యార్థులకు వారధిగా.. వారి చదువుల బండిని ముందుకు నడిపే సారధిగా సంకల్ప సిద్ధితో ముందుకు సాగుతున్న షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్" ఈ దిశగా మరో అడుగు ముందుకు వేశారు. కొందుర్గు మండలంలోని కేజీబీవీ పాఠశాల లో అదనపు తరగతి గదులు, ఒక ల్యాబ్ భవనాలను రూ. 2.30 కోట్లతో ఎమ్మెల్యే ప్రారంభోత్సవం చేశారు. విద్యార్థులకు ప్రమాణాలతో కూడిన విద్యను అందించాలనే లక్ష్యంతో ఆయన ఈ ప్రయత్నానికి శ్రీకారం చుట్టారు. అంతేకాకుండా రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచిన ఇక్కడి కళాశాల విద్యార్థులు, అదేవిధంగా కళాశాల టాపర్లు, ఇక ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఒక్కొక్కరికి ఐదు వేల చొప్పున మొత్తం 50 వేల రూపాయలను తన సొంత ఖర్చులతో నగదు ప్రోత్సాహకాలను ఆయన అందించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ప్రహరీ నిర్మాణం, సీసీ రోడ్డు లేక ఎదురవుతున్న ఇబ్బందులను ఉపాధ్యాయులు వివరించడంతో దానిని కూడా ఆయన మంజూరు చేయడం విశేషం. అదేవిధంగా పాఠశాల అభివృద్ధి కోసం స్థానిక కాంగ్రెస్ నేతలు పెద్ద మనసుతో ఎమ్మెల్యే పిలుపుతో ముందుకు వచ్చి దాదాపు పది లక్షల రూపాయలకు పైగా విరాళాలను ప్రకటించడం విశేషం.

**దాతలు ముందుకు.. చదువును గెలిపించేందుకు..** తమ నేత ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేస్తున్న అక్షర యజ్ఞంలో మేము సైతం అంటూ నేతలు దాతలుగా మారి భారీ విరాళంతో ముందుకు వచ్చారు. నేతలు గోపాల్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, జితేందర్ రెడ్డి కలిసి పాఠశాల అభివృద్ధి కోసం రూ. 5 లక్షలు విరాళాన్ని ప్రకటించగా, ఇక్కడ విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులను కలవడానికి వచ్చినప్పుడు కనీస షెల్టర్ కూడా లేదని గుర్తించిన మరో నాయకుడు కేకే కృష్ణ షెల్టర్ నిర్మాణానికి ముందుకు వచ్చారు. ఇక మాజీ ఎంపీటీసీ మంజుల, మల్లేష్ గౌడ్ పాఠశాల అవసరాలకు లక్ష రూపాయలు విరాళంగా ప్రకటించి అక్కడే ఎమ్మెల్యే చేతుల మీదుగా చెక్కు అందజేశారు. గిరిజన నేత మంగు లాల్ నాయక్, సింగిల్ విండో చైర్మన్ దామోదర్ రెడ్డి సైతం వేరువేరుగా లక్ష రూపాయల చొప్పున ప్రకటించడం విశేషం. ఒక మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి వాష్ రూమ్ షెడ్ నిర్మాణానికి హామీ ఇవ్వగా, రాయి కంటి కృష్ణారెడ్డి బ్యాటరీ, ఇన్వెటర్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మరో నాయకుడు వీరేష్ గ్రంథాలయానికి రాక్స్ ఇచ్చేందుకు ముందుకు రాగా, ఇంకో నేత మహిపాల్ రెడ్డి 20,000 రూపాయలు విరాళంగా ప్రకటించారు. ఇలా దాతలు అందరూ ఒక్కసారిగా ముందుకు వచ్చి పాఠశాల ప్రగతికి వన్నె తేవడంతో విద్యార్థుల ఆనందానికి అంతులేదు.

**అక్షరంతోనే గెలుపు..మలుపు: ఎమ్మెల్యే** అక్షరంతోనే జీవితం మలుపు తిరుగుతుందని.. అక్షరమే గెలుపు వైపు నడిపిస్తుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ చిన్నతనంలో విద్య కోసం తాను ఎంతో శ్రమించానని, అటువంటి పరిస్థితి ఇప్పటి విద్యార్థులకు రాకూడదన్న ఉద్దేశంతోనే నియోజకవర్గంలో ప్రధానంగా విద్యను అభివృద్ధి చేయాలని కంకణం కట్టుకున్నానని వివరించారు. ఎంతోమంది విద్యార్థులు మేధస్సు ఉన్నప్పటికీ సరైన చదువులకు నోచుకోక ఆవేదనకు గురైన సందర్భాలు, భవిష్యత్తును కోల్పోయిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి అన్నారు. విద్యతోనే ఏ ప్రాంతానికైనా మంచి పేరు వస్తుందని అభిప్రాయపడ్డారు. ఇందులో భాగంగానే ఇదే కొందరుకు మండల కేంద్రంలో ఏకీకృత పాఠశాల పట్టు పట్టి సాధించడం జరిగిందన్నారు. స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దీనికి శంకుస్థాపన చేసిన సంగతి గుర్తు చేశారు. ఇలాంటి ఇబ్బందులు అయినా తాను అండగా ఉంటానని, విద్యార్థులు చక్కగా చదువుకొని తమ భవిష్యత్తును తీర్చదిద్దుకోవాలని ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు సూచించారు. విద్యార్థులను తీర్చిదిద్దే విషయంలో రాజీ లేకుండా పని చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు

# షాద్ నగర్ "కింగ్ మేకర్"..!

- ప్రతాపన్న.. ఆ పేరులోనే వైబ్రేషన్..
- షాద్ నగర్ అసెంబ్లీ జనరల్ కేటగిరిలో తొలి ఎమ్మెల్యేగా చౌలపల్లి ..
- విపరీతమైన అభిమాన జనం ఇతని బంధుగణం..
- ఎమ్మెల్యేగా పలు అభివృద్ధి కార్యక్రమాలు..
- తెలంగాణ ఉద్యమంలోనూ ఎమ్మెల్యే పదవికి రాజీనామాతో చురుకైన పాత్ర..
- గత అసెంబ్లీ ఎన్నికల్లో "వీర్లపల్లి" విజయంలో కీలక పాత్ర..
- నేటికీ అభిమానుల్లో తరగని క్రేజ్..
- నేడు షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి జన్మదినం..





అది 2009వ సంవత్సరం.. అప్పటిదాకా ఎస్సీ రిజర్వుడ్ గా ఉన్న షాద్ నగర్ నియోజకవర్గం జనరల్ కేటగిరికి చేరింది. దీనితో పోటీ విపరీతంగా పెరిగింది. అప్పటికే అధికార పార్టీగా ఉన్న కాంగ్రెస్ లో హేమ హేమీలు ఈ స్థానం కోసం సర్వశక్తులు వడ్డుతున్నారు.. అలాంటి పోటీ నుంచి ఒక్కసారిగా బుల్లెట్లా దూసుకొచ్చాడు.. రావడమే కాదు నియోజకవర్గానికి జనరల్ కేటగిరీలో తొలి విజయాన్ని అందించాడు. నియోజకవర్గ వాసులకు ఇంత చెప్పాక అతని గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. అతనే మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి. నాయకుడిగా కాంగ్రెస్ పార్టీ రాజకీయాలు యువతలో తన దైన ముద్ర వేసి ప్రత్యేకంగా తనకంటూ అభిమాన గణాన్ని సృష్టించుకున్న ప్రతాప్ రెడ్డి రాజకీయ ప్రస్థానంలో ఎన్నో మలుపులు ఉన్నాయి. పిలిస్తే పలికే నాయకుడిగా నియోజకవర్గంలో ఆయనకు పేరు ఉంది. సౌమ్యుడిగా స్నేహశీలిగా అభ్యుదయ వాదిగా ఆయన సేవలు ఎల్లప్పటికి గుర్తుండిపోతాయి. ఈరోజు ఆయన జన్మదిన సందర్భంగా ఒక్కసారి వాటిని నెమరు వేసుకుంటే..

**అలా మొదలైంది..** కార్యకర్త స్థాయి నుంచి రాజకీయంగా అంచలంచలుగా ఎదిగిన మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి కాంగ్రెస్ తరఫున 2000 సంవత్సరంలో జడ్పిటిసిగా విజయం సాధించినాక నేతగా గుర్తింపులోకి వచ్చాడు. ఆ తరువాత 2009లో ఇక్కడి అసెంబ్లీ స్థానం కోసం జరిగిన పోటీలో అనడి కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాగిళ్ళ గోపాల గుప్తా, కడంపల్లి శ్రీనివాస్ గౌడ్, కొందుటి నరేందర్, అగ్గనూరు విశ్వం లాంటి అగ్ర నాయకులంతా టికెట్ కోసం పోటీకి దిగారు. ఢిల్లీ స్థాయిలో టికెట్ కోసం ప్రయత్నాలు జరగడం అప్పట్లో చర్చనీయాంశమైంది. ఈ జాబితాలో ప్రతాపరెడ్డి ఉన్నప్పటికీ అతనికి టికెట్ వస్తుందని ఎవరు ఊహించలేదు. కానీ అందరి అంచనాలను తారుమారు చేస్తూ తొలి జనరల్ కేటగిరి టికెట్ ను సాధించాడు. అదే సమయంలో ఊపులో ఉన్న తెలుగుదేశం, టిఆర్ఎస్ లు కలిసి పోటీ చేయడం, ఈ స్థానాన్ని టిఆర్ఎస్ కు కేటాయించి మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ కు టికెట్ ఇవ్వడం పెద్ద సవాలుగా మారింది. భారీగా ప్రచారం చేసిన మహాకూటమికే విజయం దక్కుతుందని అందరూ అనుకున్నారు. కానీ అందరి అంచనాలను తారుమారు చేస్తూ 9వేల ఓట్లకు పైగా మెజారిటీతో ప్రతాపరెడ్డి ఘనవిజయం సాధించారు. ఈ విజయంతో ఆయన ఒక్కసారిగా వెలుగులోకి వచ్చారు.

**సవాళ్లు ఎన్నో..** స్వతహాగా మంచి వ్యక్తిగా.. మంచి నేతగా.. చురుకుతనం, ఉత్సాహం నిండి ఉన్న ప్రతాపరెడ్డి హయాంలో అభివృద్ధి కార్యక్రమాలు జరిగినప్పటికీ వాటిని ముందుకు నడిపేందుకు చాలా కష్టపడవలసి వచ్చింది. ఎందుకంటే ఆయన ఎమ్మెల్యేగా అధికారంలోకి వచ్చిన కొద్ది నెలలకే సెప్టెంబర్ 2న హెలికాప్టర్ ప్రమాదంలో ఆనాటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి మరణించడం, అదే సమయంలో విపరీతమైన వరదలతో రాష్ట్రం అల్లకల్లోలం కావడం, రోశయ్య, నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా మారుతుండడంతో అభివృద్ధి కార్యక్రమాలకు పెద్దగా అవకాశం లేకుండా పోయింది. మరోవైపు తెలంగాణ ఉద్యమం కూడా ఉధృతం కావడంతో రాష్ట్రం స్తంభించే పరిస్థితి ఏర్పడింది. ఇలాంటి దశలో కూడా కష్టపడి ప్రభుత్వ డిగ్రీశాల కళాశాల భవనం మంజూరు, పలు గ్రామీణ రహదారుల నిర్మాణం, తాగునీటి సమస్యలను తీర్చడం, విద్యుత్ సమస్యలపై దృష్టి సారించడం వంటి పలు కార్యక్రమాల ద్వారా ముందుకు సాగారు. అదేవిధంగా తెలంగాణ ఉద్యమంలో కూడా చురుకైన పాత్ర నిర్వహించి తనదైన ముద్ర వేశారు. అతని వ్యక్తిత్వంతో నియోజకవర్గ నలుమూలల గ్రామ గ్రామాన అభిమానులను సంపాదించుకున్నారు. ఇప్పటికీ చాలామంది అభిమానులు ఆయనను విపరీతంగా ఇష్టపడుతుంటారు. ఒక విధంగా వీరిని అభిమానులు అనేకంటే భక్తులు అంటే బాగుంటుందేమో. తరువాత ఎన్నికలలో తెలంగాణ రావడం, బీఆర్ఎస్ మంచి ఊపు మీద ఉండడంతో విజయం అంజయ్య యాదవ్ ను వరించింది. అయినప్పటికీ నిత్యం ప్రజల్లో ఉంటూ వారి సమస్యలు తెలుసుకుంటూ నాయకుడిగా పార్టీని నిలబెట్టే ప్రయత్నం చేశారు చౌలపల్లి ప్రతాపరెడ్డి.

**మలుపులు ఇలా..** ప్రతాప్ రెడ్డి రాజకీయ జీవితంలో తరువాత కాలంలో ఊహించని మలుపులు అభిమానులు చూశారు. 2018లో జరిగిన ఎన్నికలలోనూ కాంగ్రెస్ పార్టీ ప్రతాపరెడ్డిని నమ్మి టికెట్ ఇచ్చింది. కానీ దురదృష్టవశాత్తు ఆ ఎన్ని కలలో కూడా విజయం వరించలేదు. అయినప్పటికీ ఆయన నిరాశ చెందలేదు. కార్యకర్తలను నిరాశ చెంద నివ్వలేదు . ఇక్కడే ఆయన రాజకీయ జీవితం పోషించని మలుపు తిరిగింది. 2018 ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ ఆయనను పార్టీలోకి ఆహ్వానించింది. అప్పటికే పూర్తిగా అట్టడుగు దశకు చేరిన కాంగ్రెస్ ను వదిలి ఆయన బీఆర్ఎస్ లో కలిశారు. కానీ మూలాలన్నీ కాంగ్రెస్ లో ఉండడంతో ఆయన అవతలి పార్టీలో పూర్తిగా ఇమడ లేకపోయారు. మరోవైపు ఆయన అభిమానులకు కూడా ఆయన బీఆర్ఎస్ లో ఉండడం ఇష్టం లేదు. ఈ క్రమంలో 2023 ఎన్నికల ముందు స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయన ఇంటికి వెళ్లి మరి స్వయంగా పార్టీలోకి ఆహ్వానించారు. అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీల సమక్షంలో ఆయన పార్టీలో చేరారు. తిరిగి ఆయన సొంత గూటికి చేరడంతో అభిమానుల ఆనందానికి అంతులేదు. ఆయన రాజకీయ జీవితంలో మరో ప్రస్థానం ఇక్కడి నుంచి మొదలైంది.

**కింగ్ మేకర్గా..** 2023 అసెంబ్లీ ఎన్నికల్లో మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డిని కింగ్ మేకర్ గా అభివర్ణించొచ్చు. ఎందుకంటే ఆయన పార్టీని వీడిన లోటు బిఆర్ఎస్ లో స్పష్టంగా కనిపించడమే కాకుండా, ఆ పార్టీ అపజయానికి అది ప్రధాన కారణంగా మారింది. మరోవైపు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ విజయానికి అది ఎంతగానో దోహదం చేసింది. గ్రామ గ్రామాల్లో ఉత్సాహంగా తిరిగి తన తమ్ముడు వీర్లపల్లి శంకర్ ను గెలిపించాలని ఆయన విస్తృతంగా ప్రచారం చేశారు. ఒక విధంగా కాంగ్రెస్ విజయాన్ని ఆయన ఒక సవాలుగా స్వీకరించారు. దీనితో ఒక్కసారిగా కాంగ్రెస్ పార్టీ జాతకం మారిపోయింది. వీర్లపల్లి శంకర్ ను విజయం వరించింది. అందుకే ప్రతాపరెడ్డి షాద్ నగర్ అసెంబ్లీ రాజకీయాల్లో ఒక ప్రత్యేకమైన వ్యక్తిగా చెప్పవచ్చు. చిన్నపిల్లడి నుండి పెద్దల దాకా ప్రతాప్ రెడ్డి అంటే ఎంతో చెరగని అభిమానం ఆయన సొంతం చేసుకున్నారు. రాజకీయాల్లో సౌమ్యుడిగా ఆయనకు మంచి పేరు ఉంది. రెండుసార్లు ఎన్నికల్లో ఓడిపోవడానికి ప్రాసెస్ స్థాయిలో జరిగిన కుట్రల మూలంగానే ప్రతాపరెడ్డి ఓటమిపాలయ్యారని రాజకీయాల్లో మేధావులు అనుకుంటుంటారు. దీనికి నిదర్శనంగా ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం కూడా ప్రతాప్ రెడ్డి ఓటమికి దగ్గర చేసింది. అందుకే ఆయన పోటీ చేసిన ప్రతిసారి ఆయన వివరాలు ఆయన సన్నిహితుల వివరాలు ముందుగానే ప్రత్యర్థులకు తెలిశాయి. ఆయన అనుచరుల వద్ద భారీగా డబ్బులు కూడా ఎన్నికల అధికారులు పట్టుకున్న సందర్భాలు ఉన్నాయని పార్టీలో ఇప్పటికి చెప్పుకుంటారు. నైతికంగా చూస్తే ప్రతాప్ రెడ్డి ఇప్పుడు ఎమ్మెల్యేగా గెలిచారని ఆయన అభిమానులు అంటుంటారు. ఏ కపటం లేని ఇలాంటి దుర్మార్గాలు లేని ఒక మంచి వ్యక్తిగా రాజకీయాల్లో ప్రతాప్ రెడ్డి పేరుగాంచారు. అనేక మలుపులతో కూడిన ఆయన రాజకీయ ప్రస్థానంలో ముందు ముందు ఆయన ఉన్నత పదవులను చేపట్టాలని, అభిమానులను సంతోష పెట్టాలని కోరుకుంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తోంది హలో షాద్ నగర్..

# మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని స్వయం శక్తితో ఆర్థికంగా ఎదగాలనేదే ప్రభుత్వ లక్ష్యం: పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని స్వయం శక్తి తో ఆర్థికంగా ఎదగాలనేదే ప్రభుత్వ లక్ష్యం అని పీఏసీ చైర్మన్ శేర్లింగంపల్లి శాసనసభ్యులు గాంధీ పేర్కొన్నారు. మహిళ శక్తి వేడుకలలో భాగంగా వివేకానంద నగర్ లోని గాంధీ క్యాంపు కార్యాలయంలో జరిగిన కూకట్పల్లి పట్టణ మహిళా సమాఖ్య సర్కిల్- 24 పరిధిలోని కూకట్పల్లి (పార్ట్), వివేకానంద నగర్ ,హైదర్ నగర్ ,ఆల్విన్ కాలనీ డివిజన్ల పరిధిలోని స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు, సభ్యులతో జరిపిన సమావేశంలో డీసీ గంగాధర్, కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు, ప్రాజెక్టు ఆఫీసర్ రాజశేఖర్ తో కలిసిఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ వడ్డీ లేని రుణాలు 2023-24 మరియు 2024-25 (2023 నుండి 2025 వరకు ఎంపిక అయిన 1447 ఎస్ హెచ్ జి సంఘాల కు రెండు కోట్ల ఎనభై లక్షల ముప్పై ఆరు వేల ఏడువందల తొంభై రూపాయల మంజూరు అయినవని, వడ్డీ లేని రుణాలు మంజూరు అయినవని , లోన్ ప్రమాద భీమా లభిస్తుందని,మహిళ శక్తి స్కిమ్ చాలా గొప్ప స్కీమ్ ని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోటిమంది మహిళలను కోటీశ్వర్లు చేయడమే ధ్యేయంగా పనిచేస్తున్నారని తెలియచేసారు. మహిళ శక్తి స్కిమ్ కింద 1. పెట్రల్ బంక్ 2. ఎలక్ట్రికల్ బస్,3. సోలార్ యూనిట్స్, 3.కిచెన్,4.క్యాటరింగ్ మొదలగు



వాటిలో లబ్ది పొందవచ్చని గ్రూప్ సభ్యులకు 1 నుండి 20 లక్షల వరకు రుణ సదుపాయం కలదు అని, వ్యక్తిగత రుణాలు 3 లక్షల నుండి 3.50 లక్షల వరకు లభించును అని,బ్యాంక్ లింకేజీ ద్వారా రుణాలు పొందవచ్చునని తెలియచేసారు.
ఆర్హత గల ప్రతి మహిళ ను((18 సంవత్సరాల నుండి 60 సంవత్సరాలు లోపు) గ్రూపు లో చేర్చాలి అని , గ్రూపు లను బలోపేతం చేయాలని, మలేరియా మరియు డెంగ్యూ నివారణ చర్యలు అవగాహనా ఐ ఈ సి క్యాంపులను నిర్వహించాలని చైర్మన్ గాంధీ అన్నారు.ప్రతి ఒక్క మహిళా కూడా స్వయం సహాయక సంఘాలలో చేరి ప్రభుత్వం అందిస్తున్నటువంటి సంక్షేమ పథకాలతో పాటు ఆర్థికంగా ఎదగడానికి బ్యాంకుల ద్వారా రుణాలు సదుపాయం పొంది అభివృద్ధి చెందాలి అని, ప్రభుత్వం ద్వారా వచ్చిన ప్రతి అవకాశాన్ని ప్రతి ఒక్క మహిళలు కూడా అందిపుచ్చుకుని, ఆర్థికంగా బలోపేతం కావాలని, మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని చెప్పారు. స్వయం శక్తి తో ఆర్థికంగా ఎదగాలనే సంకల్పంతో ఆర్థిక చేయుతనదించేందుకు గొప్ప పథకం మహిళ శక్తి పథకం అని తెలియచేసారు. మహిళల జీవితాలలో వెలుగులు నింపుతాం అని, వ ం వి ా ళ సాధికారికథకు కృషి చేస్తానని,మహిళ సోదరీమణులకు అన్ని విధాలుగా అండగా ఉంటానని, ఏ చిన్న సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తా నని చైర్మన్ గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవ రెడ్డి, దొడ్ల రామకృష్ణ గౌడ్,పోతుల రాజేందర్ ,ఎండి ఇబ్రహీం, చంద్రమోహన్ సాగర్ , సి ఓ లు పాపయ్య గౌడ్, ముస్తఫా , సుజాత మరియు స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు మరియు సభ్యులు మహిళలు పాల్గొన్నారు.

# హైడ్రాతో రియల్ ఎస్టేట్ సర్వనాశనం

**● ఎల్ఆర్ఎస్ నిబంధనలను సవరించాలి ● పదివేల రూపాయలు కట్టిన ఎల్ఆర్ఎస్ పై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి ● ప్రభుత్వం నూతన రిజిస్ట్రేషన్ కార్యాలయాలను నిర్మించాలి**

**● తెలంగాణ జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ సామాజిక ఉద్యమకారుడు, సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షుడు పంతంగి వీరస్వామి గౌడ్**

**(సూర్యాపేట, టౌన్ జులై 07):** రాష్ట్ర ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ నిబంధనలను సవరించి ప్రతి ఒక్కరూ ఎల్ఆర్ఎస్ చేయించుకునేలా మార్గదర్శకాలు విడుదల చేయాలని తెలంగాణ జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ సామాజిక ఉద్యమకారుడు, సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షుడు, పంతంగి వీరస్వామి గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీసు లో జరిగిన సమావేశంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎల్ఆర్ఎస్ చేసుకునేందుకు బఫర్ జోన్ ను 30 మీటర్ల నుండి 200 మీటర్ల వరకు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం వల్ల ఎన్నో ఏళ్ల క్రితం స్థలాలు కొనుక్కున్న వాటికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ప్రభుత్వం ఎల్ ఆర్ ఎస్ పై పునర్ ఆలోచించి పాత నిబంధనలను కొనసాగించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఎల్ఆర్ఎస్ ప్రజలకు పెనుభారంగా మారిందని ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు. గతంలో ఆన్లైన్లో ప్లాట్ లకు ఎల్ ఆర్




ఎస్ కోసం 10,000 రూపాయలు చెల్లించిన నేడు ఆన్లైన్లో ఆప్షన్లు లేకపోవడంతో ఎంతోమంది తీవ్ర మనోవేదన గురవుతున్నారన్నారు. ప్రభుత్వ అధికారుల తప్పిదం వల్లనే ఆన్లైన్ లో ప్రైవేటు భూములు కూడా నిషేధిత భూముల జాబితాలో రావడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు వివరించారు. ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన జీవోను సవరించాలని కోరారు. ప్రస్తుతం సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ఆన్లైన్ లో సర్వర్ మోరయించడంతో గంటల తరబడి ప్రజలకుఎదురుచూపులు తప్పడం లేదన్నారు. ప్రభుత్వం తీసుకున్న హైడ్రా నిర్ణయంతో రియల్ ఎస్టేట్ రంగం ఒక్కసారిగా కుప్పకూలి కుదైందని, రియల్ ఎస్టేట్ వ్యాపారం పై ఆధారపడ్డ ఎంతోమంది జీవితాలు అందాకారంలోకి నెట్టి వేయబడ్డాయినీ వాపోయారు. హైడ్రా వల్ల తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మధ్యతరగతి ప్రజలు ప్లాట్లు కొనే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. ఒక ఎకరం లోపు వ్యవసాయేతర ఇండ్ల ప్లాట్లకు పట్టాదారు పాస్ పుస్తకాల మీద నాలా కన్వర్షన్ కింద రిజిస్ట్రేషన్ అయ్యేటట్టు ప్రభుత్వం నూతన జీవో అమలు చేయాలి. అవసరమైతే ఎకరానికి 50,000 లేదా లక్ష రూపాయలు టాక్స్ కట్టించుకోనైనా ప్రభుత్వం వ్యవసాయేతర



ఇండ్ల ఫ్లాట్లకు నాల కన్వెన్షన్ మీద రిజిస్ట్రేషన్ అయ్యేటట్టు నూతన జీవో అమలు చేయాలి. అని పంతంగి వీరస్వామి గౌడ్ చెప్పుకొచ్చారు. సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో నూతన భవనాలు నిర్మించాలని అన్నారు. వెంటఈ కార్యక్రమంలో రియల్ ఎస్టేట్ పట్టణ అధ్యక్షుడు జలగం సత్యం గౌడ్, రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ జిల్లా గౌరవ సలహాదారుడు దేవత్ కిషన్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్న శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కోశాధికారి పాల సైదులు, జిల్లా ఉపాధ్యక్షుడు మహంకాళి ప్రణీత్, జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.కె బాబా, జిల్లా ఉపాధ్యక్షుడు, కోడి లింగయ్య, మద్దిరాల సతీష్, జిల్లా కార్యదర్శి ఖమ్మం పాటి అంజయ్య గౌడ్, పట్టణ గౌరవ రహదారుడు మాదిరెడ్డి గోపాల్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు ఐతగాని మల్లయ్య గౌడ్, ఆకుల మారయ్య గౌడ్, పట్టణ కార్యదర్శి గిరీశం, పట్టణ ఉపాధ్యక్షుడు బానోతు జానీ నాయక్, పట్టణ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి వెంకన్న, పట్టణ ఉపాధ్యక్షుడు పట్టేటీ కిరణ్,జిల్లా ఉపాధ్యక్షుడు కిషోర్ కుమార్, నరేష్ సారగండ్ల కోటేష్ రాపర్తి జానయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలకు స్మార్ట్ టీవీ, సౌండ్ సిస్టం బహుకరణ

**నరసింహుల పేట జులై 7:** మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల బోడ్కాతండ పూర్వ విద్యార్థులు బానోతు చంద్రశేఖర్ పాఠశాలకు స్మార్ట్ టీవీ ని బహుకరించారు. అలాగే బాదావత్ బాలాజీ పాఠశాలకు సౌండ్ సిస్టం ను బహూకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మండల విద్యాశాఖ అధికారి బి రామ్మోహన్ రావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరుతూ బోడ్కాతండ పాఠశాలకు స్మార్ట్ టీవీ ని, సౌండ్ సిస్టం ను బహుకరించిన చంద్రశేఖర్ మరియు బాలాజీ లను అభినందించారు. ఈ కార్యక్రమానికి హాజరైనటువంటి పి ఆర్ టి యు టీఎస్ నరసింహులపేట మండల శాఖ అధ్యక్షులు ఎర్ర పూర్ణచందర్ .ప్రధాన కార్యదర్శి శ్రీ కొండా సంజీవ దాతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి మహిపాల్ రెడ్డి ఉపాధ్యాయులు కరుణాకర్ రెడ్డి , వినోద్ కుమార్, అంగన్వాడీ టీచర్ సునిత, తండా పెద్దలు భూక్య భద్రు ,వీరు నాయక్, రాందాస్, సురేష్, బాలు, తిజోరి, కమిలి,సంత్రి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ మంత్రి

**మహబూబాబాద్ జిల్లా జూలై 7:**మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ కాలికి శాస్త్ర చికిత్స చేయించుకొని విశ్రాంతి తీసుకున్నారు. హైదరాబాదు నుండి మహబూబాబాద్ కి వచ్చిన సందర్భంగా కురవి మండల కేంద్రంలోని భద్రకాళి సమేత శ్రీ వీరభద్ర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసినారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు బజ్జూరి పిచ్చిరెడ్డి,మాజీ ఎంపిపి పద్మ రవినాయక్,కురవి దేవాలయ మాజీ చైర్మన్ రాజు నాయక్,బొడ శ్రీను నాయక్,బండ బిక్షం రెడ్డి,అల్లూరి కిషోర్ వర్మ,బాదే నాగయ్య,అర్జున్ చౌహన్,భద్రు,సూరయ్య,గంగాధర్ రెడ్డి,బోజు నాయక్ ,బొమ్మకంటి వెంకట్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయుల కుటుంబాలకు మాజీ ఎంపీపీ రవీందర్ యాదవ్ పరామర్శ



**కేశంపేట, జులై 07:** రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలం అల్వాల గ్రామంలో మద్దూరి హంసమ్మ దశదిన కర్మలో పాల్గొని నివాళులు అర్పించిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వై. రవీందర్ యాదవ్ గారు. అనంతరం ఇటీవల మరణించిన ఆలూరి యాదమ్మ కుటుంబానికి ఆర్థిక సహాయం చేశారు. వారి వెంట బీఆర్ఎస్ నాయకులు తిర్మల్ రెడ్డి శ్రీనివాస్, సుధాకర్, రాజు తదితరులు ఉన్నారు.

# కూకట్పల్లి నియోజకవర్గ అభివృద్ధి నిరంతరం శ్రమిస్తున్న...

**● కూకట్పల్లిలో నెలకొన్న సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించా...**

**● టిపిసీసీ ఉపాధ్యక్షులు, కూకట్పల్లి కాంగ్రెస్పార్టీ ఇంచార్జి బండిరమేష్...**

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లి నియోజకవర్గం అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్నట్లు కూకట్పల్లి కాంగ్రెస్పార్టీ ఇంచార్జి, టిపిసీసీ ఉపాధ్యక్షులు బండిరమేష్ పేర్కొన్నారు. సోమవారం మూసాపేట ఆంజనేయనగర్ లోని కాంగ్రెస్పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూకట్పల్లి నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించి ప్రజలు ప్రధానంగా ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తున్నట్లు తెలియజేశారు. అలాగే ప్రధాన సమస్యలను సీఎం దృష్టికి, ప్రభుత్వ పెద్దలు, అధికారుల దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా కూకట్పల్లి జేఎన్టీయు రోడ్డు, గోద్రేజ్ జంక్షన్ వద్ద ట్రాఫిక్ సమస్య తీవ్రతను దృష్టిలో ఉంచుకునిఅండర్ గ్రౌండ్ బైస్ వంతెనతోపాటు స్కైవేలను ఏర్పాటు చేయాలని, జేఎన్టీయూ నుంచి హైటెక్ సిటీ వరకు 6 కిలోమీటర్ల వరకు మెట్రో రైల్ లేక లైట్ రైల్ నిర్మాణం చేపట్టాలని సీఎం రేవంత్రెడ్డికి ప్రతిపాదిస్తూ లేఖ రాయడం



జరిగిదని చెప్పారు. కాంగ్రెసపోర్ట్ ఇంచార్జ్, టిపిసిసి ఉపాధ్యక్షులు బండరమేష్ అన్నారు. నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించి ప్రజలు ప్రధానంగా ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం సీఎం దృష్టికి, ప్రభుత్వ పెద్దలు, అధికారుల దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా కూకట్పల్లి జేఎన్టీయు రోడ్డు, గోద్రేజ్ జంక్షన్ వద్ద ట్రాఫిక్ సమస్య తీవ్రతను దృష్టిలో ఉంచుకుని అండర్ గ్రౌండ్ బైస్ వంతెనతోపాటు స్కైవేలను ఏర్పాటు చేయాలని, జేఎన్టీయూ నుంచి హైటెక్ సిటీ వరకు 6 కిలోమీటర్ల వరకు మెట్రో రైల్ లేక లైట్ రైల్ నిర్మాణం చేపట్టాలని సీఎం రేవంత్రెడ్డికి ప్రతిపాదిస్తూ లేఖ రాయడం జరిగిదని చెప్పారు. అదేవిధంగా కేపీహెచ్బి కాలనీ 5వ ఫేజ్ వద్ద గత ప్రభుత్వ హయాంలో గుర్తించి శంకుస్తావన చేసిన స్థలంలో వంద వడకల ఆసుపత్రి నిర్మాణానికి నిధులను మంజూరు చేసి, పేద, మధ్యతరగతి ప్రజలకు ప్రభుత్వ వైద్యాన్ని అందుబాటులోకి తీసుకురావాలని సీఎంను కోరినట్లు బండి రమేష్ తెలిపారు. ఖైత్లాపూర్ వద్ద నిర్మించి సిద్ధంగా ఉన్న 144 డబుల్ బెడ్రూం ఇళ్ళను అర్హులైన పేదలకు అందించాలని, ప్రభుత్వం కేపీహెచ్బి ఫోర్త్ ఫేజ్ వద్ద ఉన్న ఆర్టీవో కార్యాలయం ఇరుకు రోడ్డులో ఉన్నందున స్థానికులతోపాటు వాహన దారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న దృష్ట్యా కార్యాలయానికి ప్రభుత్వం స్థలం కేటాయించి ఇక్కడి నుంచి ప్రస్తుత కార్యాలయాన్ని తరలించాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళడం జరిగిందన్నారు.బబ్బుగూడలోని పశువుల మార్కెట్ పలంలో ప్రభత్వ నిర్యాసంమలటుడు కేటాయంచాలని దీని గాగా గుబబ్బుగూడలోని పశువుల మార్కెట్లలంలో ప్రభుత్వ విద్యాసంస్థల ఏర్పాటుకు కేటాయంచాలని, దీని ద్వారా ఈ ప్రాంతంలోని పేద, మధ్యతరగతి విద్యార్థులకు ప్రభుత్వ ఉన్నత విద్య అందుబాటులోకి వస్తుందని సీఎంకు లేఖద్వారా తెలియజేసినట్లు కాంగ్రెస్పార్టీ ఇంచార్జి బండిరమేష్ అన్నారు. అదేవిధంగా కూకట్పల్లి నియోజకవర్గంతో దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి ఉన్నత స్థాయి కమిటీ ఏర్పాటు చేయాలని కోరడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున సమస్యలను పరిష్కరించడానికి కాంగ్రెస్పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేస్తున్నారని, ఇంకా ఏమైనా సమస్యలు తమ దృష్టికి తీసుకువస్తే సీఎం, మంత్రులు, అధికారుల దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించడం జరుగుతుందనీ బండి రమేష్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ కాంగ్రెస్థాన కార్యదర్శి కొప్పిశెట్టి దినేష్కుమార్, సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర్రావు, మాజీ వైస్చైర్మన్ ఎం. లక్ష్మయ్య, గంధం రాజు, అరవింద్ర రెడ్డి, పిడికిటి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యం

● తుగ్గలి మండలంలో సుపరిపాలనలో తొలి అడుగు



**పత్తికొండ తుగ్గలి జూలై 07:-** కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని, అందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారని పత్తికొండ ఎమ్మెల్యే కే.ఈ. శ్యామ్ కుమార్ అన్నారు. సోమవారం కర్నూలు జిల్లా తుగ్గలి మండలం కడమకుంట్ల గ్రామంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, శాసనసభ సభ్యులు కే.ఈ. శ్యామ్ కుమార్ “సుపరిపాలనలో తొలి అడుగు” కార్యక్రమంలో పాల్గొని, ప్రజలకు పథకాలను వివరించి, అభివృద్ధి ప్రణాళికలను తెలియజేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ పూర్తి చేసేందుకు చంద్రబాబు నాయుడు పూర్తిస్థాయిలో కృషి చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులుతుగ్గలి నాగేంద్ర, గ్రామ నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఫిర్యాదుదారులకు నాణ్యమైన పరిష్కారం అందించండి

● జాయింట్ కలెక్టర్ అదితి సింగ్



**కడప జులై 07 :-** పీజీఆర్ఎస్ కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం అందించాలని జాయింట్ కలెక్టర్ అదితిసింగ్ అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సబా భవన్ లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్ అదితిసింగ్, డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరై ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ అదితిసింగ్ మాట్లాడుతూ ఫిర్యాదులకు అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలని సూచిస్తూ అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎస్డీసీ వెంకటపతి, మెప్మా పీడీ కిరణ్ కుమార్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు విస్తృత అవగాహన కార్యక్రమాలు



**కడప రూరల్ జూలై 07:-** కడప జిల్లా ఎస్.పి ఈ.జి అశోక్ కుమార్ ఆదేశాలమేరకు జిల్లా లోని విద్యార్థులు మంచి పౌరులుగా ఎదిగేలా పోలీస్ అధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం నగరంలోని ఊటుకూరు లో ఉన్న ముక్తియార్ విద్యా సంస్థల విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థి దశ నుండే క్రమశిక్షణతో అత్యున్నత స్థాయికి ఎదిగేలా భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ (ఎ.హెచ్.టి.యు) సి.ఐ జి.ఈదురు బాషా విద్యార్థులకు సూచించారు. విద్యార్థి దశ నుండే సమాజం పట్ల బాధ్యతాయుతంగా ఉంటూ మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు. బాగా చదువుకుని సమాజానికి, దేశానికి సేవ చేయాలని సి.ఐ సూచించారు. తల్లిదండ్రుల ఆశల్ని, ఆశయాలను నెరవేర్చేలా మీ వంతు కృషి చేసి విజయం సాధించాలని ఆకాంక్షించారు. దేశ భవిష్యత్తు విద్యార్థులపై, యువతపై ఆధారపడి ఉంటుందనే విషయాన్ని గుర్తుంచుకుని నడుచుకోవాలని సి.ఐ సూచించారు. అవగాహన కార్యక్రమం లో పోక్సో యాక్టు, పిల్లల భద్రత, బాల్య వివాహాలు, ఈవ్ టీజింగ్, డయల్ - 112, రహదారి భద్రత, సోషల్ మీడియా %డ% సైబర్ నేరాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఎ.హెచ్.టి.యు సి.ఐ ఈదురు బాషా తెలియజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఫిర్యాదుదారులకు చట్టపరిధిలో న్యాయం చేయండి

● జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్




**కడప జూలై 07:-** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు వచ్చిన ఫిర్యాదు దారులకు చట్ట పరిధిలో న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలోని పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో సోమవారం “ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక” ( పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం ) కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా ఎస్పీ జిల్లా నలు మూలల నుండి విచ్చేసిన ప్రజలతో ఎస్పీ ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలపై అక్కడికక్కడే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేసి సదరు ఫిర్యాదులపై చట్టపరంగా చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేశారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులకు పోలీసు సిబ్బంది ప్రశాంతంగా తమ సమస్యను వివరించడానికి సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో డి.టి.సి డీఎస్పీ అబ్దుల్ కరీం, మహిళా పి.ఎస్ డి.ఎస్పీ బాలస్వామి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలి

● రీ ఓపెన్ కేసులు పెండింగ్‌లో లేకుండా త్వరితగతిన పరిష్కరించండి: జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు జూలై 07:-** ప్రజల సమస్యలను వేగవంతంగా, నాణ్యతతో పరిష్కరిం చాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో “ప్రజా సమస్యల పరిష్కార వేదిక” (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ - పిజిఆర్ఎస్) కార్య క్రమంలో భాగంగా కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు. కాల్ సెంటర్ ఫీడ్ బ్యాక్ ద్వారా సమస్యల పరిష్కారంపై ప్రజల అభిప్రాయాలు తీసుకుంటున్నారన్నారు. ఇందుకు సంబంధించి కొన్ని మండలాల నుంచి ప్రజలు ఫిర్యాదులు చేశారన్నారు. ప్రజల నుండి సానుకూల స్పందన ఉండే విధంగా అధికారులు చర్యలు తీసుకుని సరిదిద్దుకో వాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అధికారులు ప్రజలతో బాగా మాట్లాడి, వారి సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేయాలన్నారు. పిజిఆర్ఎస్ కు




సంబంధించి రీఓపెన్ కేసుల మీద ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే, కర్నూలు వద్ద 22, పత్తికొండ ఆర్డీఓ వద్ద 19, కర్నూలు ఆర్డీఓ వద్ద 15, ఆదోని సబ్ కలెక్టర్ వద్ద 15 రీ ఓపెన్ కేసులు పెండింగ్ లో ఉన్నాయని వాటిని త్వరితగతిన పరిష్కరించాలన్నారు. రీ సర్వే కు సంబంధించి కర్నూలు సర్వే డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే వద్ద రీ ఓపెన్ కేసులు అత్యధికంగా ఉన్నాయని, వాటిని పరిష్కరించాలని సర్వే శాఖ ఏడి ని ఆదేశించారు. సిఎంఓ గ్రీవెన్స్ లకు సంబంధించి పెండింగ్ లో ఉన్న అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఆదోని సబ్ కలెక్టర్ వద్ద 10, పత్తికొండ ఆర్డీఓ వద్ద 5, కర్నూలు ఆర్డీఓ వద్ద 3, ,కలెక్టరేట్ ఏవో వద్ద 3, ఉద్యాన శాఖ, సర్వే ఏడి, డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్, డీపీఓ ల వద్ద ఒక్కొక్క అర్జీ చొప్పున పెండింగ్ లో ఉన్నాయన్నారు. సిఎంఓ గ్రీవెన్స్ లు పెండింగ్ ఉండకూడదని, ఎప్పటికపుడు పరిష్కారం చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. రానున్న 10 రోజుల్లో బిఎల్ఓ లను అపాయింట్మెంట్ చేసే విధంగా చర్యలు చేపట్టండి అని అధికారులకు సూచించారు. బిఎల్ఓ లు చాలా మంది బదిలీలు అయ్యారని, ఈసారి స్పెషల్ సమ్మరీ రివిజన్ ఉండదని , ఇంటెన్సివ్ రివిజన్ ఉంటుందని, రానున్న 10 రోజుల్లో ప్రతి పోలింగ్ బూత్ లో బిఎల్ఓ లను నియమించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఈఆర్ఓ లను ఆదేశించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పిడి చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు,జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# పి 4 ఫౌండేషన్ ద్వారా మరింత ఆర్థిక అభివృద్ధికి చర్యలు

**కడప జూలై 07:-** జిల్లా విజన్ యాక్షన్ ప్లాన్ పై సమగ్రంగా సమీక్షించేందుకు జిల్లా సచివాలయం లోని పి జి ఆర్ ఎస్ హాల్ నందు జిల్లా ఇంచార్జి మంత్రి మరియు రాష్ట్ర బీసీ సంక్షేమం మరియు చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత అధ్యక్షతన జిల్లా కలెక్టర్ డాక్టర్.శ్రీధర్ చెరుకూరి ఆధ్వర్యం లో నిర్వహించగా ప్రభుత్వ విప్ మరియు జమ్మలమడుగు శాసన సభ్యులు ఆదినారాయణ రెడ్డి, ప్రభుత్వ విప్ మరియు వై ఎస్ ఆర్ కడప శాసన సభ్యురాలు రెడ్డప్ప గారి మాధవి రెడ్డి,కమలాపురం శాసన సభ్యులు పుత్తా కృష్ణచైతన్య రెడ్డి..జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్,డి ఆర్ ఓ విశ్వేశ్వర నాయుడు, వివిధ శాఖల జిల్లా అధికారులు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, ఆర్ డి ఓ లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఇంచార్జి మంత్రి మాట్లాడుతూరాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్ ఉన్న నాయకుడు విజన్ 2020 సృష్టికర్త చంద్రబాబునాయుడు అని, 2047 నాటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం స్వర్ణాంధ్రప్రదేశ్ గా మారాలని కోరుకున్న విజనరీ నాయకుడు మన రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చి ఒక సంవత్సరం పూర్తి చేసుకున్నాం. ఒక ప్రక్క అభివృద్ధి, మరో ప్రక్క సంక్షేమ పథకాలు ప్రజలకు సంతృప్తి స్థాయిలో అందజేస్తున్నాం. స్థానిక వనరులను సద్వినియోగం చేసుకుంటూ.. సంపదను సృష్టించడం తోపాటు ఉద్యోగాలు సృష్టిస్తున్నా.. పి 4 అమలు కోసం ముఖ్యమంత్రి




చంద్రబాబునాయుడు ఆరు నెలలుగా క్షేత్ర స్థాయిలో విస్తృత సర్వే, సమాచారం సేకరించి, పి 4 ను తీసుకువచ్చారు. చంద్రబాబునాయుడు ఆలోచనలను విజయ వంతం చేసేందుకు.. అందరం కలిసికట్టుగా పని చేస్తే 100 శాతం విజయవంతం చేయొచ్చు, భావితరాల భవిష్యత్తు కోసం ముందడుగు వేద్దాం. ఒక గ్రామంలో పుట్టి అక్కడే చదివి తిరిగి విదేశాల్లో స్థిర పడినవారు ఉండవచ్చు.. ఉన్నత స్థానంలో ఉన్నవారు కావచ్చు.. వ్యాపార రంగంలోఉన్నవారు కావచ్చు. మనం బంగారు కుటుంబాల కోసం ఏదైతే సర్వే చేశామో అది గ్రామీణ స్థాయి నుంచి వారి అవసరాలు ఏంటి ? వాళ్ళని ఈ రంగాల్లోనూ ముందుకు తీసు కురావాలి ? అన్న ఉద్దేశ్యంతో చంద్రబాబు నాయుడు పి 4 విధానం పెట్టారన్న విషయం మన అందరికీ విధితమే. దేశానికి ఒక ఆదర్శ రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంను తీర్చి దిద్దేందుకు ప్రత్యేక ప్రణాళికను రూపొందించడం జరిగింది. బంగారు కుటుంబాలను ఎంపిక చేయడంతో పాటు ఈ బంగారు కుటుంబాలకు అవసరమైన సాయం అందించడానికి ముందుకు వచ్చే మార్గదర్శులను గుర్తించాలన్నారు. ఎంతో మంది స్థానికంగా ఉన్న వారి తో పాటు ఎన్ఆర్ ఐ లు వారి ఊర్లను అభివృద్ధి చేయడం కోసం ముందుకు రావడం శుభ పరిణామం అని, వీరి అందరి సహకారంతో పి4 సాధన కు చిత్తశుద్ధితో పని చేద్దామని తెలిపారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూవై ఎస్ ఆర్ కడప జిల్లా స్వర్ణాంధ్ర- 2047 కు జిల్లా లక్ష్యాన్ని చేరుకోవడానికి రానున్న ఐదేళ్లలో జిల్లాలో చేపట్టవలసిన అభివృద్ధిపై పక్కా ప్రణాళికతో ముందుకు సాగాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రతి సంవత్సరం 15% అభివృద్ధి రేటును పెంచుకుంటూ పోతే.. 2047 స్వర్ణాంధ్రప్రదేశ్ లక్ష్యాన్ని 100% సునాయాసంగా చేరుకోవచ్చని తెలియజేశారు. సమాజంలో పేదరికాన్ని సమూలంగా నిర్మూలించే లక్ష్యంతో.. రాష్ట్ర ప్రభుత్వం పి4 విధానాన్ని అమలు చేస్తోందన్నారు. ఈ పి4 ఫౌం డేషన్ ను ఒక సామాజిక బాధ్యతగా తీసుకుని.. జిల్లాలో సమర్థవంతంగా అమలు చేసేందుకు ప్రతి ఒక్క అధికారి, ప్రజాప్రతినిధి, సామాజిక వేత్త, విద్యార్థులు, వ్యాపార వేత్త ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.

# మాజీ సీఎం జగన్ ఒక విధి రౌడీలా మాట్లాడుతున్నాడు

● పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బిటెక్ రవి

● రెడ్డప్ప గారి శ్రీనివాసులు రెడ్డి

**కడప జూలై 07:-** గత మీ ప్రభుత్వంలో రప్పా రప్పా చేశారు కాబట్టే మీకు 11 సీట్లు ఇచ్చారు .ఆయన కూడా మిలో మార్పురాలేదు ఇప్పుడు కూడా అదే ఫ్యాక్షన్ సంస్కృతి అవలంబిస్తున్నారుమేము అధికారంలోకి వస్తే రప్పా రప్పా అంటున్నారు మీరు అధికారంలోకి వచ్చేది కలనే మీ విధ్వంస పాలన చుసిన తర్వాత కూడా అధికారంలోకి వస్తాం అనుకోవడం మీ భ్రమనే అని అన్నారు గత ఐదు ఏళు ళ మీరు విధ్వంస పాలనే చేశారు మీ తండ్రి సీఎంగా ఉన్నప్పుడు ని హయాంలో పని చేసిన ఐఎస్, ఐపీఎస్ అధికారులందరు కూడా జైలుకు వెళ్లారు. అని మా రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి మరియు రెడ్డప్ప గారి శ్రీనివాసులు రెడ్డి అన్నారు మాస్క్ అడిగిన పాపానికి డాక్టర్ సుధాకర్ ని కొట్టి చంపారు అలాగే అనేకమంది టీడీపీ నాయకులను,కార్యకర్తలను అక్రమ కేసులు పెట్టి వేదించారు. నన్ను కూడా అంత మోదించాలని కిడ్నాప్ చేసి ప్రవేట్ వ్యక్తులకు అప్పజెప్పారు మీడియాలో కథనాలు రావడం వల్లే నేను బయటపడ్డాను. అని అన్నారు ప్రజలు విధ్వంసం కోరుకోలేదు ప్రశాంత వాతావరణం కోరుకొంటున్నారు .రాష్ట్ర ప్రజలు అభివృద్ధి ,సంక్షేమం వైపు అడుగులు వేస్తున్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చుతాం ఇప్పటికే 80% పథకాలు అమలు



చేశాం. ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం ఇచ్చాం ఈ నెలలోనే అన్నదాత సుఖీభవ పథకం అమలు చేస్తున్నాం. అలాగే మహిళలలకు ఆగస్టు 15 నుంచి ఉచిత బస్సు సౌకర్యం కలిస్తున్నాం అని అన్నారు ఇప్పటికే సీఎం చంద్రబాబు ఏ పథకం ఎప్పుడు అమలు చేసేది తేదీలు కూడా ఇచ్చాడు .మన ప్రభుత్వం వచ్చి ఏడాది అయ్యింది ప్రజల్లోకి వెళ్ళండి ప్రజలకు మనం ఇస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అలాగే ప్రజలకు ఏయే సమస్యలు ఉన్నాయో ఇవ్వన్నీ ప్రజల్లోకి పోయి తెలుసుకోండి అని సీఎం చంద్రబాబు ఆదేశించారు. సీఎం చంద్రబాబు అదేశాలమేరకు మేము సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఇంటిఇంటి ప్రచారంలో ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు .కూటమి ప్రభుత్వం పరిపాలన బాగుంది అన్ని పథకాలు అందుతున్నాయి అని ప్రజలే అంటున్నారు. వచ్చే ఎన్నికల్లో జగన్ పోటీకి అనర్హుడు అవుతాడు ఆయన మీద ఉన్న కేసులే ఆయనను రాజకీయాల నుంచి దూరం చేస్తాయి. అని అన్నారు నాసిరకం మద్యం వల్ల గత వైసీపీ ప్రభుత్వంలో అనేకమంది చనిపోయారు ఇప్పుడు నాణ్యమైన మద్యం ఇస్తున్నాం ప్రజలు కూటమి ప్రభుత్వం అందిస్తున్న సుపరిపాలనను చూస్తున్నారు అని అన్నారు

# విశ్వేశ్వర్ రెడ్డి అసమర్థతో ఉరవకొండ వాసులకు తాగునీటి కష్టాలు: మంత్రి పయ్యావుల ఫైర్

- 30 ఏళ్ల తాగునీటి సమస్యకు 6 నెలల్లో పరిష్కారం
- నింబగల్లులో నీటి వ్యవస్థ నిర్వీర్యం
- అడుగు మేరకు పేరకు పోయిన మురికి
- వ్యవస్థను ప్రక్షాళన చేస్తా...
- ప్రతిభకు పట్టం, ఉరవకొండ ప్రజలు రాజనీతిజ్ఞులు





**ఉరవకొండ జులై 07:-** రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా కేవలం 6నెలల్లోనే తాగునీటి ప్రాజెక్టు పూర్తి చేసి ప్రజలకు నీరందించిన ఘనత తెదేపాకు దక్కుతుంది. జనవరి 1, 2025 తేదీన ప్రారంభించిన ఈ తాగునీటి జూలై 7వ తేదీన ఆరు నెలల్లోగా ముగించిన ఘనత మంత్రి పయ్యావుల కేశవ్ కు దక్కుతుంది. 30ఏళ్లుగా ఉరవకొండ పట్టణంలో తాగునీటి సమస్య నెలకొంది. అదుపు తప్పిన తాగు నీటి వ్యవస్థను పయ్యావుల కేశవ్ ప్రత్యేకత గాడిన పెట్టారు. ప్రజల తాగునీటి ఇబ్బందులు వర్ణనాతీతం. వారానికి ఒక మారు 15 రోజులకు ఒక మారు, నెలకు ఒక మారు నీటిని విడుదల చేసి ప్రజల ప్రజలు కడగండ్లు చూశారు దీనంతటికీ పూర్తి బాధ్యుడు విశ్వేశ్వర్ రెడ్డి అంటూ మంత్రి పయ్యావుల కేశవ్ ధ్వజం ఎత్తారు... ఐదు సంవత్సరాల క్రితం తాగునీటి పరిష్కారం కోసం అనేక పథకాలు రచించితే విశ్వేశ్వర్ రెడ్డి ఒక్క మీటరు పైపులైన్ వేయలేదని ఆయన ఆరోపించారు. దీంతో ప్రజలు ఇబ్బంది పడ్డారని మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు పీఏబిఆర్ డ్యామ్ నుంచి ఉదిరిపికొండ వరకు, అక్కడి నుండి ఉరవకొండ వరకు త్రాగునీటి సరఫరా చేసేందుకు రూ.22 కోట్ల వ్యయంతో పనులు ప్రారంభించారు. జనవరి 1వ తేదిన ఈ పనులు ప్రారంభించి కేవలం 6 నెలల్లోనే పనులు పూర్తి చేశారు. సోమవారం ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రారంభించారు. ప్రజల దాహార్తిని తీర్చే ఈ ప్రాజెక్ట్ ను పూర్తి చేయడం తనకు సంతోషంగా ఉందని మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు.. గతంలో ఈ ప్రాజెక్టు పూర్తి చేసేలా అన్ని పనులు చేశామని.. కానీ విశ్వేశ్వరరెడ్డి అసమర్థత నిర్లక్ష్యం వలన ప్రజలు ఇంతకాలం ఇబ్బందులు పడ్డారన్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి కీర్తిశేషులు రోశయ్య హయాంలో మూడో ట్యాంకు తాను నిర్మించానన్నారు. పీఏబీఆర్ నుంచి కౌకుంట్ల మీదుగా రోశయ్య ముఖ్యమంత్రి పాలనలో పైప్ లైన్ వేయించి ఆనాడు దాహార్తి తీర్చామన్నారు. ఎన్నికల్లో ఉరవకొండ ప్రజలకు ఇచ్చిన హామీ నిలబెట్టుకున్నానన్నారు. పీఏబీఆర్ సంపులో గత ఐదు సంవత్సరాలుగా ఏనాడు శుభ్రం చేయకపోగా ఒక్క అడుగు మేరకు మురుగు పేరుకుపోయిందన్నారు. తాను స్పందించి శుభ్రం చేయించానన్నారు. పూర్తిస్థాయిలో శుభ్రం చేయించడానికి రెండు మూడు నెలలు పడుతుందని కేశవ్ తెలిపారు. నింబగల్లు వద్ద నీటి వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యం : నింబగల్లు వద్ద నీటి వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమైందని కేశవ్ తూర్పారబట్టారు. అత్యవసర సేవల కోసం మైక్రో ఫిల్టర్లు తెప్పించినట్లు కేశవ్ పేర్కొన్నారు. మరో 15 రోజుల్లో నింబగల్లు నుంచి శుద్ధ జలం విడుదలవుతుందని. ప్రణాళిక సిద్ధం చేశాం రెడీ చేసాం అయితే పనిచేయలేని అసమర్థుడు విశ్వేశ్వర్ రెడ్డి అని దుయ్య బట్టారు. ఉరవకొండ ప్రజలు విజ్ఞులని కేశవ్ కొనియాడారు. పనిచేసే వ్యక్తులకు పట్టం కట్టారన్నారు. ఉరవకొండ ప్రజల అండదండలే తనకు కొండంత శ్రీరామరక్ష అని. అభివర్ణించారు. పరిశుభ్రత మీద దృష్టి సారించి, ఇల్లు ఇళ్ల పట్టాలు పంపిణీ పై తన ఫోకస్ ఉంటుందని పేర్కొన్నారు.ప్రజలకు సేవకుడిగా కూలి నెంబర్ వన్ గా పని చేస్తానని మంత్రి పయ్యావుల కేశవ్ కితాభిచ్చారు.

## శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల - సెయింట్ ఫ్రాన్సిస్ కాలేజ్ (యు ఎస్ ఏ) మధ్య విద్యా సహకార అవగాహన ఒప్పందం



**రాయచోటి జులై 07:-** రాయచోటి, అన్నమయ్య జిల్లా: శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల రాయచోటి తన విద్యా ప్రమాణాలను అంతర్జాతీయ స్థాయికి విస్తరిస్తూ, అమెరికాలోని ప్రఖ్యాత సెయింట్ ఫ్రాన్సిస్ కాలేజ్‌తో విద్యా, పరిశోధన, నైపుణ్య అభివృద్ధి రంగాలలో అవగాహన ఒప్పందం (ఎం ఓ యు) కుదుర్చుకుంది. ఈ కార్యక్రమంలో సెయింట్ ఫ్రాన్సిస్ కాలేజ్ ప్రతినిధులు జాన్ ఎడ్వర్డ్ క్రిస్టోఫర్ మరియు ఇన్నిస్ కర్టిన్, ప్రీతీ సింగాల్ పాల్గొని, "గ్రామీణ ప్రాంతంలో ఉన్న వంటి సంస్థ అంతర్జాతీయ ప్రమాణాల మేరకు విద్యను అందించడం ప్రశంసనీయం. ఈ ఒప్పందం ద్వారా విద్యార్థులకు ఉన్నత విద్య, పరిశోధన, శిక్షణ మరియు అంతర్జాతీయ ఉద్యోగ అవకాశాలపై విశేషంగా లాభం కలుగుతుంది," అని పేర్కొన్నారు. కళాశాల డైరెక్టర్ రాజ్ పుత్ మాట్లాడుతూ, "ఈ అవగాహన ఒప్పందం ద్వారా విద్యార్థులలో బహుళ నైపుణ్యాల వికాసం, పరిశోధనాత్మక దృక్పథం మరియు సాంకేతిక లోతైన అవగాహన ఏర్పడేలా ఉద్దేశించాం. డేటా సైన్స్, ఏఐ మిషన్ లెర్నింగ్, క్లౌడ్ కంప్యూటింగ్, బ్లాక్‌చెయిన్, సైబర్ సెక్యూరిటీ వంటి ఆధునిక విభాగాల్లో వర్క్‌షాప్‌లు, శిక్షణ శిబిరాలు, ప్రాజెక్టు మార్గదర్శనం చేపడతాం," అని తెలిపారు. అసిస్టెంట్ డైరెక్టర్ డా. ఎం. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ, "ఈ ఒప్పందం ఎస్ఎస్ఐటిసి విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాల మేరకు అధ్యయన మరియు పరిశోధన వాతావరణాన్ని అందించి, భవిష్యత్ ఉద్యోగ అవకాశాలపై మరింత ప్రభావం చూపుతుంది," అన్నారు. కళాశాల నాక్ బిం అక్రిడిటేషన్ మరియు అటానమస్ హోదా పొందిన నేపథ్యంలో ఈ ఒప్పందం మరో మైలురాయిగా నిలుస్తుందని, భవిష్యత్తులో మరిన్ని ప్రఖ్యాత విద్యాసంస్థలతో ఇటువంటి ఒప్పందాలను కొనసాగించేందుకు ఎస్ఎస్ఐటిసి కృషి చేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## యూనివర్సిటీ విద్యార్థుల సమస్యలు

- డబల్ ఇంజన్ సర్కార్ వెంటనే పరిష్కరించాలి
- పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల



**కడప జూలై 07:-** డాక్టర్ వైఎస్సార్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ విద్యార్థుల సమస్యల పరిష్కారానికి డబల్ ఇంజన్ సర్కార్ సత్వర చర్యలు చేపట్టాలని పీసీసీ అధ్యక్షురాలు షర్మిలారెడ్డి తెలిపారు. మంగళవారంకడప నగర శివార్లలోని ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ ఆవరణలో విద్యార్థులు చేస్తున్న ఆందోళనలో షర్మిలారెడ్డి పాల్గొని తమ సంఘీభావాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హైదరాబాదులో ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ కి డాక్టర్ వైఎస్సార్ ఏర్పాటు చేయగా, వెనుకబడిన రాయలసీమలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ యూనివర్సిటీని నెలకొల్పారన్నారు. గత ప్రభుత్వంలోనే జీవో నంబర్%-%42 ద్వారా యూనివర్సిటీలో లెక్చరర్స్, ప్రొఫెసర్ల పోస్టులను భర్తీ చేయుటకు నోటిఫికేషన్ ఇచ్చారన్నారు. ఆ పోస్టులను ఈ ప్రభుత్వం భర్తీ చేసి కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్చర్(సీఓఏ) పర్మిషన్ తీసుకోవాలన్నారు. ఈ పర్మిషన్ కోసం గతంలో అన్ని నివేదికలు పంపారన్నారు. కూటమి ప్రభుత్వం వైయస్సార్ అండ్ ఆర్కిటెక్ యూనివర్సిటీ పై కపట ప్రేమ చూపిస్తోందన్నారు. 2020, 2021, 2022 సంవత్సరాల్లో అడ్మిషన్ అయిన విద్యార్థులకు పది రోజుల్లో విద్యా సంవత్సరం పూర్తవుతుందని, ఆ మూడు బ్యాచ్‌ల విద్యార్థులకు ఇంతవరకూ సీఓఏ అనుమతి రాకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా అటు కేంద్రం, ఇటు రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను గుర్తించి తక్షణమే చర్యలు చేపట్టాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షురాలు విజయజ్యోతి, పార్టీ నేత తులసిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వ పాలన

- ప్రజా దర్బార్ కార్యక్రమంలో ప్రజల సమస్యలు అక్కడికక్కడే పరిష్కారం
- మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి





**రాయచోటి జూలై 07:-** రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమంమే ధ్యేయంగా ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు పాలన సాగుతోందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రాయచోటి పట్టణంలోని తమ క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలలో జరగని అభివృద్ధి కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కేవలం ఏడాది కాలంలోనే ముఖ్యమంత్రి ఎవరు కనివిని ఎరుగని రీతిలో రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో పరుగులు పెట్టించడం జరిగిందన్నారు. రాబోయే రోజులలో ఆంధ్రప్రదేశ్ ను స్వర్ణాంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దడం జరుగుతుందని ఇందుకు మనమందరం ప్రభుత్వానికి సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సందర్భంగా మంత్రి జిల్లా నలుమూలల నుంచి అధిక సంఖ్యలో వచ్చిన ప్రజల అర్జీలు స్వీకరించి వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఫోన్ చేసి అక్కడికక్కడే బాధితుల సమస్యలు పరిష్కరించడం జరిగింది. దీంతో అర్జీదారులు మంత్రి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఉపాధి హామీ పథకాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలి

- మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి





**రాయచోటి జూలై 07:-** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పండ్ల తోటల పెంపకానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం చిన్నమండెం మండలం, వండాడి పంచాయతీ హరిజనవాడ నందు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రైతుల పొలంలో మామిడి మొక్కలు నాటారుఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం పండ్ల తోటల పెంపకానికి అధిక ప్రాధాన్యతనిస్తోందన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా జాబ్ కార్డు కలిగి, ఐదు ఎకరాల లోపు భూమి ఉన్న రైతుల పొలంలో ఉపాధి హామీ పథకం ద్వారా మొక్కలు నాటిన రైతులకు వాటి సంరక్షణ కొరకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందన్నారు. రైతులందరూ ఉపాధి హామీ పథకం ద్వారా పండ్ల మొక్కల పెంపకం చేపట్టి ఆర్థిక అభివృద్ధి చెందాలన్నారు. జూలై 8వ తేదీన అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా ఉపాధి హామీ పథకం ద్వారా పండ్ల మొక్కల పెంపకాన్ని చేపట్టాలని డ్వామా పిడి ఆదేశించడం జరిగిందని ఆరోజు మంత్రివర్యులు అందుబాటులో ఉండకపోవడం వలన నేడు చిన్నమండెం మండలంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం జరిగిందని ఉపాధి హామీ పథకం ఎంపీడీవో, ఏపీఓలు తెలిపారు.

## దేవన్నపేటలో ఘనంగా ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ వేడుకలు





**హసన్‌పర్తి : జూలై 07:** హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం దేవన్నపేట గ్రామంలో ఎమ్మార్పీఎస్ కమిటీ, ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవాన్ని, ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదినం సందర్భంగా స్వీట్లు పంచిపెట్టారు. గ్రామ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు సందెల జగన్ చేతుల మీదుగా ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ చేశారు. ఆవిష్కరణ అనంతరం సందెల జగన్ మాట్లాడుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సారథ్యంలో తలపెట్టిన ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అణగారిన కులాల ప్రజలకు ఆత్మ గౌరవ ప్రతీకగా నిజమైన పండుగ రోజు అని అన్నారు. అలాగే హసన్ పర్తి మండల మాదిగ జర్నలిస్టు ఫోరం అధ్యక్షుడు సందెల రాజు పాల్గొని మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ సారథ్యంలో 30 సంవత్సరాలుగా ఏబిసిడి వర్గీకరణ సాధించు కొనుటకై అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప ఘనత ఎమ్మార్పీఎస్ ఉద్యమం అని మాదిగలంతా ఏకమై కలిసికట్టుగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్పి మండల అధ్యక్షుడు సందెల యాదగిరి, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు నందిపాక మొగిలి, ఎమ్మార్పీ మండల అధ్యక్షుడు నందిపాక అరవింద్, ఏమ్మర్పిఎస్ ప్రధాన కార్యదర్శి సింగారపు రాజేష్, కోశాధికారి కందుకూరి ప్రవీణ్, సందెల పౌల్, నందిపాక రాజు, రవీందర్, సురేష్ ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

## నవోదయ విద్యాలయాల్లో 6వ తరగతిలో ప్రవేశాలకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు

- ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు



**భూపాలపల్లి, జూలై 7:** సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అడ్మిషన్ల కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2026-27 విద్యా సంవత్సరానికి నోటిఫికేషన్ విడుదల చేసినట్లు తెలిపారు. చివరి తేది జూలై 29, 2025 వరకు ఉన్నట్లు పేర్కొన్నారు. జవహర్ నవోదయ విద్యాలయాల్లో 6వ తరగతిలో ప్రవేశం కోసం 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి ఆన్‌లైన్ దరఖాస్తుల్ని ఆహ్వానిలస్తున్నారని, ఈ నోటిఫికేషన్‌ను నవోదయ విద్యాలయ సమితి విడుదల చేసినట్లు తెలిపారు. దరఖాస్తు చేయు విద్యార్థులు https://navodaya.gov.in వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చునని ఆయన సూచించారు. **అర్హతలు** విద్యార్థులు జిల్లా స్థానిక నివాసితులై ఉండాలి. 2025-26 విద్యా సంవత్సరంలో 5వ తరగతి చదువుతూ ఉండాలి. 2014 మే 1 నుండి 2016 జూలై 31 మధ్య జన్మించినవారు మాత్రమే అర్హులు. ప్రభుత్వ / ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 3వ మరియు 4వ తరగతులు పూర్తిచేసి ఉండాలి. అన్ని పాఠశాలలకు సమాచారం అందించి విద్యార్థులు దరఖాస్తు చేయు విధముగా అవగాహన కల్పించాలని డీఈఓకు సూచించారు. **పరీక్షా నిర్వహణ తేదీ:** డిసెంబర్ 13, 2025 విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, ఉత్తమ విద్యా బోధన కలిగిన నవోదయ విద్యాలయాల్లో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. సమాచారం కొరకు 9110782213,7993263431హెల్ప్ లైన్ నంబర్ల కు కాల్ చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జవహర్ నవోదయ కళాశాల ప్రిన్సిపాల్ పూర్ణిమ, .డీఈఓ రాజేందర్, నవోదయ కళాశాలమాథ్స్ ఉపాధ్యాయులు సురేష్, లిబ్రేరియన్ లక్ష్మా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మొక్కల పెంపకం మన బాధ్యత కాదా

ఇమొక్కలు నాటడం, సంరక్షించడం నిత్యకృత్యంగా కావాల్సిన కార్యక్రమాన్ని ప్రజలు మరిచి పోయారు. గతంలో చెరువుల,పొలంగట్లు, ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటడం విధిగా భావించేవారు. రైతులు నిత్యం ఏదో ఒక మొక్కను నాటుతూపచ్చదనానికి పాటుపడేవారు. కానీ కాలం మారింది. ప్రజల జీవన విధానం మారింది. దీంతో పర్యావరణ రక్షణకు అవసరమైన మొక్కలను పెంచడం మానేశారు. దీనికితోడు వెనకటికి పెంచిన మొక్కలను తెగనమ్ముతున్నారు. దీంతో గ్రామాలన్నీ ఎడారులుగా మారుతు న్నాయి. మొక్కలు పెంచడం కూడా ప్రభుత్వానిదే బాధ్యత అన్నట్లుగా తయారయ్యింది.ఇందులో తమ ప్రమేయం లేదన్నట్లుగా ప్రజలు మిన్నకుండిపోతున్నారు. వాతవరణ ప్రతికూలతలు అనుభవంలోకి వస్తున్నా..మొక్కలను పెంచడం, చెరువులను సంరక్షించడం వంటి పనులు మానేశారు. సముద్రతీరంలో ఉండే మడ అడవులను కూడా ధ్వంసం చేసిన చరిత్రకొందరిది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ప్రజలు మొక్కల పెంపకంపై పెద్దగా శ్రద్ధ చూపడం లేదు. అడవుల నరికివేత కారణంగా గ్రామాల్లో కోతులు స్వైర విహారం చేస్తున్నాయి. పంటలను నాశనం చేస్తున్నాయి. దీంతో పంటలను కాపాడుకునేందుకు రైతులు నానా తంటాలు పడుతున్నారు. మొక్కలు పెంచితే కొతులు వస్తాయని కొత్త సిద్ధాంతం ఇప్పుడు వల్లె వేస్తున్నారు. దీంతో పొలంగట్ల వద్ద కూడా ఉన్నచెట్లు మాయం అవుతున్నాయి. అడవులతో పాటు, కొండలు,గుట్టలను కూడా నేలమట్టం చేసేస్తున్నారు. దీంతో పర్యావరణ విధ్వంసం జరుగుతున్నా పట్టించుకోవడం లేదు. ఈ కక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవం సోమవారం నుంచి మొదలు అయ్యింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అటవీశాఖ మంత్రి కొండా సురేఖతో కలిసి హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్‌లో అధికారికంగా ప్రారంభించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనూ హరితహారం విరివిగా చేపట్టారు. ఎవు కార్యక్రమం చేపట్టినా మార్పు రావడం లేదు. ఎందుకంటే ఉద్యమంగా మొక్కల పెంపకం సాగితే తప్ప మార్పు కనిపించదు. ఇకపోతే వన మహోత్సవానికి అటవీశాఖ అధికారులు నెల రోజుల నుంచి తీవ్ర కసరత్తు చేస్తున్నారు. ఇతర శాఖల ఉన్నతాధికారుల సమన్వయంతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని విజయ వంతంగా పూర్తిచేయాలని ప్రణాళికలు రూపొందించారు. వర్షాలు కురుస్తున్న ప్రాంతాల్లో మొక్కలు నాటే నాటేందుకు సిద్ధమయ్యారు. ఈ ఏడాదిలో వనమహోత్సవంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 18.02 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. గతంలో మాదిరిగా కాకుండా నాటిన ప్రతి మొక్కను బతికించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ముందస్తు ప్రణాళికలు తయారు చేశారు. ముఖ్యంగా నాటిన మొక్కలకు నీటి సదుపాయం విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని భావిస్తున్నారు. గతంలో నాటిన మొక్కలు చనిపోతే వాటి స్థానంలో కొత్త మొక్కలు నాటేవారు. ఒకప్పుడు ఎక్కడ చూసినా వేప, తుమ్మ, మామిడి, మర్రి,రావి ఈత వంటి చెట్లు ఎక్కడపడితే అక్కడ దర్శనం ఇచ్చేవి. కానీ కాలక్రమంలో ఉన్నవి నరికివేయగా, కొత్తగా మొక్కలునాటే పద్ధతని ప్రజలు మరచిపోయారు. ఇరు తెలుగు రాష్ట్రాల్లో అను వృక్ష జాతులకు చోటు లేకుండా చేశాయి. కలుపు మొక్కలు, విదేశీ జాతులను తొలగించి, కొత్తగా మళ్లీ మన నేలలలకు అనువైన మనజాతి మొక్కలను నాటాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సాంప్రదాయ స్థానిక మొక్కలను పునరుద్ధరించడానికి, బదులు ఏటా నిర్లక్ష్యం చేస్తున్నారు. కలప, అటవీ పండ్లు, అటవీ పూల జాతులు, వివిధ రకాల వెదురు జాతులను నాటాలని ప్రణాళిక రూపొందించినా అమలు కావడం లేదు. ఇకపోతే తెలంగాణలో రైతులకు వ్యక్తిగత ఆదాయానిచ్చే పండ్ల మొక్కలు పెద్ద ఎత్తున నాటేందుకు పంపిణీ చేస్తున్నారు. ఇంటి ఆవరణంలో పెంచే మొక్కలకు ప్రాధాన్యత ఇవ్వనున్నారు. ప్రధానంగా పండ్ల మొక్కలను ఎక్కువగా పంపిణీ చేయనున్నారు. ప్రభుత్వ స్థలాల్లో పూల మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకో నున్నారు. జూలై, ఆగస్టు మాసాల్లో మొక్కలు నాటే లక్ష్యం పూర్తి చేస్తేనే, వర్షాకాలం పూర్తయ్యేనాటికి నాటిన మొక్కలు దాదాపు 90 శాతంకు పైగా బతుకుతాయని అటవీ అధికారులు అంచన వేస్తున్నారు. ఈ సారి వంద శాతం మొక్కలు నాటాలని టార్గెట్ పెట్టుకున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. నాటే మొక్కలను ఇతర ప్రాంతాల నుంచి తీసుకొచ్చి నాటకుండా అదే గ్రామంలో వన నర్సరీల ద్వారా పెంచిన మొక్కలు నాటే అలవాటును ప్రజల్లో ప్రోత్సహించడం అవసరం. మొక్కలు నాటే కార్యక్రమం, వాటిని పెంచేందుకు స్థానిక ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రకృతి ప్రేమికులను భాగస్వాములుగా కాలవాల్సి ఉంది. ప్రతి ఒక్కరు మొక్కలు నాటే విధంగా ప్రజలకు అవగాహన కల్పించే




కార్యక్రమాలు చేపట్టాలి. ఇంటి పేరట్లో గులాబీ, మందార, సీతాఫలం, జామ, ఉసిరి, అల్లనేరేడు, మునగ, కానుగ, తులసి, ఈత మొక్కలతో పాటు– పలు ఔషద మొక్కలు, పూల మొక్కలను పంపిణీ చేసి ప్రజలు పెంచేలా చేయాలి. పూల మొక్కలను ప్రభుత్వ స్థలాలు, రహదారులకు ఇరువైపులా, పొలం, చెరువు గట్లు–, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేటు సంస్థలు, పరిశ్రమలు, కమ్యూనిటీ కేంద్రాలు, వైద్య శాలలు, అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేటు– పాఠశాలలు, కళాశాలల ఆవరణల్లో వివరివిగా నాటాలి. ముఖ్యంగా విద్యార్థులను మొక్కలు నాటేలా కార్యక్రమం చేపట్టాలి. ఈత, తాటి, వేప, చింత, కుంకుడు మొక్కలు నాటించేందుకు ఏటా చర్యలు చేపట్టాలి. పెద్ద ఎత్తున మొక్కలు నాటిన వారిని గుర్తించి ప్రోత్సాహకాలు ఇవ్వడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేయవచ్చు. ఇకపోతే తెలంగాణలో వనమహోత్సవంలో గ్రామిణాభివృద్ధి శాఖ ఇతర శాఖల కంటే ఎక్కువ మొక్కలు నాటనుంది. ఈ శాఖ పరిధిలో 7 కోట్ల మొక్కలు నాటేందుకు లక్ష్యంగా పెట్టుకుంది. ఇప్పటి వరకు 2.30 కోట్ల మొక్కలు నాటేందుకు కావాల్సిన గుంతలను సిద్ధం చేసి ఉంచారు. ఇంటింటికి ఆరు మొక్కల చొప్పున మొక్కలు పంపిణీ చేయనున్నారు. ఆగస్టు చివరి నాటికి మొక్కలు నాటే కార్యక్రమాన్ని పూర్తి చేయాలని ఆ శాఖ మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. ఈ సారి తాటి, ఈత మొక్కలు నాటేందుకు పెద్దపీట వేశారు. అత్యధికంగా ఈ సంవత్సరం 25 లక్షల మొక్కలు తాటి, ఈత మొక్కలు నాటనున్నారు. అంతే కాకుండా రైతులకు వ్యక్తిగతంగా ఆదాయాన్ని సమకూర్చే పండ్లతోటల మొక్కలు నాటేందుకు తొలి ప్రాధన్యత కల్పించారు. 22 వేల ఎకరాల విస్తీర్ణంలో మొక్కలు పెంచనున్నారు. ప్రజల్లో చైతన్యం తీసుకుని వచ్చేందుకు గ్రామాల వారీగా కార్యక్రమలు చేపడితే మంచి ఫలితం ఉంటుంది. తెలుగు రాష్ట్రాల్లో ఇందుకు కార్యచారణ తో ముందుకు సాగాలి.

# అమెరికాకు తల ఒగ్గితే భవిత అయోమయం



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 2025 జులై 8వ తేదీ నాటికి అమెరికాతో వాణిజ్య ఒప్పందానికి భారతదేశానికి గడువు విధించిన నేపథ్యంలో వాణిజ్యమంత్రి పీయూష్ గోయల్ నేతృత్వంలోని భారత బృందం, జేమీసన్ గ్రియర్ నేతృత్వంలోని అమెరికా బృందంతో వాషింగ్టన్‌లో 2 రోజుల చర్చలు జరిపింది. గోయల్ రెండు రోజుల క్రితం తిరిగి భారత దేశానికి వచ్చినప్పటికీ, వాణిజ్య కార్యదర్శి ఇంకా అమెరికాలో ఉన్నసమయంలో ట్రంప్ ఏకపక్షంగా భారతదేశంతో ఒక పెద్ద వాణిజ్య ఒప్పందాన్ని ప్రకటించాడు. ఇందులో భారతదేశాన్ని మరింత తెరవాలని స్పష్టమైన సందేశం ఉంది. అయితే వివరాలు ఇంకా వెల్లడించలేదు. ఇది ట్రంప్ 2025 మే 10న ప్రకటించిన అమెరికా –మధ్యవర్తిగా ఇండో –పాక్ కాల్పుల విరమణ, దానితో అనుసంధానించిన అమెరికా– భారత వాణిజ్య ఒప్పంద ప్రకటన కొనసాగింపే.ఇది మరోసారి ఆర్ఎస్ఎస్ ప్రేరేపించిన మోడీ పాలన అమెరికా సామ్రాజ్యవాదానికి చేసిన దౌర్భాగ్యకర నయా వలసవాదానికి తలవంచే విధానాన్ని బయటపెడుతోంది. 2025 ఏప్రిల్ 2న ట్రంప్ ప్రపంచవ్యాప్తంగా రక్షణాత్మక షరతులు, పరిమితులు విధిస్తూ జారీ చేసిన కార్యనిర్వాహక ఆదేశంలో భాగంగా ఉక్కు, అల్యూమినియంలపై 26% పన్నులు విధించడమే కాకుండా, భారత్‌లో తమ మార్కెట్‌కు అడ్డంకులు లేని ప్రవేశం కోసం డిమాండ్ చేశారు. ప్రపంచంలోని తూర్పున చైనా నుండి పశ్చిమ యూరప్, కెనడా వరకు పలు దేశాలు వెంటనే ప్రతిచర్యలు ప్రకటించాయి.లాటిన్ అమెరికా దేశాలు, ఆఫ్రికా దేశాలు కూడా ఈ ఏకపక్ష ట్రంప్ పన్నుల విధింపునకు వ్యతిరేకంగా గళమెత్తాయి. చైనా కౌంటర్ (ప్రత్యర్థిగా పన్నులుగా విధానానికి) టారిఫ్‌లకు ప్రతిచర్యగా ట్రంప్ చైనాతో రెండు దఫాల చర్చలతర్వాత వాణిజ్య ఒప్పందానికి వెళ్లాల్సి వచ్చింది.మేక్ ఇన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్ వంటి మాటలు పలికే మోడీ మాత్రం ట్రంప్ ఏకపక్షంగా బెదిరించే పద్ధతిలో పన్నులను విధించటం గురించి ఏమీ మాట్లాడకపోవడం ఆశ్చర్యకరంగా ఉంది. ఇప్పుడు ప్రతిపాదిత వాణిజ్య ఒప్పందంలో భారతదేశంలో తక్కువ వేతనంతో పని చేసే రంగాలైన టెక్స్‌టైల్, రత్నాభరణాలు, చర్మవస్తువులు, వస్త్రాలు, ప్లాస్టిక్, రసాయనాలు, రొయ్యలు, నూనెగింజలు, ద్రాక్ష, అరటిపండ్లపై అదనపు 26% పన్నుల నుండి పూర్తి మినహాయింపు కోసం వేడుకుంటుంటే, అమెరికా మాత్రం అధునాతన సాఫ్ట్‌వేర్‌లు, పరిశ్రమల వస్తువులు, ఆటో లు, ముఖ్యంగా ఎలక్ట్రిక్ వాహనాలు, పెట్రో రసాయన ఉత్పత్తులు, వైన్, పాల ఉత్పత్తులు, ఆపిల్స్, ఇంతటితోనే కాకుండా జన్యుపరిణామం చేసిన పంటలపై డ్యూటీ మినహాయింపులు కోరుతోంది.ఈ ఒప్పందం ద్వారా 2025లో 191 బిలియన్ డాలర్లుగా ఉన్న ఇరు దేశాల వాణిజ్యాన్ని 2030 నాటికి 500 బిలియన్ డాలర్లకు పెంచాలన్నది లక్ష్యం. ఈ కొత్త ఒప్పందాన్ని 2025 జులై 8న ప్రకటించే అవకాశం ఉంది. స్వతంత్ర పరిశీలకుల ప్రకారం ట్రంప్ భారతదేశాన్ని మరింతగా తెరవాలి 'ఓపెన్ అప్ ఇండియా' అనేది 'స్టార్టప్ ఇండియా' చొరవను సూచిస్తుంది. ఇది స్టార్టప్‌లు, ఆవిష్కరణలకు మద్దతు ఇచ్చే పర్యావరణ వ్యవస్థను పెంపొందించే లక్ష్యంతో భారత ప్రభుత్వం ప్రధాన కార్యక్రమం. వ్యవస్థాపకత, ఆవిష్కరణలను ప్రోత్సహించడం ద్వారా భారతదేశాన్ని ఉద్యోగ సృష్టికర్తల దేశంగా మార్చడం దీని లక్ష్యం. ఈ చొరవ పన్ను మినహాయింపులు, నిధులకు సులభమైన ప్రాప్యత, మేధో సంపత్తి రక్షణకు మద్దతు వంటి వివిధ ప్రయోజనాలను అందిస్తుంది. కొత్తప్రకటన ఆధారంగా మోడీ పాలన అమెరికా ఉత్పత్తుల కోసం ఎర్రతివాచి పరచడానికి సిద్ధమవుతోంది.2020 నివేదిక ప్రకారం ప్రపంచ బ్యాంకు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ఇండెక్స్‌లో భారతదేశం 190 దేశాలలో 63వ స్థానంలో ఉంది. 2014లో 142వ స్థానం నుండి ఇది గణనీయమైన మెరుగుదల. 2021లో ప్రపంచ బ్యాంకు ఈ నివేదికను నిలిపివేసింది. కానీ అప్పటి వరకు భారతదేశం సాధించిన పురోగతి నియంత్రణ సంస్కరణలకు, మరింత వ్యాపార అనుకూల వాతావరణాన్ని సృష్టించడంలో దాని నిబద్ధతను హైలైట్ చేసింది. ఫలితంగా భారత ఔషధ పరిశ్రమపై తీవ్ర ప్రభావంపడడం, డిజిటలైజేషన్, కృత్రిమ మేధ (ఎఐ)వంటి సాంకేతిక విధానాలలో భారత్ కష్టపడి సాధించిన పురోగతిని దెబ్బతీసే పరిస్థితులు ఏర్పడుతాయి. సోయాబీన్, మొక్కజొన్న, ఆపిల్స్, పాలు మొదలైన వాటిపై అమెరికా ఒత్తిడి వల్ల వచ్చే కొత్త పన్ను మినహాయింపుల మొదటగా నష్టపోయేది,బలిపశువులు అయ్యేది రైతాంగమే.అమెరికా వ్యవసాయ ఉత్పత్తులపై తక్కువ పన్నులు, జిపి –(జెనిటికల్లి మాడిఫైడ్ –జన్యుపరంగా మార్పిడి చేయబడింది– ఉదాహరణకు బిటి విత్తనాలు విత్తనాల స్వేచ్ఛా ప్రవేశం, అమెరికా అగ్రిబిజినెస్, బహుళజాతి కంపెనీల (ఎంఎన్‌సిల) స్వేచ్ఛా విస్తరణ భారత వ్యవసాయానికి ఘోర విపత్తుకావడం ఖాయం. ఇది 2020 సెప్టెంబర్‌లో ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యుటిఒ) ఆదేశాల ప్రకారం కొవిడ్ సమయంలో నరేంద్ర మోడీ తీసుకొచ్చిన మూడు రైతు చట్టాలను గుర్తుకు తెస్తోంది. అదే విధంగా రెండు దేశాల వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేసేందుకు అమెరికా –భారత పౌర అణు ఒప్పందాన్ని (సివిల్ న్యూక్లియర్ ఒప్పందాన్ని)కూడా ఈ వాణిజ్య ఒప్పందానికి అనుబంధంగా కలిపారు.దీనిలో భాగంగా అణుశక్తి చట్టాన్ని( అటామిక్ ఎనర్జీ చట్టం) సవరించడం, ప్రైవేట్ పెట్టుబడులకు అనుమతులు ఇవ్వడం, న్యూక్లియర్ ప్రమాదం జరిగితే కంపెనీల బాధ్యతను తగ్గించేలా సివిల్ లయబిలిటీ ఫర్ న్యూక్లియర్ డ్యామేజ్ (అణు నష్టానికి పౌర బాధ్యత చట్టాన్ని–) చట్టాన్ని సవరించడం మోడీ ప్రభుత్వం ప్రతిజ్ఞాబద్ధమైంది. 2025 బడ్జెట్‌లో విదేశీ న్యూక్లియర్ సంస్థలకు చిన్న మాడ్యులర్ రియాక్టర్లు నిర్మించడానికి మార్గం ఇచ్చినది. సారాంశంగా చెప్పాలంటే మోడీ పాలనకు ఉన్న అమెరికా సామ్రాజ్యవాద విధేయతే ఈ ట్రంప్ విధానాలకు లొంగిపోవడంలో ప్రతిబింబిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా ట్రంప్ విధానాలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్న సమయంలో రైతులు, కార్మికులు, అశేష భారత ప్రజల జీవనాధారాలను తృణప్రాయంగా విస్మరించి అమెరికా సామ్రాజ్యవాదానికి బానిసగా మారటం అత్యంత దురదృష్టకరం.– **కొల్లిపర వెంకటేశ్వరరావు, 93923 25652**



## మీడియాపై దాడుల జోరు... పార్టీల దారులు వేర్వేరు!

ప్రతిపక్షం బలంగా ఉన్నా, బలహీనపడిపోయినా, అసలు ప్రతిపక్షం లేకపోయినా ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష పాత్ర నిర్వహించేది మీడియా. ప్రజా సమస్యల మీద గొంతెత్తే విషయంలో ప్రతిపక్షాలు, మీడియా రెండిటి బాధ్యత, పాత్ర ఒక్కటే. అందుకే ప్రముఖ పత్రికా సంపాదకుడు నార్ల వెంకటేశ్వరరావు 'పత్రికొక్కటున్న పదివేల సైన్యంబు, పత్రికొక్కటున్న మిత్రకోటి' అన్నారు. ఒక పత్రిక పదివేల సైన్యంతో సమానం అంటాడు. అలాగే ఒక పత్రిక ఉంటే కోటిమంది మిత్రులున్నంత బలం అంటాడు. ఆ పదివేల సైన్యం ప్రజల సమస్యలను పరిష్కరించడానికీ, ఆ కోటిమంది మిత్రులూ ప్రజల తరఫున నిలబడి పోరాడటానికీ అని నార్ల వారి అభిప్రాయం, అభిమతం కూడా.మామూలుగా ప్రభుత్వ వ్యవహార శైలిని మీడియా విమర్శనాత్మకంగా చూస్తుంది. తప్పొప్పులను బేరీజు వేస్తుంది. ప్రభుత్వాలు సరైన బాటలో నడిచే విధంగా సలహాలు, సూచనలు ఇస్తుంది. సహజంగానే అధికారంలో ఉన్నప్పుడు రాజకీయ పక్షాలకు మీడియా అవసరం పెద్దగా రాదు.ప్రతిపక్షంలో ఉన్నప్పుడే మీడియా గుర్తుకొస్తుంది. ఇదంతా ఒకప్పటి మాటేమో అనిపిస్తుంది. ఇప్పుడు అన్ని మారిపోయాయి. రాజకీయ పార్టీలు మీడియాను వేలుపట్టుకుని నడిపించే పరిస్థితి వచ్చింది. మీడియా ఏం చేయాలో రాజకీయ పక్షాలు చెప్పే పరిస్థితి దాపురించింది. అన్నీ తారుమారు, కలగాపులగం. రాజకీయాలకు, మీడియాకు మధ్య ఉండవలసిన సన్నటిగీత ఎప్పుడో చెరిగిపోయింది. ప్రతిపక్షం వైపు.. అంటే ప్రజల పక్షాన నిలబడవలసిన మీడియా అధికార పక్షాల తరఫున వకాల్తా తీసుకుంటున్న పరిస్థితి. అలాగే తమకు ఇష్టమైన మీడియా మీద ఈగ వాలితే కూడా సహించలేని స్థితి కొన్ని అధికార పక్షాలది. మొత్తానికి పరిస్థితి విచిత్రంగా తయారైంది.ప్రస్తుత పరిస్థితికొస్తే, 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక, అప్పటివరకూ ఉద్యమ సంస్థగా ఉన్న టిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన కొద్ది రోజులకే ముఖ్యమంత్రి చంద్రశేఖరరావు ఓ రెండు చానళ్ళను 10 కిలోమీటర్ల లోతు గొయ్యి తవ్వి పాతి పెడతానన్నారు. ఆ దెబ్బతో ఆయన పార్టీ అధికారంలో ఉన్న దాదాపు పది సంవత్సరాల్లో మీడియా చాలావరకు భయభక్తులతోటే మెలిగింది.అందుకు కారణం చాలావరకు ఉమ్మడి రాష్ట్రంలో ప్రారంభమైన మీడియా సంస్థలు, వాటి కేంద్ర కార్యాలయాలన్నీ హైదరాబాద్‌లోనే ఉండడం, దాదాపుగా అవన్నీ ఆంధ్రప్రాంతంవారి యాజమాన్యంలోనే ఉండడం కావచ్చు. తెలంగాణ ఉద్యమకాలంలో ఈ మీడియా సంస్థలు మనస్ఫూర్తిగా ఉద్యమానికి అనుకూలంగా ఎప్పుడూ లేవు. పైగా ఉద్యమం విచ్ఛిన్నం కావాలని కోరుకున్నవే.

# టీమిండియా సమష్టి విజయం



మొదటి టెస్ట్ మ్యాచ్‌లో ఓడిపోయిన తర్వాత శుభ్‌మన్ గిల్, జట్టుపై తీవ్ర ఒత్తిడి ఏర్పడింది. దీనికి తోడు ఎడ్జ్‌బాస్టన్ టెస్ట్ లో జస్ప్రీత్ బుమ్రా కూడా ఆడలేదు. ఆ తర్వాత భారత్ బౌలింగ్‌పై అనేక ప్రశ్నలు తలెత్తాయి. వారు 20 వికెట్లు తీసుకోగలరా అని చాలా మందికి అనుమానం. కానీ ఆ అనుమానాలు తప్పని ఆకాష్ దీప్, మహ్మద్ సిరాజ్ నిరూపించారు. అద్భుతమైన బౌలింగ్‌తో ఇంగ్లాండ్ బ్యాట్స్‌మెన్‌ను ఓడించారు. ఎడ్జ్‌బాస్టన్‌లో ఇది టీమ్ ఇండియాకు తొలి విజయం. ఈ విజయం టీమిండియా సమష్టి విజయంగా చెప్పాలి. కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ ఆకట్టుకున్నాడు. తన క్లాస్ బ్యాటింగ్‌తో మనస్సులు గెలుచుకున్నాడు. మొదటి ఇన్నింగ్స్‌లో డబుల్ సెంచరీ (269) సాధించిన తర్వాత, రెండో ఇన్నింగ్స్‌లో కూడా అదే జోరు కొనసాగించాడు. సెంచరీ (161)తో దుమ్మురేపాడు. ఒక టెస్ట్‌లో అత్యధిక పరుగులు (430) చేసిన మొదటి భారతీయుడు, ప్రపంచంలోనే రెండో బ్యాట్స్‌మెన్‌గా నిలిచాడు. ఈ ఇన్నింగ్స్ కోసం గిల్‌కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు లభించింది. మొదటి ఇన్నింగ్స్ మూడో ఓవర్లోనే ఆకాష్ దీప్ వరుసగా 2 వికెట్లు తీసి ఇంగ్లాండ్ టాప్ ఆర్డర్‌ను కూల్చివేశాడు. ఆ తర్వాత మహ్మద్ సిరాజ్ కూడా సత్తా చాటాడు. సిరాజ్ లోయర్ ఆర్డర్ బ్యాట్స్‌మెన్ పని పట్టాడు. మొదటి ఇన్నింగ్స్‌లో సిరాజ్ 6 వికెట్లు, ఆకాష్




దీప్ 4 వికెట్లు తీశారు. రెండో ఇన్నింగ్స్‌లో ఆకాష్ దీప్ టాప్ ఆర్డర్‌ను కూల్చివేశాడు. ఇది విజయానికి ప్రధాన కారణం. రెండో ఇన్నింగ్స్‌లో ఆకాష్ 6 వికెట్లు తీసి మ్యాచ్‌లో తన 10 వికెట్లు పూర్తి చేశాడు. సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ ఒక్కొక్క వికెట్ తీశారు. మొదటి టెస్ట్‌లో భారత్ ఓడిపోవడానికి ఒక కారణం పేలవమైన ఫీల్డింగ్. ఆటగాళ్ళు 8 క్యాచ్‌లు వదిలేశారు, రెండో టెస్ట్‌లో మాత్రం టీమిండియా తప్పులకు అవకాశం ఇవ్వలేదు. ఫీల్డింగ్‌లో పురోగతి కనిపించింది. పరుగులు ఆపడం నుంచి స్లిప్‌లో మంచి క్యాచ్‌లు పట్టడం వరకు అన్నింటా అద్భుతమైన ప్రదర్శన కనబరిచారు. ఈ టెస్ట్‌లో మంచి ఫీల్డింగ్ కూడా విజయంలో ముఖ్యమైన పాత్ర పోషించింది. మొదటి టెస్ట్‌లో రెండు ఇన్నింగ్స్‌లలో భారతదేశం లోయర్ ఆర్డర్ పేలవంగా బ్యాటింగ్ చేసింది. కనీసం పోరాడకుండానే బ్యాట్‌లు ఎత్తేశారు. దీంతో ఇన్నింగ్స్ పేకమేడలా కూలిపోయాయి. ఇది మొదటి టెస్టు ఓటమికి ఒక కారణంగా మారింది. టాప్ ఆర్డర్ బాగా రాణించినప్పటికీ కనీసం వంద పరుగులు కూడా లోయర్ ఆర్డర్ చేయకపోవడం నిరాశ పరిచింది. కానీ రెండో టెస్ట్ మొదటి ఇన్నింగ్స్‌లో రవీంద్ర జడేజా (89), వాషింగ్టన్ సుందర్ (42) ముఖ్యమైన పాత్ర పోషించారు. మంచి ఇన్నింగ్స్ ఆడి జట్టు భారీ స్కోర్(587)చేయడంలో కీలక పాత్ర పోషించారు. రెండో ఇన్నింగ్స్‌లో కూడా జడేజా 69 పరుగులు చేసి అద్భుతంగా రాణించాడు. రెండు ఇన్నింగ్స్‌లలో ఇంగ్లాండ్ టాప్ ఆర్డర్ బ్యాట్స్‌మెన్ ఫ్లాప్ అయ్యారు. పిచ్ బ్యాటర్లకు అనుకూలంగా ఉన్నప్పటికీ పరుగులు చేయడంలో వారు ఫెయిల్ అయ్యారు. బౌలర్లకు అంతగా సహకరించని పిచ్‌లోకూడా భారత్ బౌలర్లు అద్భుమతైన బంతులు వేశారు. ఇంగ్లండ్ బ్యాట్స్‌మెన్‌ను బోల్తా కొట్టించారు. టాప్ 4 బ్యాట్స్‌మెన్ గురించి మాట్లాడితే, జాక్ క్రాలీ (19), బెన్ డకెట్ (0), ఓలీ పోప్ (0), జో రూట్ (22) మంచి ప్రారంభం ఇవ్వలేకపోయారు. రెండో ఇన్నింగ్స్‌లో క్రాలీ (0), డకెట్ (25), పోప్ (24), రూట్ (6) త్వరగానే పెవిలియన్‌కు చేరుకున్నారు.

# ట్రిపుల్ సెంచరీ చేసిన వియాన్ ముల్డర్

టెస్టు క్రికెట్లో అరుదైన రికార్డు నమోదైంది. జింబాబ్వే, దక్షిణాఫ్రికా జట్ల మధ్య జరుగుతున్న రెండవ టెస్ట్‌లో వియాన్ ముల్డర్ ట్రిపుల్ సెంచరీ సాధించి సరికొత్త చరిత్ర సృష్టించాడు. టెస్ట్ రెండవ రోజున సోమవారం నాడు ఆటలో భాగంగా కేవలం 297 బంతుల్లో ట్రిపుల్ సెంచరీ పూర్తి చేసి అరుదైన ఘనత సాధించాడు. వియాన్ ముల్డర్ ప్రపంచంలోనే కెప్టెన్‌గా తన తొలి టెస్ట్‌లోనే ట్రిపుల్ సెంచరీ సాధించిన తొలి ఆటగాడిగా దక్షిణాఫ్రికా బ్యాటర్ నిలిచాడు. తెంబా బావుమా జింబాబ్వేతో జరుగుతున్న ఈ సిరీస్‌లో భాగం కాలేదని, అతని స్థానంలో కేశవ్ మహారాజ్ కు తాత్కాలిక కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించారు. కానీ గాయం కారణంగా కేశవ్ మహారాజ్ జింబాబ్వేతో రెండవ టెస్ట్‌కు దూరమయ్యాడు. కేశవ్ మహరాజ్ స్థానంలో ముల్డర్ కెప్టెన్సీ పగ్గాలు చేపట్టాడు. ఈ క్రమంలో కెప్టెన్‌గా తన తొలి ఇన్నింగ్స్‌లోనే టెస్టు క్రికెట్ చరిత్రలో ట్రిపుల్ సెంచరీ సాధించిన తొలి బ్యాటర్ గా వియాన్ ముల్డర్ నిలిచాడు. వియాన్ ముల్డర్ చేసింది టెస్ట్ చరిత్రలో రెండవ అత్యంత వేగవంతమైన ట్రిపుల్ సెంచరీ. కాగా ఈ జాబితాలో తొలి స్థానంలో టీమిండియా మాజీ బ్యాటర్ వీరేంద్ర సెహ్వాగ్ ఉన్నాడు. సెహ్వాగ్ ఫాస్టెస్ట్ ట్రిపుల్ సెంచరీ ప్రపంచ రికార్డును బద్దలు కొట్టడానికి వియాన్ ముల్డర్ చాలా దగ్గరగా వచ్చాడు. కానీ సాధ్యం చేసుకోలేకపోయాడు. డాషింగ్ బ్యాటర్ వీరేంద్ర సెహ్వాగ్ 2008లో దక్షిణాఫ్రికా జట్టుపైనే 278 బంతుల్లో ట్రిపుల్ సెంచరీ సాధించాడు. టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఇదే ఫాస్టెస్ట్ ట్రిపుల్ సెంచరీ. 17 ఏళ్లు గడిచినా ఈ రికార్డు చెక్కు చెదరలేదు. తాజాగా 297 బంతుల్లో ట్రిపుల్ సెంచరీ సాధించిన దక్షిణాఫ్రికా బ్యాటర్ ముల్డర్ ఈ జాబితాలో రెండవ స్థానంలో నిలిచాడు. వీరి తరువాత మూడో స్థానంలో ఇంగ్లాండ్ బ్యాటర్ హ్యారీ బ్రూక్ ఉన్నాడు. బ్రూక్ గత సంవత్సరం పాకిస్తాన్‌పై 310 బంతుల్లో ట్రిపుల్ సెంచరీ చేయడం తెలిసిందే. దక్షిణాఫ్రికా తరఫున ఓ ఇన్నింగ్స్ లో అత్యధిక వ్యక్తిగత స్కోరు చేసిన రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. ఈ క్రమంలో హాషీం ఆమ్లా 311 పరుగులను దాటేశాడు. టెస్టుల్లో క్వాడ్రపుల్ సెంచరీ చేసిన వెస్టిండీస్ స్టార్ బ్యాటర్ బ్రియాన్ లారా రికార్డుపై కన్నేశాడు.



# ఐసీసీ కొత్త సీఈఓగా సంజోగ్ గుప్తా



అంతర్జాతీయ క్రికెట్ మండలిసంజోగ్ గుప్తాను తమ కొత్త సీఈఓగా నియమించింది. సోమవారం ఆయన దుబాయ్‌లోని ఐసీసీ ప్రధాన కార్యాలయంలో బాధ్యతలను స్వీకరించారు. ఐసీసీ హిస్టరీలో ఈ పదవిని చేపట్టిన ఏడో వ్యక్తిగా ఆయన నిలిచారు. సంజోగ్ గుప్తా ఇంతకు ముందు జియోస్టార్ స్పోర్ట్స్, లైవ్ ఎక్స్‌పీరియన్స్ విభాగం సీఈఓగా ఉన్నారు. ఈ కీలక పరిణామంలో ఐసీసీ సంజోగ్‌ను తమ వైపునకు తిప్పుకుంది. ఐసీసీకి ఏడవ సీఈఓగా సంజోగ్ గుప్తా బాధ్యతలు చేపట్టారు. అంతకుముందు ఆస్ట్రేలియాకు చెందిన జెఫ్ అలార్డైస్ నాలుగేళ్లు సీఈఓగా పనిచేశారు. జనవరిలో అతను రాజీనామా చేసిన తర్వాత ఆ పదవి ఖాళీగా ఉంది. ఐసీసీ సీఈఓ స్థానం కోసం 25 దేశాల నుండి 2,500 కంటే ఎక్కువ దరఖాస్తులు వచ్చాయి. ఐసీసీ ఉపాధ్యక్షుడు ఇమ్రాన్ ఖవాజా నేతృత్వంలోని నామినేషన్స్ కమిటీ 12 మంది అభ్యర్థులను షార్ట్‌లిస్ట్ చేసింది. ఆ తర్వాత సీఈఓ స్థానానికి సంజోగ్ గుప్తా పేరును సిఫార్సు చేశారు. ఐసీసీ ఛైర్మన్ జయ్ షా ఆమోదం తెలిపిన తర్వాత, సంజోగ్‌ను ఐసీసీ సీఈఓగా నియమించారు. జియోస్టార్‌లో పనిచేసిన సంజోగ్ గుప్తా ఐసీసీకి మరింత ఆదాయాన్ని తీసుకురాగల వ్యాపార నైపుణ్యాన్ని కలిగి ఉన్నందున సీఈఓగా నియమించి ఉండవచ్చు. క్రీడా వ్యూహాలు, కమర్షియలైజేషన్‌లో సంజోగ్ గుప్తాకు అపారమైన అనుభవం ఉంది. ఇది ఐసీసీకి చాలా ఉపయోగపడుతుందని ఐసీసీ ఛైర్మన్ జయ్ షా అన్నారు. మీడియా రంగం నుంచి ఒక వ్యక్తి ఐసీసీకి సీఈఓ కావడం బహుశా ఇదే మొదటిసారి కావొచ్చు. 2028 లాస్ ఏంజిల్స్ ఒలింపిక్ గేమ్స్‌లో క్రికెటును చేర్చడం, క్రికెట్ కమర్షియలైజేషన్ నెక్స్ట్ లెవల్ కు వంటి పరిణామాల నేపథ్యంలో సంజోగ్ గుప్తా ఐసీసీ చీఫ్ ఎగ్జిక్యూటివ్‌గా బాధ్యతలు స్వీకరించడం గమనార్హం. హాట్‌స్టార్, జియోల బ్రాడ్‌కాస్టింగ్ వ్యాపారాలు విలీనం అయిన తర్వాత ఏర్పడిన జియోస్టార్ సంస్థ చాలా పెట్టుబడులు పెట్టింది. ఈ సందర్భంలో అది ఇషాన్ ఛటర్జీని సీఈఓగా నియమించింది. ఛటర్జీ యూట్యూబ్ ఇండియా అధిపతిగా ఉండి గతేడాది(2024) జియోస్టార్‌లో చేరారు. ఇప్పుడు అతను సీఈఓగా నియమితులయ్యారు.

## శుభమన్ గిల్‌కు బహుమతిగా
# మద్యం బాటిల్

భారత క్రికెట్ యువ సంచలనం శుభమన్ గిల్ ఇంగ్లాండ్‌తో జరిగిన రెండో టెస్టులో అదరగొట్టాడు. మొదటి ఇన్నింగ్స్‌లో డబుల్ సెంచరీ సాధించిన గిల్ రెండో ఇన్నింగ్స్‌లో కూడా సెంచరీ చేసి మెరుపులు మెరిపించాడు. ఈ అద్భుతమైన ఆటతీరుకు గాను తనకు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డ్ లభించింది. అయితే, సాధారణంగా ఇండియాలో అద్భుతంగా ఆడిన వారికి స్పాన్సర్లు పెద్ద మొత్తంలో డబ్బు చెక్కులు ఇస్తారు. కానీ, ఇంగ్లాండ్‌లో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డుగా మద్యం లేదా షాంపేన్ బాటిళ్లను బహుమతిగా ఇస్తారు. శుభమన్ గిల్‌కు కూడా అదే ఇచ్చారు. అయితే అతనికి లభించిన మద్యం బాటిల్ ధర రూ.21,000 పైగా ఉండడం ఆశ్చర్యకరమైన విషయం. ఎడ్జ్‌బాస్టన్ టెస్టులో శుభమన్ గిల్ మొదటి ఇన్నింగ్స్‌లో 269 పరుగులు, రెండో ఇన్నింగ్స్‌లో 161 పరుగులు చేశాడు. అంటే, ఈ టెస్టులో అతను మొత్తం 430 పరుగులతో టీమిండియా భారీ స్కోర్ చేయడానికి సాయ పడ్డాడు. అతని అద్భుతమైన బ్యాటింగ్ కారణంగా భారత్ ఇంగ్లాండ్‌ను 336 పరుగుల తేడాతో ఓడించింది. గిల్ ఆటను క్రికెట్ నిపుణులు కూడా ప్రశంసించారు. అతడిని ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ గా సెలక్ట్ చేశారు. గిల్‌కు మెడల్ తో పాటు, ఒక మద్యం బాటిల్ కూడా బహుమతిగా వచ్చింది. ఇది ఇంగ్లాండ్ అవార్డు గెలుచుకున్న వైన్ అని, దీని ధర భారత కరెన్సీలో రూ.21,000 కంటే ఎక్కువ ఉంటుందని తెలిసింది. శుభమన్ గిల్‌కు ఎడ్జ్‌బాస్టన్ టెస్ట్ రికార్డుల నెలవుగా నిలిచింది. ఈ కుడిచేతి వాటం బ్యాట్స్‌మెన్ తన సెంచరీ, డబుల్ సెంచరీతో అనేక రికార్డులను బద్దలు కొట్టాడు. ఒకే టెస్టులో 430 పరుగులు, వన్డేలో 208 పరుగులు, టీ20లో 126 పరుగులు చేసిన క్రికెట్ చరిత్రలో ఏకైక ఆటగాడిగా గిల్ నిలిచాడు. అంతేకాకుండా ఒకే టెస్టులో అత్యధిక పరుగులు చేసిన భారత బ్యాట్స్‌మెన్‌గా శుభమన్ గిల్ నిలిచాడు. కెప్టెన్‌గా శుభమాన్ గిల్ చేసిన 269 పరుగుల ఇన్నింగ్స్ ఒక భారతీయ కెప్టెన్‌కు ఇదే అతిపెద్ద ఇన్నింగ్స్. ఒకే టెస్టులో 250, 150 కంటే ఎక్కువ పరుగులు చేసిన ఏకైక ఆటగాడిగా గిల్ రికార్డు సృష్టించాడు. స్పష్టంగా, గిల్‌కు రెండో టెస్టు చాలా విధాలుగా స్పెషల్ అనే చెప్పాలి. ఇప్పుడు లార్డ్స్ టెస్టులో కూడా గిల్ నుంచి ఆయన అభిమానులు మరో మంచి ప్రదర్శన ఆశిస్తున్నారు.





# 58 ఏళ్ల రికార్డును చెరిపేసిన టీమిండియా

తొలి టెస్టు మ్యాచ్‌ను కోల్పోయిన భారత క్రికెట్ జట్టు రెండో మ్యాచ్‌ను సొంతం చేసుకుంది. భారీ స్కోర్ చేసిన టీమిండియా ప్రత్యర్థిని దీటుగా ఎదుర్కొని అతి తక్కువ స్కోర్‌కు పరిమితం చేసి భారీ విజయాన్ని అందుకుంది. ఈ విజయంతో 58 ఏళ్ల రికార్డును శుభమన్ గిల్ జట్టు తిరగరాసింది. ఎడ్జ్‌బాస్టన్ టెస్ట్‌లో 336 పరుగుల తేడాతో టీమిండియా చారిత్రక విజయం సాధించింది. చివరి రోజు వరకు సాగిన ఈ మ్యాచ్‌లో భారత్ అద్భుతంగా రాణించి ఎడ్జ్‌బాస్టన్‌లో తొలి విజయం అందు కుంది. యువ కెప్టెన్ శుభమన్ గిల్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. రికార్డు విజయం సాధించిన భారత జట్టు ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌ను 1-1తో సమం చేసింది. మూడో టెస్ట్ జూలై 10వ తేదీ నుంచి లార్డ్స్ మైదానంలో జరుగనుంది. 608 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో ఆదివారం 72/3 స్కోర్ వద్ద చివరి రోజు ఆటను ప్రారంభించిన ఇంగ్లండ్ పోరాడలేకపోయింది. 271 పరుగుల వద్ద ఆలౌటైంది. బుమ్రా స్థానంలో వచ్చిన ఆకాశ్‌దీప్ (21.2-2-99-6) సంచలన ప్రదర్శన చేయడంతో ఇంగ్లండ్ బ్యాటర్లు మైదానంలో నిలబడలేకపోయారు. తొలిసారి ఐదు వికెట్లు తీసి ఆకాశ్‌దీప్ జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. తొలి ఇన్నింగ్స్‌లో 4 వికెట్లు పడగొట్టిన ఆకాశ్‌దీప్ రెండో టెస్టులో మొత్తంగా 10 వికెట్లు తీయడం విశేషం. మిగతా బౌలర్లలో సిరాజ్, ప్రసిద్ద్ కృష్ణ, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ తలా ఒక్కో వికెట్ తీశారు. ఆఖరి రోజు మ్యాచ్‌ను డ్రాగా చేసుకోవాలని జేమీ స్మిత్ (88) తీవ్రంగా ప్రయత్నించినా అతడి ప్రయత్నాలు విఫలమయ్యాయి.'

# కుల్దీప్ యాదవ్‌ను తుది జట్టులోకి తీసుకోవాలి

**- ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ మైఖేల్ క్లార్క్**

టీమిండియా విజయం సాధించాలంటే స్పిన్నర్ కుల్దీప్ యాదవ్‌ను తుది జట్టులోకి తీసుకోవాలని ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ మైఖేల్ క్లార్క్ సూచించాడు. కుల్దీప్ యాదవ్ టీమిండియాకు ఎక్స్ ఫ్యాక్టర్‌గా మారుతాడని చెప్పాడు. తన యూట్యూబ్ చానెల్ వేదికగా భారత తుది జట్టు గురించి మాట్లాడిన మైఖేల్ క్లార్క్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.'భారత స్పిన్ విభాగంలో రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ బ్యాట్‌తో అద్భుత ప్రదర్శన కనబర్చారు. రెండో ఇన్నింగ్స్‌లో చెరో వికెట్ పడగొట్టారు. అయితే కుల్దీప్ యాదవ్ లేకుండా టీమిండియాకు 20 వికెట్ల పడగొట్టే సామర్థ్యం ఉందా కుల్దీప్ యాదవ్ టెస్ట్ మ్యాచ్ ఆడేందుకు సిద్ధంగా ఉన్నాడనుకుంటున్నా. అతను తుది జట్టులోకి వస్తే ఎక్స్ ఫ్యాక్టర్‌గా మారుతాడనేది నా అంచనా. రెండో టెస్ట్‌లోనే అతనికి అవకాశం దక్కుతుందని భావించా.'అని మైఖేల్ క్లార్క్ తెలిపాడు. పేస్ ఆల్‌రౌండర్ నితీష్ కుమార్ రెడ్డి విషయంలో టీమిండియా మేనేజ్‌మెంట్ ఏం చేస్తుందో ఆసక్తికరంగా ఉందని క్లార్క్ తెలిపాడు. 'నితీష్ కుమార్ రెడ్డి ఏం చేస్తారో అతన్ని కొనసాగిస్తారా పక్కనబెడుతారా చాలా ఆసక్తికంగా ఉంది. రెండో టెస్ట్‌లో అతను అంచనాలను అందుకోలేకపోయాడు. కానీ ఆస్ట్రేలియా గడ్డపై అతని సత్తా ఏంటో మనమంతా చూశాం. అతను



జట్టుకు కావాల్సిన పరుగులు చేయడంతో పాటు కావాల్సిన ఓవర్లు బౌలింగ్ చేయగలడు. కానీ ప్రస్తుతం టీమ్‌మేనేజ్‌మెంట్ అతని గురించి సమాలోచనలు చేస్తుంది. బుమ్రా రీఎంట్రీ ఇవ్వనున్నాడు కాబట్టి బౌలింగ్ విభాగంలో ప్రసిధ్ కృష్ణపై వేటు పడవచ్చు. బుమ్రా కోసం అతన్ని తుది జట్టు నుంచి తప్పించవచ్చు.'అని మైఖేల్ క్లార్క్ పేర్కొన్నాడు.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు


# ట్రైన్ నుంచి దూకి చనిపోవాలనుకున్నా

## : మృణాల్ ఠాకూర్



'సీతారామం' చిత్రంతో తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో చెరగని ముద్ర వేసిన నటి మృణాల్ ఠాకూర్, తన కెరీర్ తొలినాళ్లలో ఎదుర్కొన్న తీవ్రమైన కష్టాల గురించి సంచలన విషయాలు వెల్లడించారు. ఒకప్పుడు అవకాశాలు లేక తీవ్రమైన డిప్రెషన్‌తో బాధపడ్డానని, ఆ సమయంలో ఆత్మహత్య చేసుకోవాలనే ఆలోచనలు కూడా వచ్చాయని ఆమె తాజాగా ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.సినీ రంగంలోకి అడుగుపెట్టిన కొత్తలో అవకాశాల కోసం ఎన్నో ఇబ్బందులు పడ్డానని మృణాల్ గుర్తుచేసుకున్నారు. ఆ ఒత్తిడి తట్టుకోలేక ఒకానొక దశలో లోకల్ ట్రైన్ నుంచి దూకి ప్రాణాలు తీసుకోవాలని కూడా అనుకున్నట్లు ఆమె చెప్పుకొచ్చారు. "అలాంటి తీవ్రమైన ఆలోచన వచ్చినప్పుడు ఒక్కసారిగా నా తల్లిదండ్రుల ముఖాలు గుర్తొచ్చాయి. వారిని తలుచుకుని ఆ నిర్ణయాన్ని విరమించుకున్నాను" అని మృణాల్ భావోద్వేగంగా తెలిపారు.

కెరీర్‌ను టీవీ సీరియల్స్‌తో ప్రారంభించిన మృణాల్ ఠాకూర్, 'కుంకుమ భాగ్య'తో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఆ తర్వాత హిందీలో 'సూపర్ 30', 'జెర్సీ' వంటి చిత్రాలతో నటిగా నిరూపించుకున్నారు. అయితే, 'సీతారామం' సినిమా ఆమె కెరీర్‌ను పూర్తిగా మార్చేసింది. ఈ సినిమాతో ఆమె తెలుగులో స్టార్ హీరోయిన్‌గా ఎదిగారు. ప్రస్తుతం ఆమె చేతిలో తెలుగు, హిందీ భాషల్లో కలిపి అరడజనుకు పైగా ప్రాజెక్టులు ఉన్నాయి. తెలుగులో అడివి శేష్ హీరోగా నటిస్తున్న 'డెకాయిట్' చిత్రంలో ఆమె కథానాయికగా నటిస్తున్నారు. ఈ చిత్రం డిసెంబర్‌లో ప్రేక్షకుల ముందుకు రానుంది.ఒకప్పుడు తీవ్రమైన మానసిక వేదన అనుభవించిన మృణాల్, ఇప్పుడు వరుస విజయాలతో స్టార్‌గా రాణించడం ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తోందని ఆమె అభిమానులు అంటున్నారు.

# మళ్లీ బుల్లితెరపై మెరవబోతున్న స్మృతిఇరానీ

కేంద్ర మాజీ మంత్రి, బీజేపీ నాయకురాలు స్మృతి ఇరానీ మళ్లీ కెమెరా ముందుకు రానున్నారు. ఒకప్పుడు దేశవ్యాప్తంగా టీవీ ప్రేక్షకులను ఉర్రూతలూగించిన 'క్యోంకి సాస్ భీ కభీ బహూ థీ' సీరియల్‌లో తన ఐకానిక్ పాత్ర 'తులసి'గా ఆమె పునరాగమనం చేస్తున్నారు. రాజకీయాల్లోకి ప్రవేశించక ముందు స్మృతి ఇరానీకి టీవీ నటిగా అపారమైన కీర్తిప్రతిష్ఠలు తెచ్చిపెట్టిన పాత్ర ఇదే కావడం విశేషం.ఈ సీరియల్‌కు సంబంధించిన ఫస్ట్ లుక్‌ను తాజాగా విడుదల చేశారు. ఇందులో స్మృతి ఇరానీ మెరూన్ రంగు జరీ పట్టు చీరలో, నుదుటన పెద్ద సైజు ఎర్ర బొట్టు, మంగళసూత్రం, బంగారు ఆభరణాలతో అచ్చం పాత తులసి పాత్రను గుర్తుచేసేలా కనిపించారు. 2000 నుంచి 2008 వరకు ప్రసారమైన ఈ సీరియల్, ఏడేళ్ల పాటు అత్యధిక రేటింగ్స్‌తో నెంబర్ వన్ స్థానంలో నిలిచి రికార్డు సృష్టించింది. ఇప్పుడీ సీరియల్ పార్ట్-2 వస్తోంది.గతంలో 'వుయ్ ద వుమెన్' షోలో బరా? దత్, కరణ్ జోహార్‌తో మాట్లాడుతూ స్మృతి ఇరానీ ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. వాస్తవానికి 2014లోనే ఈ సీరియల్‌లో నటించడానికి తాను ఒప్పందం చేసుకున్నానని, అయితే అదే సమయంలో పార్లమెంటుకు ఎన్నికై, కేంద్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయాలని పీఎంవో నుంచి పిలుపు రావడంతో ఆ ఒప్పందాన్ని రద్దు చేసుకోవాల్సి వచ్చిందని తెలిపారు. "టీవీ, సినిమాల్లో నటించడం కన్నా దేశానికి సేవ చేయడం గొప్పది" అని దివంగత నటుడు రిషి కపూర్ తనకు సలహా ఇచ్చారని ఆమె ఆనాటి సంఘటనను గుర్తుచేసుకున్నారు. పదేళ్ల విరామం తర్వాత, ఇప్పుడు మళ్లీ అదే పాత్రతో ప్రేక్షకులను పలకరించేందుకు స్మృతి ఇరానీ సిద్ధమయ్యారు.





# 'కాంతార' ఫ్యాన్స్ గెట్ రెడీ..

## ప్రీక్వెల్ రిలీజ్

రిషబ్ శెట్టి ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'కాంతార'. 2022లో వచ్చిన ఈ సినిమా బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. అయితే ఈ సినిమాకు ప్రీక్వెల్ 'కాంతారా ఛాప్టర్ 1' (కాంతారకు పూర్వం జరిగిన కథ) రానుందని చాలా కాలం క్రింద ప్రకటించారు. కానీ, చిత్రానికి సంబంధించి ఇప్పటివరకూ ఎలాంటి అప్‌డేట్ రాలేదు. తాజాగా రిషబ్ శెట్టి పుట్టినరోజు సందర్భంగా కాంతార ఛాప్టర్ 1 సినిమా అప్‌డేట్‌ని ఇచ్చారు. ఈ సినిమాకు సంబంధించిన కొత్త పోస్టర్‌ని విడుదల చేశారు. పోస్టర్‌లో యోధడిగా రిషబ్ మనకి కనిపిస్తున్నారు.

"ఇతిహాసాలు పుట్టిన చోట గర్జనలు ప్రతిధ్వనిస్తాయి. 'కాంతార'తో లక్షలాది మందిని కదిలించిన కళాఖండానికి ఇది ప్రీక్వెల్. ఈ చిత్రం వెనుక ఉన్న శక్తికి పుట్టినరోజు శుభాకాంక్షలు. అక్టోబర్ 2న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. పురాణానికి నాంది. హృదయాలను కదిలించే కథకు తిరిగి స్వాగతం" అని పోస్టర్‌కి క్యాప్షన్ జత చేసింది. దీంతో ఈ సినిమా విడుదల వాయిదా పడుతుంది అనే వార్తలకు చెక్ పెట్టింది చిత్ర యూనిట్. రిషబ్ స్వయంగా దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాని హెూంబలే ఫిల్మ్స్ సంస్థ నిర్మిస్తోంది. కదంబుల కాలంలో జరిగే కథాంశంతో ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు

# సెట్స్ పైకి పూరీ -విజయ్ సేతుపతి చిత్రం

టాలీవుడ్ డైనమిక్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్, కోలీవుడ్ స్టార్ హీరో 'మక్కల్ సెల్వన్' విజయ్ సేతుపతి కాంబినేషన్‌లో రాబోతున్న కొత్త సినిమా చిత్రీకరణ సోమవారం హైదరాబాద్‌లో ప్రారంభమైంది.ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న ఈ ప్రాజెక్ట్ ఎట్టకేలకు సెట్స్‌పైకి వెళ్లడంతో అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. ఈ చిత్రంలో విజయ్ సేతుపతికి జోడీగా సంయుక్త మీనన్ నటిస్తున్నారు.ఈ విషయాన్ని నిర్మాణ సంస్థ పూరి కనెక్ట్స్ అధికారికంగా ప్రకటించింది. సెట్స్‌లో తీసిన కొన్ని ఫోటోలను సోషల్ మీడియాలో పంచుకుంది. "మా అసలైన ప్రయాణం ఈరోజు హైదరాబాద్ సెట్‌లో మొదలైంది. రెగ్యులర్ షూటింగ్ జరగబోతోంది. విజయ్ సేతుపతి, సంయుక్త మీనన్‌లపై కీలక




సన్నివేశాలు చిత్రీకరిస్తున్నాం" అని చిత్రబృందం పేర్కొంది. విడుదల చేసిన ఫోటోలలో సంయుక్త మీనన్ లంగా ఓణీలో సంప్రదాయబద్ధంగా కనిపించి ఆకట్టుకున్నారు. నిర్మాత చార్మీ కౌర్ కూడా సెట్స్‌లో చురుగ్గా పాల్గొంటూ సందడి చేశారు.పూరి జగన్నాథ్, చార్మీ కౌర్ కలిసి పూరి కనెక్ట్స్ బ్యానర్‌పై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. తెలుగు, తమిళంతో పాటు హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో పాన్-ఇండియా స్థాయిలో విడుదల చేయనున్నారు. ఈ సినిమాలో స్టార్ నటి టబు విలన్‌గా నటిస్తుండగా, శాండల్‌వుడ్ నటుడు దునియా విజయ్, రాధికా ఆప్టే ముఖ్య పాత్రలు పోషిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ చిత్రానికి 'బెగ్గర్' అనే టైటిల్‌ను పరిశీలిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది.

# నన్ను శాశ్వతంగా భరించలేరు




యంగ్ అండ్ టాలెంటెడ్ హీరోయిన్ రెజీనా తెలుగు ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు దక్కించుకుంది. చెన్నైకి చెందిన ఈ ముద్దుగుమ్మ తెలుగుతో పాటు తమిళంలోనూ పలు చిత్రాల్లో నటించి ఆడియెన్స్‌లో స్పెషల్ ఇమేజ్‌ను సొంతం చేసుకుంది.. టాలీవుడ్ ద్వితీయ శ్రేణి హీరోలతో నటించి మెప్పించింది. సోషల్ మీడియాలోనూ రెజీనా ఎంతో యాక్టివ్‌గా కనిపిస్తూ ఉంటుంది. ఇటీవల ఇంటర్వ్యూల్లోనూ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేస్తున్నది.కాగా తాజాగా తనకు పెళ్లిపై ఉన్న అభిప్రాయాన్ని పంచుకుంది. తన విషయంలోనూ పెళ్లి సెట్ అవ్వదని చెబుతూ షాకింగ్ కామెంట్స్ చేసింది. "ఎలాంటి మగవారైనా నన్ను శాశ్వతంగా భరించలేరు. నేను లైఫ్ లాంగ్ కమిట్‌మెంట్స్ ఇవ్వాలని ఇప్పుడు అనుకోవడం లేదు. కానీ డేటింగ్ వరకు అయితే ఓకే' అని చెప్పుకొచ్చింది. ప్రస్తుతం ఆమె కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఇక ప్రస్తుతం రెజీనా తమిళంలో రెండు చిత్రాలు మూక్తి అమ్మన్ 2, ఫ్లాష్ బ్యాక్, హిందీలో సెక్షన్ 108 వంటి చిత్రాల్లో నటిస్తూ బిజీగా ఉంది.

# చిరంజీవి సినిమాలో నటిస్తున్నాను..

## కన్ఫామ్ చేసిన వెంకటేష్

సక్సెస్‌ఫుల్ దర్శకుడు అనిల్ రావిపూడితో మెగాస్టార్ చిరంజీవి సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. 'మెగా 157' అనే వర్కింగ్ టైటిల్‌తో ఈ సినిమా షూటింగ్ జరుగుతోంది. ఈ సినిమాలో చిరు.. తన అసలు పేరైన శివ శంకర్ వరప్రసాద్‌గా కనిపించనున్నారు. ఈ చిత్రంలో నయనతార హీరోయిన్. అయితే ఈ సినిమాలో విక్టరీ వెంకటేష్ నటిస్తున్నారని వార్తలు వచ్చాయి. అయితే ఆ వార్తను వెంకటేష్ కన్ఫామ్ చేశారు. అమెరికాలో జరుగుతున్న 'నాట్స్ 2025'లో వెంకీ మామ సందడి చేశారు. ఈ సందర్భంగా ఆయన తన సినిమాలకు సంబంధించిన విశేషాలను పంచుకున్నారు.ప్రస్తుతం త్రివిక్రమ్‌తో ఓ సినిమా చేస్తున్నానని చెప్పిన వెంకటేష్.. చిరంజీవి సినిమాలో అతిథి పాత్రలో నటిస్తున్నానని వెల్లడించారు. ఈ చిత్రంలో తన పాత్ర చాలా ఫన్నీగా, నవ్వులు పూయించేలా ఉంటుందని అన్నారు. అలాగే మీనాతో కలిసి దృశ్యం 3 సినిమా చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ ఏడాది అనిల్ రావిపూడితో కలిసి 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో హిట్ కొట్టామని.. మళ్లీ మేమిద్దరం కలిసి రాబోతున్నట్లు స్పష్టం చేశారు. తన స్నేహితుడితో కలిసి మరో భారీ ప్రాజెక్టులో నటిస్తున్నానని, ఆయన తెలుగులో పెద్ద స్టార్ అని వెంకీ మామ తెలిపారు.



Editer :